RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 33 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, మే.19, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## హైదరాబాదులో మరో భారీ..
# అగ్నిప్రమాదం...





- పాతబస్తీ మీర్‌చౌక్‌లో జరిగిన ఘటనలో 17 మంది దుర్మరణం
- మైలార్‌దేవ్‌పల్లిలో మూడంతస్తుల భవనంలో చెలరేగిన మంటలు
- అక్కడ చిక్కుకున్న 53 మందిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది
- క్షేమంగా బయటపడ్డవారిలో 20 మంది చిన్నారులు..

## హైదరాబాద్‌లో ఆదివారం రెండు వేర్వేరు ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు

**హైదరాబాద్, మే,18, తెలంగాణ పత్రిక:**
*హైదరాబాద్ నగరంలో ఆదివారం రెండు వేర్వేరు ప్రాం తాల్లో భారీ అగ్నిప్రమాదాలు తీవ్ర కలకలం రేపాయి. చార్మినార్ వద్ద గుల్జార్ హౌస్ లో జరిగిన ఘోర దుర్ఘటనలో 17 మంది సజీవ దహనం కాగా, మైలార్‌దేవ్‌పల్లిలో జరిగిన మరో ప్రమాదంలో 53 మందిని అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా కాపాడారు. ఈ రెండు ఘటనలతో నగరవాసులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.*

**మైలార్‌దేవ్‌పల్లిలో తప్పిన పెను ముప్పు... 53 మంది సేఫ్**
నగర శివార్లలోని మైలార్‌దేవ్‌పల్లిలో అగ్నిప్రమాదం జరిగింది. ఇక్కడ ఒక మూడంతస్తుల భవనంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఆ సమయంలో భవనంలో సుమారు 53 మంది నివసిస్తున్నారు. భవనం నుంచి కిందకు దిగే ప్రధాన మెట్లమార్గం వద్దే మంటలు భారీగా ఎగిసిపడటంతో వారంతా పై అంతస్తుల్లో చిక్కుకుపోయరు. ప్రాణభయంతో టెర్రస్‌పైకి చేరుకుని ఆర్తనాదాలు చేశారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైర్ ఇంజన్లతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు ప్రారంభించి, లాడర్ల సహాయంతో టెర్రస్‌పై ఉన్నవారిని సురక్షితంగా కిందకు దించారు.రెండో అంతస్తులో చిక్కుకున్నమరికొందరిని మెట్ల మార్గం ద్వారా కిందకు తీసుకొచ్చారు. అగ్నిమాపక సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి,భవనంలో చిక్కుకున్న మొత్తం 53 మందిని ప్రాణాలతో కాపాడారు. వీరిలో20మంది చిన్నపిల్లలు కూడాఉండటం గమనార్హం. సకాలంలో స్పందించి మంటలనుఅదుపులోకి తేవడంతోపెను ప్రమాదం తప్పిందని, అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## గుల్జార్ హౌస్ ఘటనపై రాహుల్, ఖర్గే తీవ్ర విచారం



**హైదరాబాద్, మే,18, తెలంగాణ పత్రిక:**
హైదరాబాద్‌లోని చార్మినార్ సమీపంలోని గుల్జార్ హౌస్ ప్రాంతంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీచీఫ్ మల్లికార్జున ఖర్గే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది గాయపడటం పట్ల వారు ప్రగాఢ విచారం తెలిపారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణలోని హైదరాబాద్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో పలువురు మరణించడం, అనేక మంది గాయపడటం అత్యంత బాధాకరమని రాహుల్ గాంధీ సోషల్ మీడియా ద్వారా పేర్కొన్నారు."ఈ కష్ట సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను" అని తన సందేశంలో తెలిపారు. మల్లికార్జున ఖర్గే కూడా ఈ అగ్నిప్రమాదంపై స్పందించారు. ఆయనతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు. "హైదరాబాద్‌లోనిచార్మినార్ ప్రాంతంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో అనేక అమూల్యమైన ప్రాణాలు కోల్పోవడం నన్నుతీవ్రంగా కలచివేసింది. ఈదుఃఖ సమయంలో బాధితుల కుటుంబాలకు నాహృదయపూర్వక సానుభూతి" అని ఖర్గే 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు.

## గుల్జార్ హౌస్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల నష్ట పరిహారం

హైదరాబాద్ ఓల్డ్ సిటీ గుల్జార్‌హౌజ్‌లో ఘోర అగ్ని ప్రమాదం
ప్రమాదంలో 17 మంది మృతి పట్ల సీఎం తీవ్ర విచారం
విచారణకు ఆదేశం, కారణాలపై ఆరా
మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటన



***హైదరాబాద్, మే,18, తెలంగాణ పత్రిక:***
*హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్‌హౌజ్ ప్రాంతంలో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం (ఎక్స్‌గ్రేషియా) ప్రకటించారు. ఈదురదృష్టకర సంఘ టనలో 17 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుటాహుటిన స్పందించారు. అగ్నిమాపక, పోలీసు ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సహాయక చర్యల పురోగతిని ఎప్పటికప్పుడు ఆరా తీశారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలను వేగవంతం చేయాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులనుఆదేశించారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ప్రమాదానికిగల కారణాలను లోతుగా దర్యాప్తు చేయాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైననివారణ చర్యలు చేపట్టాలని, ప్రజల్లో భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.*

## గుల్జార్ హౌస్ అగ్నిప్రమాద ఘటనపై కేసీఆర్ దిగ్భ్రాంతి

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వానికి కేసీఆర్ సూచన
బాధితులకు పార్టీ అండగా ఉంటుందన్న కేటీఆర్
మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్న హరీశ్ రావు



**హైదరాబాద్, మే,18, తెలంగాణ పత్రిక:**
హైదరాబాద్‌లోని చారిత్రక చార్మినార్ దగ్గర గుల్జార్‌హౌస్‌లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు.ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలు కాపాడాలని కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి విషాద ఘటనలు పునరావృతంకాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈఅగ్నిప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడుకేటీఆర్ అన్నారు.

# భారత సైన్యానికి కీలక అధికారాలు



పాకిస్థాన్ తో ఇటీవలి ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుండడం వంటి అంశాల నేపథ్యంలో... కేంద్ర ప్రభుత్వం సాయుధ బలగాలకు కీలక అధికారాలను అప్పగించింది. అవసరమైన ఆయుధాలు కొనుగోలు చేసేందుకు ఆర్మీకి ప్రత్యేక అధికారాలు ఇచ్చింది. సుమారు రూ.40,000కోట్ల పరిమితితో అత్యవసర ఆయుధ సేకరణ (ఎమర్జెన్సీ ప్రొక్యూర్‌మెంట్ – ఈపీ)అధికారాలను త్రివిధ దళాలకు కల్పిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) కొద్ది రోజుల క్రితమే ఆమోదముద్ర వేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ తాజా నిర్ణయం (ఈపీ–6) ద్వారా ఆర్మీ, వైమానిక దళం (ఐఏఎఫ్), నౌకా దళం తమ ఆయుధ నిల్వలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటుఖాళీ అయిన వాటిని తిరిగి భర్తీ చేసుకోనున్నాయి. గతంలో తూర్పు లధఖ్‌లో చైనాతో సైనిక ఘర్షణల సమయంలో తొలి నాలుగు దఫాలుగా, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కోసం ఐదో దఫా అత్యవసర కొనుగోలు అధికారాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఆరో విడత అధికారాల కింద, సాయుధ దళాలు సాధారణంగా అనుసరించే సుదీర్ఘమైన సేకరణ ప్రక్రియలకు బదులుగా, వేగవంతమైన పద్ధతిలో ఒక్కొక్కటి రూ.300కోట్ల విలువైన బహుళ ఒప్పందాలను ఖరారు చేసుకోవచ్చు.

ఈ కొనుగోళ్లను మూలధన, రెవెన్యూ పద్దుల కింద చేపట్టే వెసులుబాటు కల్పించారు. "ఒప్పం దాలను 40 రోజుల్లోగా ఖరారు చేయాల్సి ఉంటుంది, ఏడాదిలోగా ఆయుధాల డెలివరీ పూర్తి కావాలి. ఈ అధికారాలను త్రివిధ దళాల వైస్ చీఫ్‌లు వినియోగిస్తారు" అని ఓ అధికారి తెలిపారు.

### తెలంగాణను ఈ విధంగా నెంబర్ వన్ చేయాలని చూస్తున్నారా?
## బీర్లు, బార్లను నమ్ముకొని
# కాంగ్రెస్ పాలన: హరీశ్

ఎక్సైజ్ ఆదాయంలో 'తెలంగాణ రైజింగ్' ఇదేనా అని నిలదీత
మద్యం ధరలు పెంచి ఖజానా నింపుకోవడమేనా మార్పు? అంటూ ఫైర్



**హైదరాబాద్, మే,18, తెలంగాణ పత్రిక:**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మద్యం ధరలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు. బీర్లను, బార్లను నమ్ముకుని, మద్యం అమ్మకాల ద్వారా ఖజానా నింపుకోవడమే 'మార్పు' అని ప్రస్తుత ప్రభుత్వం చెబుతోందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికొదిలి, కేవలం ఎక్సైజ్ ఆదాయం పెంచుకోవడంపైనే దృష్టి సారించిందని, "ఎక్సైజ్ ఆదాయంలో 'తెలంగాణ రైజింగ్' అంటే ఇదేనా?" అంటూ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను అటకెక్కించి, ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. "గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై మద్యం విషయంలో నానా రాద్ధాంతం చేసిన కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు అధికారంలోకి రాగానే బీర్ల ధరలు 15%పెంచారు. త్వరలో మద్యం ధరలు కూడా పెంచి, పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరవడానికి సిద్ధమయ్యారు. ఇదేనా మీరు తెస్తామన్న మార్పు?" అని హరీశ్ రావు నిలదీశారు. ఎన్నికల మేనిఫెస్టో 'అభయహస్తం'లో ఎక్సైజ్ విధానాన్ని పునఃసమీక్షించి, సవరణలు చేస్తామని, బెల్ట్ షాపులను పూర్తిగా రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను ఆయన గుర్తుచేశారు. "ఎక్సైజ్ విధానాన్ని సమీక్షించడం అంటే ధరలు ఇష్టానుసారం పెంచడమేనా ముఖ్యమంత్రి గారూ? బెల్ట్ షాపులు రద్దు చేయకపోగా, కొత్తగా మైక్రో బ్రూవరీల అని ప్రశ్నించారు.

### తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి
# సినిమా థియేటర్లు బంద్..!

అద్దె పద్ధతిలో థియేటర్లు నడపలేమని డిస్ట్రిబ్యూటర్లు స్పష్టీకరణ
వసూళ్లలో వాటా (పర్సంటేజీ) విధానం అమలు చేయాలని డిమాండ్
దిల్ రాజు, సురేష్ బాబుతో తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో ఎగ్జిబిటర్ల భేటీ
నిర్మాతలకు లేఖ ద్వారా తమ నిర్ణయం తెలియజేయాలని తీర్మానం



**హైదరాబాద్, మే,18, తెలంగాణ పత్రిక:**
తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని సినిమా ఎగ్జిబిటర్లు సంచలన నిర్ణయం తీసుకున్నారు. జూన్ 1వ తేదీ నుంచి థియేటర్లను నిరవధికంగా మూసివేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రస్తుతమున్న అద్దె (రెంటల్) పద్ధతిలో థియేటర్లను నడపడం తమకు సాధ్యం కావడం లేదని, కేవలం సినిమా వసూళ్లలో వాటా (పర్సంటేజీ) పద్ధతిని అమలు చేస్తేనే థియేటర్లను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కార్యాలయంలో తెలుగు రాష్ట్రాల ఎగ్జిబిటర్ల ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, డి సురేష్ బాబు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎగ్జిబిటర్లు తమ సమస్యలను, ఆర్థిక ఇబ్బందులను నిర్మాతలకు వివరించినట్లు సమాచారం థియేటర్ల నిర్వహణ ఖర్చులు పెరిగిపోయాయని, అద్దె పద్ధతి వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఎగ్జిబిటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. "అద్దె ప్రాతిపదికన థియేటర్లను ఇకపై నడిపించలేం. మాకు పర్సంటేజీ రూపంలోనే వాటా కావాలి. అప్పుడే మాకు గిట్టుబాటు అవుతుంది," అని వారు తేల్చిచెప్పినట్లు తెలిసింది. ఈ మేరకు తమ డిమాండ్లను, నిర్ణయాన్ని వివరిస్తూ నిర్మాతలకు అధికారికంగా ఒక లేఖ రాయాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.

ఈ నిర్ణయం అమల్లోకి వస్తే, జూన్ 1 నుంచి విడుదల కావాల్సిన పలు సినిమాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా చిత్రాల విడుదలకు ఇబ్బం దులు తలెత్తవచ్చని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఎగ్జిబిటర్ల నిర్ణయంతో తెలుగు సినిమా పరిశ్రమలో కొత్త చర్చ మొదలైంది.

# నేటి సెమినార్ జయప్రదం చేయాలి సిపిఎం



సంగారెడ్డి మే 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి లోని కేవలం కిషన్ భవన్లో సోమవారం ఉదయం 11 గంటలకు జరిగే సెమినార్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమకాలి బిమన కర్తవ్యం అంశంపై సెమినార్ జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. కార్మికులకు కర్షకులకు సమకాలిన పరిస్థితులు ఉద్యోగస్తులకు తేడా ఏమిటనే అంశంపై కర్తవ్యం అనే సెమినార్ను రాష్ట్ర కమిటీ వారు తెలుపనున్నారని జయరాజ్ తెలిపారు. అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు సిపిఎం అభిమానులు అందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న శ్రీశ్రీ మహానాథ్ మహేంద్ర దాస్‌జీ



వేములవాడ, మే,18, తెలంగాణ పత్రిక: వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలసి అయోధ్యలోని లవకుశ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధ్యక్షులు శ్రీశ్రీ మహానాథ్ మహేంద్ర దాస్ జీ ఆదివారం శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.వారి వెంట ప్రోటోకాల్ ఏఈఓ జి అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ ఇన్స్పెక్టర్ రాజేందర్, గిరిబాబు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## పట్టు వస్త్రాల అలంకరణ లో పాల్గొన్న మంత్రి ఉత్తమ్



మఠంపల్లి, మే 18(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలోగల టి టి డి కల్యాణ మండపంలో మట్టపల్లి గ్రామానికి చెందిన రామిశెట్టి అప్పారావు, విజయశాంతిల కుమార్తె, కుమారుడి పట్టువస్త్రాల వేడుకలకు రాష్ట్ర నీటిపారుదల సివిల్ సప్లై మంత్రి కెప్టెన్ యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు భూక్యా మంజీ నాయక్, రామచంద్ర పురం మాజీ సర్పంచ్ మాలోతు భీముడు నాయక్, సూర్యాపేట జిల్లా ఎస్పి కొత్తపల్లి నరసింహ, ఆధురి కిషోర్ రెడ్డి, అరుణ్ కుమార్ దేశముఖ్, నాగుల్ మీరా, జవ్వాజి రామచంద్ర య్య, బచ్చలకూరి బాబు, భూక్యా తులసి నాయక్, మేడి సామెలు, బొబ్బా రవీందర్ రెడ్డి, మాతంగి జోజి, అమరారపు ప్రవీణ్, గాదె జయభారత రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తయాత్ర కొరకై సన్నాహక సమావేశం

కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 18కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో ఈ నెల 22 తేదీన నిర్వహించే హిందూ ఎక్తా యాత్ర కొరకై ఆదివారం రోజు మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో కథలాపూర్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బూత్ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది హిందూ ఎక్తా యాత్రకు మండలంలోని అన్నీ గ్రామాలనుండి హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఈ యాత్రతో హిందూ ఐఖ్యత చాటాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్రావు,ఎడమల వినోద్ రెడ్డి,గాంధరి శ్రీనివాస్,కాసోజీ ప్రతాప్,దండిక లింగం,కథలాపూర్ మహేష్,పాలేపు నరేష్,నరెడ్ల రవి, గంగామల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





## సృజనాత్మకతకు వేదిక

# 'యువ కెరటాలు' కవి సమ్మేళనం

### -తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతి కుమార్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 18: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన తెలంగాణ యువ కెరటాలు " శీర్షికన యువ కవుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షులు అవంతి కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్సీ కవిత కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ సారస్వత పరిషత్ లో జరగనున్న ఈ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అవంతి కుమార్ మాట్లాడుతూ ఈకవి సమ్మేళనం తెలంగాణ యువత సృజనాత్మకతకు వేదిక అని అన్నారు.సాహిత్య రంగంలో యువతను ప్రోత్సహించడానికి తమ అధ్యక్షురాలు కవిత చేస్తున్న కృషి ముందుతరాలకు ఆదర్శంగా ఉంటుందన్నారు. తెలంగాణ సమాజంలో కనిపించే సమిష్టితత్వాన్ని ప్రతిబింబించేలా యువ కవులు,కవయిత్రులు తమ కలాలకు పదును పెట్టాలని ఆయన కోరారు. జిల్లా నుంచి యువసాహితీవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయనఆహ్వానించారు.పాల్గొనదలచిన కవులు, కవయిత్రులు 35 ఏళ్ల లోపువారు అయి ఉండాలని,తెలుగు, హిందీ ఇంగ్లీష్,ఉర్దూ భాషలలో తమ కవితలు వినిపించవచ్చని.యువ కవులు కవయిత్రులు తమ పేరును నమోదు చేయించుకోవడానికి తమ వివరాలతో ఈ నెల 26వ తేదీ లోపు %kavitha.telangana@gmail.com% కు మెయిల్ చేయాలని వివరించారు. కవులు కవయిత్రులు తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమ చరిత్రను,పోరాట స్ఫూర్తిని తమ కవితలలో చాటిచెప్పాలని,ఆయన కోరారు.ప్రముఖ కవి ఘనపురం దేవేందర్, తెలంగాణ జాగృతి సాహిత్య విభాగం కన్వీనర్ తిరుమల శ్రీనివాస్ ఆర్య, శ్యామల సాయి కృష్ణ, హరీష్ యాదవ్,ఆకాష్,, తేలు సరిత,శోభవతి, సరిత,నితిన్,బుచ్చమ్మ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం

# అధ్యక్షులుగా కోయినేని బాలయ్య

### - ప్రధాన కార్యదర్శిగా సోమినేని మహేష్.
### - సంఘం అభివృద్ధి చేయడమే మన లక్ష్యం



వేములవాడ, మే,18, తెలంగాణ పత్రిక. వేములవాడ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా కోయినేని బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా సోమినేని మహేష్ లను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎలక్షన్ కమిటీ సభ్యులుగా చిలుక రమేష్, రామతీర్థం రాజు లు వ్యవహరించారు. ఎన్నికయిన నూతన అధ్యక్షులు బాలయ్య ను కుల సభ్యులు ఘనంగా సత్కరించారు. వారికి నియామక పత్రాలు ఎలక్షన్ కమిటీ సభ్యులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ 1977 లో ఏర్పాటు అయిన మున్నూరు కాపు సంఘం నేటి వరకు దిన దినభివృద్ధి చెందిదని అన్నారు. వేములవాడ నియోజకవర్గం వర్గంలో అతిపెద్ద సంఘం అంటే ప్రథమ స్థానం కేవలం మున్నూరు కాపు సంఘమేనని అన్నారు. గెస్ట్ హౌస్ పక్కన కాపు కళ్యాణ మండపం నిర్మాణం దాదాపు 60 శాతం పూర్తయిందని, ఇంకా 40 శాతం కావాల్సి ఉందని, సంఘం సభ్యుల సహకారంతో త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. కళ్యాణ మండపం నిర్మాణానికి వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ లు పూర్తిగా సహకరించారని గుర్తు చేశారు. కార్యవర్గ విస్తరణ త్వరలోనే చేపట్టి అభివృద్ధి కార్యక్రమలకు శ్రీకారం చుట్టబోతున్నామని ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నామాల పోచెట్టి, రైకనపాట క్రాంతికుమార్, బింగి శ్రీనివాస్, గోపు బాలరాజు, వరాల దేవయ్య, నామాల లక్ష్మీరాజాం, తొగరి కరుణాకర్, బింగి మహేష్, కోయినేని శ్రీనివాస్, సగ్గు దేవరాజు, ఉపేందర్, శేఖర్, దేవరాజ్, బోనాల శివ, కవ్వల సురేందర్, చిలుక రవి, తొగరి వెంకటేష్, చిలుక గట్టు, వరాల సురేష్, దాది అశోక్, కుల సభ్యులు పాల్గొన్నారు.

## అగ్రహారం అంజన్న ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్

వేములవాడ, మే,18, తెలంగాణ పత్రిక:వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రహరి గోడ, ఆర్చి నిర్మాణానికి 31 లక్షలతో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే , ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి శంకుస్థాపన చేశారు. మాట్లాడుతూ ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, దశలవారీగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. కలెక్టర్ నిధుల నుండి 31 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారం భించుకున్నామని అన్నారు. వారి వెంట ఆలయ ఈఓ నాగారపు శ్రీనివాస్ గ్రంథాల శాఖ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తి కనకయ్య ,అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, తో పాటు అర్బన్ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతులపై రైస్ మిల్లర్ల దోపిడిని అరికట్టాలి

### తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్న మల్లికార్జున రైస్ మిల్లు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: ఎంసీపీఐయు పార్టీ అనుబంధ రైతు సంఘం



ఉమ్మడి వరంగల్ జిల్లా మే 18 (తెలంగాణ పత్రిక) :వెంకటాపూర్ మండల్ ఇంచాన్ చెరువు పల్లె గ్రామంలో ఐకెపి సెంటర్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన నాయకులు ఝాన్సీ వివో సంఘం ఐకెపి సెంటర్ ను వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. సెంటర్లో రైతులను అడిగి తెలుసుకోగా ఒక క్వింటాకు 5 కిలోల తరుగు పేరుతో వరి ధాన్యాన్ని దిగుమతి చేసుకున్నారని అన్నారు ఈ సందర్భంగా అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ స్టేట్ కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం తరుగు పేరుతో రైతులపై రైస్ మిల్లర్ల దోపిడిని అరికట్టి తగిన చర్యలు తీసుకుంటామని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ రైతులను మోసం చేస్తున్న .ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఇంచాన్ చెరువు పల్లె గ్రామంలో మల్లికార్జున రైస్ మిల్లు యజమాని కింటాకు 7 కిలోలు కట్ చేయడం సంచికల 40 కిలోల వేటుకు బస్తాకు కాంట వేసే సమయంలో ఒక కేజీ వేటు అమాలీలు తీస్తున్నారు అదనంగా 5 కిలోలు అంటే సుమారు 7 కిలోలు కట్ చేస్తున్న మిల్లు యజమాని రైతుల దోపిడిని అరికట్టడంలో విజిలెన్స్ అధికారులు సివిల్ సప్లై అధికారులు విఫలం చెందినారని అన్నారు. ఈ దోపిడిని అరికట్టాలంటే ప్రభుత్వం ప్రతి రైస్ మిల్లు వద్ద ఒక అధికారిని అన్లోడ్ సమయంలో ట్రక్కు చిట్టి పరిశీలించి ఆన్లైన్ చేయాలని అప్పుడే దోపిడీ నివారించవచ్చని అన్నారు ప్రభుత్వం ఆదేశాలను బేఖాతరు చేసిన మల్లికార్జున రైస్ మిల్లు యజమానిపై సీటింగ్ మోసం క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం ఇట్లు అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ స్టేట్ కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాస రాజన్న కామ రవి ఉప్పనూతుల సంజీవయ్య భానోత్ చెక్కురు నాయక్ లావిడియా సామిల్ నాయక్ బండి నర్సయ్య నర్సక్క చెవుల శ్రీను నరీవుల రాజు తదితర రైతులు పాల్గొన్నారు

# గృహప్రవేశ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

నార్సింగి మే 18 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండలం శంకాపూర్ గ్రామా తాజా మాజీ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ గృహప్రవేశ వేడుకకు ఆదివారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొనీ తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లూరి రాజు,వైస్ ఎంపీపీ సుజాత, మాజీ సర్పంచులు మీనా రవీందర్,పూలపల్లి యాదగిరి యాదవ్,మల్లేశం,సుధాకర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొండ స్వామి యాదవ్,మోహన్ రెడ్డి,మహేష్ గౌడ్,కుమార్,అజయ్ గౌడ్, నర్సింగరావు,శ్యామ్ రాజ్,స్వామి తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గౌడ సంఘం అధ్యక్షుడుగా గడ్డం పరమేష్ గౌడ్



మంగపేట,మే 18(తెలంగాణ పత్రిక)మండలంలోని బుచ్చంపేట గ్రామంలో ఆదివారం గౌడ సంఘం సభ్యుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో గౌడ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా గడ్డం పరమేష్ గౌడ్, ఉపాధ్యక్షుడుగా మండల వెంకన్న గౌడ్, కార్యదర్శిగా బంటు రాములు గౌడ్, కోశాధికారిగా పిట్టల సాంబయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా మండల ఉప్పలయ్య గౌడ్, సలహదారులుగా గడ్డం మల్లయ్య గౌడ్, ముత్యం నారాయణ గౌడ్, గడ్డం శ్రీహరి గౌడ్, బండపల్లి యాకయ్య గౌడ్, బండపల్లి అంజయ్య గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జిగా పిట్టల బాలక్రిష్ణ గోది, కార్యవర్గ సభ్యులుగా నక్క శ్రీనివాస్ గౌడ్, పిట్టల సత్యం గౌడ్, దీకొండ నవీన్ గౌడ్, పొన్నెబొయిన నాగేష్ గౌడ్, ముత్యం కృష్ణ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులతో వెళ్తున్న బొలెరో అదుపుతప్పి బోల్తా... 25 మందికి తీవ్ర గాయాలు





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 18 :- ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...... సిరికొండ మండలం లోని చిన్న గోధుమల ఘట్ సమీపంలో నూతన వధూవరులతో తిరుగు ప్రయాణమై స్వగృహానికి వస్తున్నా.. బొలెరో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ఆ బులెరో లో ఉన్న 25 మందికి తీవ్ర గాయాలు కాగా 108 అంబులెన్స్ తో రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.వీరందరూ సిరికొండ మండలంలోని నేరేడిగోండ జి గ్రామస్తులు అయితే జైనూర్ లోని రాసిమెట్ట గ్రామానికి పెండ్లికై వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపారు.

## హనుమాన్ దీక్ష స్వాములకి భీక్ష కార్యక్రమం



గంగాధర మండల తెలంగాణ పత్రిక మే 18: గంగాధర మండలం లోని గట్టుబుత్కూర్ గ్రామం లోని గణేష్ నగర్ కాలనీ వాసులు భక్తమార్కండేయ స్వామి దేవస్థానం లో గ్రామం లోని హనుమాన్ దీక్ష స్వాములకి భీక్ష కార్యక్రమం ఏర్పాట్లు చేసారు.ఈ సందర్భంగా గణేష్ నగర్ కాలనీ ప్రజలు మాట్లాడుతు గత 15 సంవత్సరాలనుండి అంజన్న దీక్ష స్వాములకి మరియు గ్రామ ప్రజలకు కాలనీ వాసుల సహకారం తో భీక్ష ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆంజనేయ స్వామి కృప తో మా కాలనీ ప్రజలం ఆయురారోగ్యాలతో ఎలాంటి గొడవలు లేకుండా కలసి మెలసి ఉంటున్నాం అని తెలిపారు.

## నిజామాబాద్ నగరంలో దొంగల బీభత్సం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 18:నిజామాబాద్? నగరంలో శనివారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. నగరంలోని వన్ టౌన్ పరిధిలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల ఆర్?కే బిల్డర్స్?లో చోరీ చేశారు. ఘటనా స్థలాన్ని వన్ టౌన్ రఘుపతి పరిశీలించారు. క్లూస్? టీమ్? ద్వారా ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# సంపాదకీయం

## కాల్పుల విరమణలో సమాధానం లేని సవాళ్లు

సరిహద్దులకు ఇరువైపులా వున్న ప్రజలకు ఉపశమనం లభించింది. భారత్ పాకిస్తాన్‌ల మధ్య నాలుగు రోజుల పాటు సాగిన సైనిక సంఘర్షణ మే 10వ తేదీ మధ్యాహ్నానికి ముగింపుకొచ్చింది. అయినా సరే రాత్రి పొద్దుపోయాక కూడా తుపాకీ మోతలు వినిపించాయి. అయితే తర్వాత ఇరు దేశాల డిజిఎంవోలు కాల్పుల విరమణ జరిగిందని ధృవీకరించారు. యుద్ధ మేఘాలు ప్రస్తుతానికి సద్దుమణిగాయని వెల్లడించారు. ఏమైనా ఈ మూడు వారాలు దక్షిణాసియాలో నాటకీయమైన పరిణామ క్రమాన్ని ఆవిష్కరించాయి. ఒక వినాశకర పోకడను వెల్లడించాయి. 26 మంది అమాయకులను బలిగొన్న అమానుష హత్యాకాండతో ఈ ఈ ఘటనల పరంపర మొదలైంది. అమాయకులైన ఆ పర్యాటకులను కాపాడేందుకు ప్రాణాలే త్యాగం చేసిన స్థానిక కాశ్మీరీ అశ్వికుడు కూడా వారిలో వున్నాడు. పర్యాటకులనే లక్ష్యంగా చేసుకుని మత విశ్వాసాన్నిబట్టి ఎంపిక చేసుకుని టెర్రరిస్టులు ఈ హత్యాకాండకు పాల్పడ్డారన్నది స్పష్టమే. లష్కరే తోయిబా ఈ దాడి వెనక వున్నదనీ, హంతకులతో వారు టెలిఫోన్‌లో మాట్లాడుతున్నారని సైన్యం విడుదల చేసిన స్పష్టమైన సాక్ష్యాధారాలు చెబుతున్నాయి. అప్పటికీ ఇంకా సందేహాలేమైనా మిగిలివుంటే-వాటికీ ఆస్కారం లేకుండా పాక్ పాలక వ్యవస్థ గౌరవ లాంఛనాలు ప్రదర్శించిన టెర్రరిస్టుల చిత్రపటాలు కూడా తర్వాత సాగిన సైనిక చర్యలో లభ్యమైనాయి. ఈ విధంగా వాస్తవాలేమిటో నగంగా బయటపడ్డాక శిక్షించే చర్య తీసుకోవడం తప్ప మరో అవకాశమేదీ లేకుండా పోయింది. ఈ ఘటనపై చాలా సహేతుకమైన ఆగ్రహంతో రగిలిపోయిన ప్రజలు ప్రస్ఫుటమైన ఐక్యతతో నిలవడం కనిపించింది. టెర్రరిజంపై చర్య తీసుకోవడానికి దేశంలోని రాజకీయ పార్టీలు ప్రభుత్వానికి మద్దతు నిచ్చాయి. అదే సమయంలో అది టెర్రరిస్టులపై చర్యగా తప్ప పూర్తి స్థాయి యుద్ధంగా వుండరాదని కూడా అత్యంత విశదంగా స్పష్టం చేశాయి. సరిగ్గా ఈ సమయంలోనే కాశ్మీరీలకు, ప్రత్యేకించి ముస్లింలకు వ్యతిరేకంగా ఒక విద్వేష ప్రచారం మొదలైంది. చాలా కాలంగా పెంచి పోషించిన విద్వేష యంత్రాంగం రంగంలోకి దిగింది. ముస్లింలు, ఇంకా ఆ మాటకొస్తే పూర్తిస్థాయి యుద్ధం గురించి వ్యతిరేకంగా మాట్లాడిన వారెవరైనా సరే అలాంటి వారందరినీ లక్ష్యంగా చేసుకొని దాడి ప్రారంభమైంది. నిజానికి ఇది చాలా కాలం కిందటే జరగి వుండవలసింది. అయితే సైనిక బలగాలు తమ లక్ష్యం టెర్రరిస్టు యంత్రాంగాన్ని విధ్వంసం చేయడం తప్ప పాకిస్తాన్ ప్రజల పైన గాని, పాలక వ్యవస్థ పైన గాని దాడి కాదన్న అంశాన్ని నొక్కి చెప్పేలాగా వ్యవహరించినందుకు ధన్యవాదాలు చెప్పాలి. అందువల్లనే సైనిక బలగాల ప్రతినిధులు మీడియాతో మాట్లాడినప్పుడు వృత్తిపరంగా తమ లక్ష్యాలను నొక్కిచెబుతూనే మాట్లాడారు. సహజంగా దీనివల్ల విద్వేష ప్రచారకుల కోపం కట్టలు తెంచుకుంది. ప్రభుత్వాన్ని నడిపించే రాజకీయ నాయకత్వం ఈ విద్వేష చర్యల పట్ల నోరు విప్పకపోవడం ఒక ప్రమాదకర లక్షణంగా స్పష్టమైంది. సరిహద్దుకు ఇరువైపులా ఉన్న ప్రజలు సైనిక కార్యకలాపాలు ముగిసిపోవాలని తహతహలాడుతున్నారు. దేశం ఇతర ప్రాంతాల్లోనూ ప్రజలు, సామాన్యులు నష్టపోతున్నారు. పూంచ్, రాజౌరి ప్రాంతాల్లోని ప్రజలు దీనివల్ల కడగండ్లపాలయ్యారు. విద్యార్థులు, వలస కార్మికులు అందరి కంటే ఎక్కువగా దెబ్బతిన్నారు. అంతిమంగా పరిస్థితులు చేయి దాటక ముందే కాల్పుల విరమణ అమలు చేయాల్సి వచ్చింది. సరిగ్గా ఈ సమయంలో అసలు రహస్యం బహిర్గతమైంది. అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకముందే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన ప్రభుత్వ మధ్యవర్తిత్వంతో ఇరుపక్షాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని ట్వీట్ చేశారు. ఇది భారత ప్రభుత్వాన్ని ఇరుకులో పెట్టింది. ప్రత్యేకించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండుసార్లు జరిగిన అఖిలపక్ష సమావేశాలకు హాజరు కాకపోవటం ఇందుకు తోడైంది. దీనిపై ప్రభుత్వం చెప్పే కథనం ఒప్పించేదిగా లేదు. ఈ నేపథ్యంలో ఈ మొత్తం పరిణామ క్రమాన్ని పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరపి చర్చించాలనే కోర్కె ప్రతిపక్షాల నుంచి వచ్చింది. ఇందుకు ప్రభుత్వం వెనకడుగు వేస్తున్నది. పార్లమెంటు భవనంలో మెట్లకు శిరసాభివందనం చేసి, దాన్ని ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించి, వినయ విధేయతలు ప్రకటించి, ప్రధానిగా ప్రయాణం ప్రారంభించిన నరేంద్ర మోడీ ఇప్పుడు మాట్లాడటం లేదు. ఈ మార్పు ఎందుకు వచ్చిందో తెలియడానికి మనం గత పదేళ్ల చరిత్ర మొత్తంలోకి వెళ్ళనవసరం లేదు. అయితే పార్లమెంట్ సమావేశాలు జరపాల్సిన ఆవశ్యకత మాత్రం మాసిపోయేది కాదు. ట్రంప్ సామ్రాజ్యవాద తరహా ప్రకటన మోడీ ఘన భంగిమలకు తూట్లు పొడిచింది. ఏది ఏమైనా ప్రభుత్వం కదలిక చూపక తప్పని పరిస్థితి ఇది. అయితే ప్రతిపక్షం నుంచి మద్దతు ఉన్నప్పటికీ ప్రభుత్వం పార్లమెంటును ఎదుర్కోవడానికి జంకుతున్నది. కార్యశీల ప్రజాస్వామ్య వ్యవస్థలో ముందుకు వచ్చే ప్రశ్నలకు అవకాశమివ్వడం లేదు. ఈ సమయంలో ఇరకాటం నుంచి బయట పడటానికి ప్రధాని పార్లమెంటును పక్కకు పెట్టి నేరుగా దేశాన్ని ఉద్దేశించి మాట్లాడే మార్గం ఎంచుకున్నారు. అయితే ఆ తర్వాత ప్రధాని ప్రియతమ నేస్తమైన డోనాల్డ్ ట్రంప్ నుంచే తిరుగులేని ఎదురు దెబ్బ తగిలింది. కాల్పుల విరమణకు దారి తీసిన ఘటనల క్రమాన్ని ఆయన బట్టబయలు చేశారు. సైనిక శత్రుత్వాల తీవ్రతను భారత పాకిస్తాన్ ప్రభుత్వాలు రెండూ గుర్తించక తప్పని పరిస్థితిని ట్రంప్ వెల్లడించారు. ట్రంప్ నుంచి వచ్చిన ఈ రెండు జోక్యాలు ప్రభుత్వం ప్రభుత్వం ఒత్తిడికి తట్టుకోలేకపోయిన అసహాయతను బహిర్గతం చేశాయి. వారు కోరిన మేరకు 100 కోట్ల డాలర్ల రుణం వేగంగా మంజూరు చేయడం ద్వారా పాకిస్తాన్ పాలక వ్యవస్థకు ఆశీర్వాదం లభించింది. పాకిస్తాన్ సైనిక దళాలు అత్యున్నత పాత్ర వహిస్తున్నప్పుడు ఈ డబ్బు ఎవరి చేతిలో పోతుందో ఎవరైనా ఊహించవచ్చు. సైనిక చర్యలతో పాటు దౌత్యపరమైన మార్గాల వంటివి కూడా అన్వేషించాలని ప్రతిపక్షాలు చేసిన సూచనను పెడచెవిన పెట్టడమే ఇక్కడ విషాదంగా మారింది. ఈ సూచనను విస్మరించిన దాని ఫలితం ఇప్పుడు అందరికీ కనిపిస్తుంది. 25 సభ్య దేశాలుగల ఐఎంఎఫ్ పాలక మండలిలో ఇండియా ఒక్కటే ఏకాకిగా ఓటింగ్ నుంచి దూరంగా ఉండిపోవాల్సి వచ్చింది. టెర్రరిస్ట్ కార్యకలాపాలకు ప్రేరణగా నిలిచిన పాకిస్తాన్ ఏకగ్రీవంగా రుణం పొందగలిగింది. ప్రధానమంత్రి దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించడానికి కొన్ని గంటల ముందే ట్రంప్ ఈ దారుణ పరిస్థితికి మరింత ఆజ్యం పోశారు. ఎవరూ ఏదీ ఊహించుకోవాల్సిన అవసరం లేకుండా చేశారు ఆయన. రెండు ఇరుగు పొరుగు దేశాలను లొంగదీసుకోవడానికి ఆర్థిక వాణిజ్య అస్త్రాలను అమెరికా ప్రయోగించినట్లు ట్రంప్ ప్రకటించాడు. మొత్తానికి చూస్తే భారతదేశ మృతుల గురించిన ప్రస్తావన లేదు. పహల్గాం ఘాతుకానికి పాల్పడిన వారి అప్పగింత లేదు. భారతదేశ సామాన్యులు ఎదుర్కొన్న విపరీత సమస్యల సంగతి సరేసరి. ఇవన్నీ ఒక దీనాతిదీన పరిస్థితిని ప్రతిబింబిస్తున్నాయి. టెర్రరిస్టులు మతపరమైన విభజన తేవాలని చాలా గట్టి ప్రయత్నాలే చేశారు. ఆ విషయం విదేశాంగ శాఖ కార్యదర్శి సూటిగానే ఒప్పుకున్నారు. అలాంటి సమయంలో ఈ విద్వేష ప్రచారాలపై పోరాటం అన్నది టెర్రరిజం పైన విస్తృత పోరాటంలో భాగం కావాల్సింది. కానీ హతవిధీ! హిందుత్వ దళాల విద్వేష ప్రచార యంత్రాంగం రక్తపిపాసతో రేగిపోయింది.

# 2వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

### - దీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

ఊరుకొండ మే 18 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకోండ మండలంలోని మాధారం నుండి రాచాలపల్లి వరకు బిటి రోడ్డు గురించి రాచాలపల్లి గేట్ వద్ద నిరాహార దీక్ష చెప్పటిన బీజేపీ సీనియర్ నాయకులు బొల్లం నరేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన దీక్ష శిబిరం వద్ద మద్దతుగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి రావడం జరిగింది. అలాగే ఆచారి మాట్లాడుతూ మండల కేంద్రానికి ప్రధాన రహదారిగా మరియు ఊరుకొండ మండల ప్రజలకు జిల్లా కేంద్రానికి కూడా ప్రధాన రహదారిగా ఉన్న మాధారం రాచలపల్లీ రోడ్డును అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన జడ్చర్ల ఏంఎల్ఏ అనిరుధ్ రెడ్డి ఈ రోడ్డును శంకుస్థాపన చేసి నేటికీ ఎలాంటి పనులు ప్రారంభించకపోవడం పై ఆచారి మండిపడ్డారు తక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం యంత్రాంగం అప్రమత్తమై ఈ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించకుంటే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్దయెత్తున ఉద్యమం చేస్తాం అని ఆచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గ ప్రసాద్, నాగర్ కర్నూల్



జిల్లా బీజేపీ కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, బీజేపీ యువ నాయకులు దివాకర్ గౌడ్, ప్రశాంత్ గ్రామస్తులు జంపులు,సత్యనారి,నాగయ్య గ్రామస్తులు యువకులు పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# 20వ తేదీ నుంచి ఎస్టిటి ఉపాధ్యాయులకు శిక్షణ డిఇఓ



సంగారెడ్డి మే 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..... సంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల్లో ఈనెల 20 నుంచి 24వ తేదీ వరకు ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఎస్టిటి ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి ప్రతి ఉపాధ్యాయుడు హాజరుకావాలని తెలిపారు. శిక్షణకు హాజరుకాకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకు విద్యా బోధన గురించి శిక్షణ ఇచ్చే ప్రతి ఉపాధ్యాయుడు గమనించిన విషయాలు ఉన్నందున అందరూ తప్పకుండా హాజరుకావాలని ఆయన తెలిపారు.

# భవాని మందిరంలో పూర్వాషాడ నక్షత్ర వేడుకలు ఘనంగా జరిగాయి

సంగారెడ్డి మే 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...... సంగారెడ్డి పట్టణం లోని పాత బస్టాండ్ సమీపంలోని భవాని భువనేశ్వరి దేవాలయంలో పూర్వాషాడ నక్షత్ర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను జరిపించారు. మహిళలు లలిత సహస్ర పారాయణం చేసి సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో మందిరమంతా నిండిపోయిందని వారు తెలిపారు. అనంతరం భవాని మాత పల్లకి సేవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు. భవాని మాతకు ఎప్పుడు చేసినా భువనేశ్వరి దేవాలయంలో పూర్వాషాడ నక్షత్ర వేడుకలను ప్రత్యేకంగా చేస్తామని మహిళలు తెలిపారు.



ఇలాంటప్పుడు భవాని మందిరంలో అనేక సహస్ర పారాయణాలు చేసి సామూహిక కుంకుమార్చనలు చేసి పంతులకు చేసే సేవలలో భవాని మాతకు కూడా భక్తులందరూ సేవ చేయాలని ఆయన తెలిపారు.

# సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ని కలిసిన ప్రజాసంఘాల నాయకులు



కల్లూరు, మే 18 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ని ఆదివారం ప్రజాసంఘాల నాయకులు కలిసి అభినందిస్తూ, వారు సత్తుపల్లి నియోజక వర్గానికి చేస్తున్న సేవలను కొనియాడుతూ, శాలువతో సన్మానించారు. నేషనల్ హైవే కి సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో మూడు ఎగ్జిట్ లు, నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు, కల్లూరు ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం, వేంసూరు లో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులోకి తేవడం, తదితర ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో వారిని అభినందిస్తూ, వారికి అండగా ఉండాలని అన్నారు. మట్టా రాగ మయి దయానంద్ ని కలిసిన వారిలో టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు, టీపిటీఎఫ్ సతుపల్లి డివిజన్ నాయకులు చిలకల అంజయ్య, బహుజన నేత మట్టే గురుమూర్తి తదితరులు ఉన్నారు.

# శ్రీ రుద్ర స్కిన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే18 (తెలంగాణ పత్రిక):యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని జగదేవ్‌పూర్ చౌరస్తా ఆర్కే హాస్పిటల్ పక్కన శ్రీ రుద్ర స్కిన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ చర్మ వ్యాధులతో బాధపడుతున్న వారందరికీ పరీక్షలు చేసి అనంతరం ఉచితంగా తగిన మందులు అందజేశారు. రాబోయే కాలానికి అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పట్టణ మరియు పరిసర ప్రాంతాల దాదాపు 80 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెల పంపిణి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 18 రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పాడి రైతు జంగం రాజు - బాలమణి ల కుమార్తె శివాని వివాహానికి కరీంనగర్ పాల డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నర్మాల పాలకేంద్రం చెర్మన్ జంగం స్వామి యాదవ్ సభ్యులు కిషన్ ప్రకాష్ శ్రీహరి లింగం శ్రీను నర్సింలు ఆంజనేయులు నర్సింలు గోపాల్ శంకరయ్య ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట మే 18 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలం చాపలపండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోనబోయిన సురేష్-రజిత పుత్రిక అక్షయ-వైష్ణవి నూతన వస్త్ర ,ఫల పుష్పములతో ఒడినింపుట వేడుక కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ... జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ , మండల పార్టీ అధ్యక్షులు సుఖినే రాజేశ్వరరావు , మండల నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి , మాజీ సొసైటీ చైర్మన్ జనార్ధన్ రెడి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు...



# బిఆర్ఎస్ కార్యకర్త మృతి పట్ల ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంతాపం.

సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) మే 18అంతక్రియల్లో పాల్గొన్న చింత సాయినాథ్ కొండాపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త రాజు అకస్మాత్తుగా మృతి పట్ల సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంతాపం వ్యక్తం చేశారు. ..పార్టీ కార్యక్రమాల్లో యాక్టీవ్ గా పాల్గొనే వారని, వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉ ంటామని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. ..విషయం తెలుసుకున్న రాజు అంతక్రియల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొన్నారు... పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళర్పిం చారు. రాజు మృతి చెందడం చాలా బాధాకరమని చింత సాయినాథ్ అన్నారు... కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ పరంగా కార్యకర్త కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారుచింత సాయినాథ్ వెంట మండల పార్టీ అధ్యక్షులు విఠల్, మాజీ సర్పంచ్ నర్సింలు, అంజిరెడ్డి తదితరులు అన్నారు. ..

# పలు వివాహా శుభకార్యాలకు హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట మే 18 (తెలంగాణ పత్రిక): నర్సంపేట నియోజకవర్గం 1. గ్రీన్ రిసార్ట్ లో జరిగిన రాజేష్ తేజస్విని లా వివాహ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. 2. గ్రీన్ రీసార్ట్ లో బొద్దుల సుజాత?సుధాకర్ దంపతుల కూతురు నివేదిత నూతన వస్త్రఅలంకరణ ఫంక్షన్ కి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. 3. నర్సంపేట ఎం ఏ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలకి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. 4. నర్సంపేట సత్యం ఫంక్షన్ హాల్ లో జరిగిన మానస-సతీష్ లా వివాహ వేడుకలకి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. 5. రాజుపేట గ్రామంలో



జరిగిన నూనె ఉపేందర్-జ్యోతి దంపతుల కూతురి నూతన వస్త్రాలంకరణ ఫంక్షన్ కి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు

# సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను గడువులోగా పూర్తి చేయాలి: సంబంధిత శాఖల అధికారులతో పనుల ప్రగతిని సమీక్షించిన కలెక్టర్



వరంగల్, జిల్లా మే 18 (తెలంగాణ పత్రిక) సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ నగరంలో కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులైన హాస్పిటల్ బ్లాక్కు, యుటిలిటి బ్లాక్, ధర్మశాల, కిచెన్, డైనింగ్, సెక్యూరిటి, లాండ్రి, ఎక్విప్మెంట్,తదితర పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. స్ట్రక్చర్ నిర్మాణ పనులు,స్ట్రామ్ డ్రైన్ పనులు పూర్తయ్యాయని, మాసోనరీ పనులు 86 శాతం,మెకానికల్ ఎలక్ట్రికల్ ప్లంబింగ్ పనులు 78 శాతం పూర్తయ్యాయని, అధికారులు కలెక్టర్ కు వివరించగా, సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పనుల్లో మరింత వేగం పెంచి ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ మెడికల్ విభాగాలను ఏర్పాటు చేయుటకు అవసరగు స్థలం మెడికల్ పరికరాలు ఎక్కడ అమర్చాలో సంబంధిత మెడికల్ విభాగాల అధిపతులు క్షేత్ర స్థాయిలో భవనంలో పరిశీలించి ఖరారు చేయాలని ఎంజిఎం పర్యవేక్షకులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్అండ్‌బి ఎస్ఈ నాగేంద్ర, ఎంజీఎం, కేఎంసీ సూపరింటెండెంట్లు కిషోర్, రాంకుమార్ రెడ్డి, టిజిఎంఎస్ ఐడిసి ఈఈ ప్రసాద్, డిఎం హెచ్ ఓ సాంబశివరావు, ఎల్ అండ్ టి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంపును ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి

రంగారెడ్డి మే 18 (తెలంగాణ పత్రిక):-హైదరాబాద్,వనస్థలిపురం సచివాలయ నగర్ లో హెల్త్ క్యాంప్ ను టిపిసిసి సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క హెల్త్ క్యాంప్ లో ప్రజలందరూ పాల్గొని సద్వినియోగించుకోవాలని కోరారు.




# కనుమరుగు దిశలో తెలంగాణ చెరువులు

# రాజకీయ ధన బలంతో కుంటల సైతం పూడ్చివేత ?

**- వర్షాకాలం వస్తే బెబ్బేలు పెడుతున్న ప్రజలు- చెరువు లేక వర్షపు నీరు గ్రామాల వైపు పారుదల- స్పందించని ఇరిగేషన్ శాఖ - నగరానికే తప్ప పల్లికి వ్యాపించని హైడ్రా ?**








అశ్వరావుపేట మే 18 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లో కనుమరుగు దిశలో తెలంగాణ చెరువులు కుంటలు చేరుకుంటున్నాయి. కొందరు నాయకులు రాజకీయ బలం ధన బలంతో పూడ్చివేతకు పూనుకోవటం ప్రజలకు శాపంగా మారింది. వర్షాకాలం వస్తే నీరు పారుదల గ్రామాల వైపు పరుగులు పెట్టడం ముంచి వేయడం గ్రామస్తులకు శాపంగా ఉన్న కబ్జా రాయుళ్లకు కాసుల పంటగా మారింది ఇటువంటి సమస్యలను ఏ నాయకులకు విన్నవించుకున్న కబ్జా రాయుళ్లు మాత్రం తీరు మార్చుకోవటం లేదు. స్పందించాల్సిన శాఖలు సైతం మౌనంగా ఉండటంపై పలు అనుమానాలు చోటు చేసుకుంటున్నాయి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ వంటి నగరానికే హైడ్రా తప్ప పల్లెలకు వ్యాపించే చర్యలు చేపడితే పల్లెలలో చెరువులు పునర్ధరణ జరిగిద్దని ఇప్పటికైనా ప్రభుత్వం చెరువులు విస్తరణ వెలికలు తీసే పనిలో దృష్టి సారించాలని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని గురాల చెరువు సమీపాన ఉన్న ఈదుల చెరువు పూర్తి స్థాయిలో కబ్జాలకు గురవుతుంది. కొందరు నాయకులు ఇప్పటికే వందల ఎకరాల భూములను స్వాధీనం చేసుకొని వ్యవసాయానికి అనుకూలంగా మార్చి పామాయిల్ మొక్కలు పంటల సైతం వేస్తున్నారు. ఇటువంటి వాటికి విద్యుత్ సరఫరాను సైతం ఏర్పాట్లు చేయటం మరికొంత బాధాకరం ఇటువంటి చెరువు పూర్తి విస్తరణ 18ఎకరాల 32 కుంటల భూమి నమోదు అయినట్లు అధికారకంగా లెక్కలు ఉన్న వీటిపై అధికార యంత్రానికి శ్రద్ధ లేకపోవడంతో కొందరు




బడా బాబులు కబ్జాలకు పాల్పడుతున్నారు.

వర్షాలు పడితే చెరువులో నీళ్లు నిల్వాలు లేకపోవడంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాల వైపు ప్రవాహం ప్రభావం చూపడంతో గ్రామస్తుల బాధ వర్ణతీతం నిజానికి తెలంగాణ రాష్ట్రం హైడ్రా పథకాన్ని ప్రవేశపెట్టి తెలంగాణ చెరువులు కుంటలు కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించే చర్యలు చేపట్టినప్పటికీ కేవలం మహా నగరానికే తప్ప పల్లెలకు వ్యాపించలేదని ఇటువంటి వాటిని పల్లెలో సైతం అమలు చేస్తే తెలంగాణ చెరువులు కుంటలు మరల పునర్ధారణ అయ్యే అవకాశం ఉంటుందని యావత్తు ప్రజానీకం ప్రభుత్వాన్ని మొరపెట్టుకుంటున్నారు.

**చెరువుల బంపర్ జోన్ లో విద్యుత్తు లైన్లు ?**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని గుర్రాలచెరువు సమీపాన ఉన్న ఈదుల చెరువు కబ్జాకి గురి అయిందని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇటువంటి చెరువు విస్తరణ లో భాగంగా బంపర్ జోనులో విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయడంపై పైలు విమర్శలకు దారి తీస్తున్నాయి. నిజానికి చెరువులు కుంటలు ప్రభుత్వ సముదాయాలు ఇటువంటి చెరువు కుంటలు ఆధారంగా రైతులు పంటలు సైతం పండుతాయి కానీ కొందరు నాయకులు రాజకీయ బలం ధన బలంతో అధికారులపై ఒత్తిడి తీసుకురావడంతో చేసేదేమీ లేక చెరువు బంపర్ జోన్ లో సైతం విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం సర్వసాధనమైంది. ఒక వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ ఇవ్వాలంటే దానికి భూమికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతో పాటు స్థానిక గిరిదావర్ కూడా అట్టి భూమి నిర్ధారణ చేసి సర్వే నెంబర్ను గుర్తించి యాజమాన్యాన్ని నిర్ధారణ చేసే బాధ్యత రెవెన్యూ కార్యాలయానికి ఉంటున్న సందర్భంలో భూమి రికార్డుల్లో తప్పులు ఉన్నప్పటికీ రెవెన్యూ శాఖకు కాసులు సమర్పిస్తే చాలు అది అసలుకు నకల అంటూ ధృవీకరిస్తూ ఉంటారు. ఇటువంటి వాటిలోనే చెరువుల బంపర్ జోనులో విద్యుత్ కలెక్షన్లు ఏర్పాటు చేయడం సర్వసాధారణమైంది.

**ఇరిగేషన్ శాఖ మౌనం ఆపై అధికారులు కొరత !**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో ఇరిగేషన్ శాఖ డివిజనల్ అధికారి కేవలం ఒక్కరి కావటం అది కూడా కేవలం ఇన్చార్జిగా కేటాయించడం అశ్వరావుపేట మండలానికి ఒక శాపమే! ఇటువంటి శాఖకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా నలుగురు అవసరాలు ఉన్నా కేవలం ఒక్కరే ఉండటం మండలానికి శాపంగా మారింది. దీంతో అధికార యంత్రంగానికి సమాచారం అందటం కష్టతరంగా మారింది ఒక్కొక సందర్భంలో చెరువుల్లో గాని కుంటల్లో గాని అక్రమ మట్టి తవ్వకాలు జరిపి చెరువులను పూడుస్తున్న సందర్భాలు మండలంలో ఎక్కడో ఒక సాట నిత్యం జరుగుతూనే ఉన్నప్పటికీ అటువంటి సమాచారం అధికారుల వద్దకు చేరుకోవడం లేదని వారి వాదన అంతేకాకుండా

చెరువులు కూడికలు ఓ రహస్యంగా కొనసాగుతున్నాయని ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తున్న సందర్భంలో అధికారులకు సమాచారం ఇచ్చిన స్పందించే పరిస్థితి కరువైందని ఇటువంటి కార్యక్రమాలను అరికట్టేందుకు అధికారులు లేకపోవడంతో డివిజనల్ అధికారి ఒక్కరే కావటం సమాచారం వచ్చినా స్పందించకపోవడం మండలానికి ఇదొక శాపనార్ధకారమే! దీంతో చేసేదేమి లేక సమాచారం ఇచ్చిన అధికార యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు

**చెరువులు కనుమరుకు దిశలో...**

అశ్వరావుపేట పట్టణంలోని దొంతుకుంట, గుర్రాల చెరువు, దుప్పులకుంట, మంగల కుంట, ఈదుల చెరువు, కండీకపాడు చెరువు. వంటి చెరువులు ఇప్పటికే వేల ఎకరాల భూములు కబ్జాలు గురయ్యాయని అధికారులే చెబుతున్న మాట ఇటువంటి కబ్జాల వల్ల చెరువు విస్తరణ తో పాటు నీటి నిలువల శాతాన్ని కూడా కోల్పోవడం వల్ల వర్షపు నీరు గ్రామాల వైపు పరుగులు పెడుతుందని దీనివల్ల అనేక రకల సమస్యలు ప్రజలను పీడిస్తున్నాయని పట్టణవాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రం స్పందించి తెలంగాణ చెరువుల కుంటలను కాపాడే పనిలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలంటే పట్టణవాసులు కోరుకుంటున్నారు.

## సాహిత్య రంగంలో డాక్టరేట్ అందుకున్న వేణుగోపాల్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 18 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన తంగళ్ళపల్లి ప్రభాకర్ సాహితీ రంగంలో డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు ఆయన విశేషాకృషి చేస్తు కవి రచయిత ఎన్నో రాష్ట్ర జాతీయ పురస్కారాలు అందుకున్నరు ఈ పురస్కారాని ఆదివారం రోజున మంథనిలో ప్రముఖ కవి చిత్రకారుడు దూడపాక శ్రీధర్ డా. వైరాగ్యం ప్రభాకర్ పోర్ల వేణుగోపాల్ చేతులమీదుగా డాక్టరేట్ అందుకున్నారు డేస్ప్రింగ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెచ్ ఫౌండెషన్ (యూ స్ ఏ )డేస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు మంథని వేదికగా ఆదివారం డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు రెండు పుస్తకాలు రచించి తొమ్మిది సంకలనల్లో పాల్గొని విభిన్న కవిరత్నాగా పేరు పొందిన ప్రభాకర్ కి ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ పొందడం పట్ల సాహితీ ప్రియులు,స్నేహితులు, గ్రామ ప్రజలు, బీజేపీ నాయకులు హార్షం వ్యక్తం చేశారు.

## బోరును మరమ్మత్తు చేయించాలనీ కోరుతూ ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసిన నరసింగాపురం మహిళలు

నర్సంపేట మే 18 (తెలంగాణ పత్రిక): నర్సంపేట మండలం ఇటకాలపల్లి గ్రామపంచాయతీ శివారులోని నరసింగాపురం గ్రామంలో మహిళలు బిందెలతో నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని ఈ క్రింది విధంగా మాట్లాడడం జరిగింది. గత సంవత్సరం మే నెలలో సిడిఎఫ్ నిధుల కింద మంజూరైన బోరు నర్సింగపుర%శీ% గ్రామంలో వేయడం జరిగిందన్నారు. బోరు కేసింగ్ సరిగా వేయకపోవడంతో 3 నెలలకే కూలిపోయింది అన్నారు.గత నెల రోజులుగా నర్సింగాపురం గ్రామంలో కులాయి నీళ్లు సరిగా రాకపోవడంతో బోరు రిపేరు కావడంతో గ్రామస్తులు, మహిళలు ఇబ్బంది పడుతున్నారన్నారు . ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి బోరు మరమత్తు చేయించాలని అలాగే మిషన్ భగీరథ నీళ్ల సప్లై సరిగా లేకపోవడంతో నీళ్లు రాక ఇబ్బంది జరుగుతుందన్నారు. ఇప్పటికైనాను ప్రభుత్వా అధికారులు స్పందించి నీళ్లు సక్రంగా వచ్చేటట్టు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈర్ల పద్మ, లింగ దారి లావణ్య ,భూసాని రాజమణి, గొర్రె విమల ,గొర్రె రమనీల ,బుస రాజక్క, భూసాని విజయ ,అరుణ గొర్రె లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## దళిత ఎంపీని అవమానించిన

# వారిపై దండోరా మోగిస్తాం

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూడలి ప్రవీణ్ కుమార్ మాదిగ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 18:రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూడెల్లి ప్రవీణ్ కుమార్ మాదిగ పత్రిక ద్వారా తెలియజేస్తూ సరస్వతి పుష్కరాలను పురస్కరించుకొని ముఖ్యమంత్రి కాళేశ్వరం పర్యటనకు వచ్చిన సందర్భంగా దళితుడైన స్థానిక పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పోటో ప్లెక్సీలో పెట్టకపోవడం ఆహ్వానించక పోవడానికి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ఓట్లతో గెలిచిన స్థానిక పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ పోటో పెట్టకపోవడం దళిత జాతిని అవమానించడమే మంత్రి శ్రీదర్ బాబు ఈ సంఘటనపై స్పందించి మాట్లాడాలి ప్లెక్సీలు ఏర్పాటు చేసిన అధికారులను గుర్తించి వారిని సస్పెండ్ చేయాలి ఒకవేళ పార్టీ తరపున ఏర్పాటు జరిగి ఉంటే అందుకు కారణమైన నాయకులను పార్టీ నుండి తొలగించాలి ముఖ్యమంత్రి పర్యటనలో ఇలాంటి ఘటనలు జరగడం విచారకరం భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి గడ్డం వంశీకృష్ణని చిన్న చూపు చూసి ఎవరైన అవమానిస్తే వారిపై దండోరా మ్రోగించక తప్పదు ఎంపీకి మాదిగ హక్కుల దండోరా సంపూర్ణ మద్దతుగా అండగా ఉంటుందని తెలియజేశారు

## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట మే 18 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సొసైటీ డైరెక్టర్ నల్ల హేమలత - శ్యామ్ సుందర్ రెడ్డి దంపతుల కుమార్తె నిహారిక రెడ్డి- కరుణాకర్ రెడ్డి వివాహ మహోత్సవ కార్యక్రమంజి ఆర్ బి ఫంక్షన్ హాల్ గిర్ని బావిలో జరగగా వారి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ....ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వరరావు , మండల నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి , మాజీ సొసైటీ చైర్మన్ జనార్ధన్ రెడి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్ర రంగారెడ్డి , మండల గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ పార్టీ మొట్లపల్లి గ్రామ అధ్యక్షుడిగా గూడూరి తిరుపతిరెడ్డి



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,18(తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మొట్లపల్లి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల ఇన్చార్జీ మంద సుధాకర్ తెలిపారు. ఆదివారం గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ మొట్లపల్లి గ్రామ అధ్యక్షుడిగా గూడూరి తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కలాసా ప్రతాప్, ఉపాధ్యక్షులుగా ఎండి గఫూర్, వేల్పుల గోపి, కోశాధికారిగా తోకల నాగరాజు, ప్రచార కార్యదర్శిగా జన్నే రవీందర్, గౌరవ అధ్యక్షులుగా శ్రీపెల్లి సుధాకర్, గీరం సాంబమూర్తి, డ్యాగ రమేష్, కార్యవర్గ సభ్యులుగా నర్రావుల రాములు, గొర్ల సదానందం, అల్లగొండ సదానందం, దుర్గం శ్రీనివాస్, బూర వీరేశలింగం, మిరుపూరి తిరుపతి, అల్లకొండ కొమురయ్య, మురహరి మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన గ్రామ శాఖ అధ్యక్షుడు గూడూరి తిరుపతిరెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, భూపాలపల్లి శాసనసభ్యులు చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా..సీనియర్, జూనియర్ కార్యకర్తలను కలుపుకుంటూ..గ్రామంలో ఎలాంటి విభేదాలు తలెత్తకుండా చూసుకుంటూ పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరహరి బక్కిరెడ్డి, గూడూరి రఘుపతి రెడ్డి, చిలుకూరి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాత కలెక్టరేట్ క్యాంపు కార్యాలయ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి :జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) మే 18:సంగారెడ్డి జిల్లా పాత కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మించబోయే జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆర్%డ%బి శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ , రోడ్లు మరియు భవనాల శాఖ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. సుమారు రూ. 2.5 కోట్ల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నిర్మించాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.ఈ పరిశీలనలో డి ఈ, ఆర్ అండ్ బి రామకృష్ణ, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు మరిన్ని లోన్లు.. స్పష్టం చేసిన నూతన మేనేజర్ బాలాజి

నర్సంపేట మే 18 (తెలంగాణ పత్రిక) నర్సంపేట: నర్సంపేట యూనియన్ బ్యాంక్ పరిధిలో ఉన్న మహిళా సంఘాలకు సులభతరంగా మరిన్ని లోన్లు ఇవ్వనున్నట్లు బ్యాంక్ నూతన మేనేజర్ బాలాజీ తెలిపారు. నర్సంపేట పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మహిళా సంఘాల సీ.ఏ లతో సమావేశం ఏర్పాటు చేశారు. సకాలంలో రుణాలు చెల్లించిన వారికి ఎన్ని సార్లైనా లోన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ బాలాజీ, ఫీల్డ్ ఆఫీసర్ సుశాంత్, వహిదా, మున్సిపాలిటీ కమిషనర్ భాస్కర్ సహా మహిళా సంఘాల భాద్యులు పాల్గొన్నారు.



## రోడ్డుపై ధాన్యం రాశులు.. మృత్యుకూపాలు

తిమ్మాపూర్, మే18: వాననక, ఎండనక కష్టపడి ధాన్యం పండించిన రైతులకు వడ్లు పోసుకునేందుకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం, అధికారులు విఫలం అవుతున్నారు. వెరసి చేసేదేం లేక రైతులు రోడ్లపై ఒక పక్కమొత్తం వడ్ల కుప్పలు పోస్తుండడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ధాన్యం రాశులు వాహనదారులు, ప్రయాణికుల పాలిట మృత్యుకూపాలుగా మారుతున్నాయి. వడ్లరాశుల వద్ద అదుపుతప్పి వారంలోనే ఇద్దరు మృతిచెందారు. రైతులకు జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్తితి ఉన్నది. చాలా గ్రామాల్లో స్థలం ఉన్న చోట కేంద్రాలను ఒక చోట నిర్వహిస్తుండగా.. ప్రధానంగా డబుల్ రోడ్డు, సింగిల్ రోడ్డు ఉన్న గ్రామాల్లో అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడంతో రైతులు చేసేదేం లేక రోడ్లపై ఒక పక్క ఆక్రమించి వడ్లను రాశులు పోసి, ఆరబోస్తున్నారు. పలుచోట్ల సీడ్వడ్లు సైతం ఆరబోసి ఉంచుతున్నారు. ఒక్కో చోట సగానికిపైగా రోడ్డుకు ఆక్రమించేస్తున్నారు. దీంతో ప్రధానంగా రాత్రి సమయాల్లో వడ్ల రాశులు కనిపించక.. ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి, అదుపుతప్పి వాహనాలు వడ్ల రాశులపై దూసుకెళ్లడంతో కిందపడి ప్రాణాలు కోల్పోతున్నారు. కిందపడి స్వల్పగాయాలతో వెళ్లిపోతున్న ప్రయాణికులు కోకొల్లలుగా ఉన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నారంటే.. కేంద్రానికి కొంత స్థలాన్ని ఏర్పాటు చేసి అక్కడ రైతులకు అన్ని వసతులు. కల్పించాల్సిన అవసరం రైతులకు ఉన్నది. కానీ రైతులు వడ్లు పండించారా..

తాము కొన్నామా లేదా అన్నచందంగా తయారైంది అధికారుల తీరు. కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఎక్కడబడితే అక్కడ వడ్లను కుప్పలుగా పోస్తున్నారు. పోసిన కుప్పలపై పరాదాలు కప్పడంతో రోడ్డుపై రాశులు ఉన్నట్లు కనిపించడం లేదు. అలాగే వాటి పక్కడ బండరాళ్లు పెడుతుండడంతో మరింత ప్రమాదాలు జరుగుతున్నాయి.

# శ్రీలక్ష్మీనరసింహ కళామండలి, నల్లగొండ
# శ్రీశ్రీశ్రీ చిరుతల రామాయణ నాటక కళా ప్రదర్శన

కొడిమ్యాల మే 18. తెలంగాణ పత్రిక:కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ కళామండలి,నల్లగొండ.శ్రీశ్రీశ్రీ చిరుతల రామాయణ నాటక కళా ప్రదర్శన.తేది 16-05-2025 శుక్రవారం నుండి.తేది 18-05-2025 ఆదివారం వరకు 3 రోజులు నాటక కళా ప్రదర్శన జరుపబడును.సమయం: ప్రతిరోజు రాత్రి 08-30 నుండి 12-30 వరకు. స్థలము: శ్రీహనుమాన్ టెంపుల్ దగ్గర, గ్రా? నల్లగొండ, మం? కొడిమ్యాల జి? జగిత్యాల.కార్యక్రమ వివరములు.తేది: 16-05-2025 శుక్రవారం రోజున శ్రీ సీతారాముల కళ్యాణం.తేది: 17-05-2025 శని వారం రోజున వారి సుగ్రీవ యుద్ధం. అశోక వనంలో సీతాదేవి దర్శనం.తేది: 18-05-2025 ఆదివారం రోజున రామ-రావణ యుద్ధం, శ్రీరాముల పట్టాభిషేకం.తేది: 19-05-2025 సోమవారం రోజున ఉ?గం? 7-00 నుండి శ్రీ సీతారాములవారి పట్టాభిషేకం, ఓడిబియ్యం. కార్యక్రమానంతరం: అన్నప్రసాద వితరణ కార్యక్రమము కలదు.సభాధ్యక్షులు. శ్రీ పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, శ్రీలక్ష్మీ నరసింహ కళా మండలి అధ్యక్షులు.ముఖ్య అతిథులు.శ్రీ మేడిపల్లి సత్యం గారు, శాసన సభ్యులు చొప్పదండి.ఆత్మీయ అతిథులు.శ్రీ బండి సంజయ్ కుమార్, కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి వర్యులు.శ్రీ ఎల్. రమణ, ఎం.ఎల్.సి. విశిష్ట అతిథులు: శ్రీ మేనేని స్వర్ణలత రాజనర్సింగారావు, Ex M.P.P, పి.ఏ.సి.ఎస్. చైర్మెన్ కోడిమ్యాల.శ్రీ పునుగోటి ప్రశాంతి కృష్ణారావు, మాజీ జడ్.పి.టి.సి.కోడిమ్యాల.శ్రీ బండ రవీందర్ రెడ్డి, పి.ఏ.సి.ఎస్. చైర్మన్ పూడూరు.శ్రీ గడ్డం జీవన్ రెడ్డి, ఏ.ఎం.సి. వైస్ చైర్మన్.శ్రీ సావనపల్లి రమేశ్, పి ఏ సి ఎస్. వైస్ చైర్మన్, పూడూరు.శ్రీ నీలం రవి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,మల్యాల.శ్రీ ఎస్. సందీప్, సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్,కొడమ్యాల.శ్రీ పిల్లి మల్లేశం యాదవ్, తాజా మాజీ సర్పంచ్ నల్లగొండశ్రీ చీకట్ల సింధూ మహేందర్, తాజా మాజీ ఎం.పి.టి.సి. తిప్పాయపల్లి, నల్లగొండ.శ్రీ బోళ్ల కొమురయ్య, తెలంగాలు రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు.శ్రీ తాళ్లపెల్లి సంపత్, తెలంగాలు రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.శ్రీ యెల్ల పోశెట్టి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుల కన్వీనర్.శ్రీ నాయిని సత్యనారాయణరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక, జిల్లా అధ్యక్షులు.శ్రీ ఎర్ర దేవరాజు,మహాభారత రంగస్థల కళాకారుల సంఘం, జిల్లా అధ్యక్షులు.శ్రీ ఆడెపు ద్వితీయ చందు, తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు.శ్రీ సుదగోని రాజమల్లు గౌడ్, మహాభారత కళాకారుల సంఘం, జిల్లా ఉపాధ్యక్షులు.గౌ శ్రీ ఏలేటి కమలాకర్ రెడ్డి, సామాజిక సేవకులు.శ్రీ తూడి లచ్చన్న,సామాజిక సేవకులు. డైరెక్టర్.గురువు :బొడ్డు రాములు,తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. కో-డైరెక్టర్.సావనపల్లి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక,రాష్ట్రఉపాధ్యక్షులు.సభా నిర్వహణ ఏరెడ్డి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్, రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల సంఘం.మహిళా సంఘాలు, అన్ని కుల సంఘాలు, ఉద్యోగులు విరాళాలు ఇచ్చిన దాతలు గ్రామ ప్రజల సహకారంతో...కావున మరుగున పడిపోతున్న జానపద, నాటక, యక్షగాన కళారూపాలను వెలికితీయాలనే సత్సంకల్పంతో ఇట్టి ప్రదర్శనను గావించుచున్నాము. దాతల సహాయ, సహకారంతో జరుగును.కావున ప్రజలు ప్రజాప్రతినిధులు,కవులు, కళాకారులు కళాభిమానులందరూ పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయగలరని కోరుచున్నాము. అన్నవితరణ దాతలు:పెరుమాండ్ల రామస్వామి-దేవమ్మ కుమారులు. పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, విద్యాసాగర్ గౌడ్.ప్రచురణ కర్తలు :పెరుమాండ్ల విద్యాసాగర్ గౌడ్ ఆహ్వానించువారు:శ్రీ లక్ష్మీనరసింహ కళామండలి, నల్లగొండ,మం: కొడిమ్యాల,జి.జగిత్యాల మరియు నల్లగొండ.గ్రామ .ప్రజలు.9949744313, 9948131321, 7989946545.

## ఆదిలాబాద్ జిల్లా పోలీసు శాఖ
# తెలపబడిన అంశాలను పాటించాలి
### - లేదని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలే-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



కత్తులతో, తల్వార్లతో, ఆయుధాలతో, మారణాయుధాలతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయరాదు, కత్తులతో ప్రజలను డబ్బులు వసూలుకు ప్రయత్నించ రాదు. ఉల్లంఘించినవారు చట్టం దృష్టి నుండి తప్పించుకోలేరని, ఫిర్యాదులను స్వీకరించి కటకటాల పాలు అవుతారని హెచ్చరించారు. రౌడీలు ప్రజల వద్ద, అమాయకుల వద్ద రౌడీయిజం చేస్తూ బెదిరింపులకు పాల్పడరాదు, రౌడీయిజం చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడుతూ, రౌడీషీట్లు సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేసి జిల్లా పోలీస్ శాఖ పర్యవేక్షించడం జరుగుతుంది. వీడీసీలు గ్రామ అభివృద్ధి పేరుతో చట్ట వ్యతిరేకంగా వసూళ్లకు పాల్పడరాదు, గ్రామంలో బెల్ట్ షాపులు, కల్లు కాంపౌండ్ల కు అనధికారికంగా అనుమతులు ఇవ్వరాదు, ఇసుక ట్రాక్టర్ల వద్ద వసూళ్లకు పాల్పడరాదు, అనధికారికంగా అనుమతులు ఇచ్చి చట్ట వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై వీడిసి సభ్యులపై కఠిన చర్యలు ఉంటాయి. ముఖ్యంగా మైనర్లు వాహనాలను నడపరాదు, మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలు గురి అవుతున్న, ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై ప్రత్యేక డ్రైవ్ లను ఏర్పాటు చేసి క్రమబద్ధీకరించడం జరుగుతుంది. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోబడతాయి. దాబా నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ ధాబాలలో మద్యం సేవించడం, మద్యం అమ్మకాలు చేయడం చేయకూడదు. వాహనాలను పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే ఉండేలా చూసుకోవాలి. రోడ్డుపై వాహనాలు నిలిపి ప్రమాదాలకు కారణం కాకుండా చూడాలి. గంజాయిని సేవించడం, వ్యాపారం చేయడం, పండించడం లాంటివి పూర్తిగా మానేయాలి. గంజాయి కుటుంబాలను నాశనం చేస్తుందని గ్రహించాలి. మాదకద్రవ్యాలను వినియోగించిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుంది. సామాజిక సంఘాల పేరుతో దోపిడీకి యత్నించరాదు, పశువుల తరలిస్తున్న వాహనాలను అనధికారికంగా ఆపడం, వారి వద్ద వసూళ్లకు పాల్పడరాదు. మితిమీరిన రౌడీయిజం వసూళ్లకు బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి. రాత్రి 10:30 గంటల తర్వాత అత్యవసరాలు తప్ప, వ్యాపార సముదాయాలను మూసివేయాలి. రాత్రి 11 గంటల తర్వాత అనవసరంగా రోడ్లపై తిరగరాదు, హెూటల్లు టీ షాప్ ల వద్ద అనవసరంగా కూర్చోకూడదు, ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను వాహనాలకు బిగించి నడపరాదు, వాహన కంపెనీలు ఇచ్చిన సైలెన్సర్లను మాత్రమే వాడేలా చూసుకోవాలి. అధిక వడ్డీ పేరుతో ప్రజల భూములను, ఆస్తులను తమ పేరుపై రాయించుకోవడం, లాక్కోవడం చేయరాదు. ప్రభుత్వ భూములను, మున్సిపాలిటీ భూములను ఆక్రమించడం లాంటివి చేయరాదు, అక్రమ పద్ధతిలో ప్రభుత్వ మున్సిపాలిటీ భూములకు పత్రాలను సృష్టించడం చట్టరీత్యా నేరం, జిల్లా పోలీసు యంత్రాంగం అలాంటి వారిపై కఠిన చర్యలతో నియంత్రించడం జరుగుతుంది. పబ్లిక్ స్థలాలలో, రోడ్లపై ఓపెన్ డ్రింకింగ్, వాహనాలతో రాష్ డ్రైవింగ్, మద్యం సేవిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం లాంటివి చేయరాదు. ముఖ్యంగా రాత్రి సమయాలలో ప్రత్యేకంగా గస్తీ నిర్వహిస్తూ, పర్యవేక్షిస్తూ వాటిని అరికట్టడం జరుగుతుంది. రోడ్లపై పశువులను నిర్లక్ష్యంగా యజమానులు వదిలేయరాదు. పశువుల వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం ఆస్తి నష్టం సంభవిస్తుంది, నిర్లక్ష్యంగా వ్యవహరించిన యజమానులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి. పబ్లిక్ స్థలాలలో మున్సిపల్ శాఖ అనుమతి లేకుండా ఫ్లెక్సీలను పెట్టరాదు, ప్రమాదాలకు కారణమయ్యే ఫ్లెక్సీలు నిర్దేశిత ప్రదేశంలో శాఖ అనుమతి నిమిత్తం నియమ నిబంధనలకు లోబడి ఏర్పాటు చేయాలి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై న్యాయస్థానం ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష మరియు ఐదువేల జరిమానా విధించగలదు. పైన తెలియజేసిన నిబంధనలు ఎవరైనా అతిక్రమించిన యెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి ఆదిలాబాద్ జిల్లా లోని ఉట్నూర్,ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పోలీసు అధికారులకు, ఎస్ హెచ్ ఓ లకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అధికారిక ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. కావున ప్రజలందరూ సంబంధిత పోలీసు అధికారులు సూచించిన నిబంధనలు పాటించి, సహకరించగలరు.

# కార్పొరేట్ ఒత్తిళ్లలో విద్యార్థులు!



భావిభారత పౌరులైన విద్యార్థులు కళాశాలలు పెట్టే ఒత్తిళ్లకు బలవుతున్నారు. వారానికి ఏడు రోజుల పాటు ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు చదువుల పేర విద్యార్థులు కార్పొరేట్ విద్యా సంస్థలలో బంధీలవుతున్నారు. ఈ ఒత్తిడిని తట్టుకోలేక అనేక సమస్య లను ఎదుర్కొంటున్నారు. ఫీజులు కడుతున్న తల్లిదండ్రులు ర్యాంకుల మాయలో పడి, దాని వలన జరిగే నష్టాన్ని గ్రహించలేకపోతున్నారు. నిబంధనలు ఇలా చెప్తున్నాయి: రాష్ట్రంలో దాదాపుగా 13,249 ప్రైవేట్ స్కూళ్లు, 3568 ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి. వీటిలో అధిక భాగం కార్పొరేట్ విద్యా సంస్థలే. ఇక్కడ లక్షలాది మంది చదువుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైమరీ పాఠశాలల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, యు.పి, ఉన్నత పాఠశాలల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే తరగతులు నిర్వహించాలి. వీటిలో కూడా వారానికి మూడు రోజులు గంటపాటు ఆటలు ఆడించాలి. ఇక కళాశాలల విషయానికొస్తే ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే నిర్వహించాలి. మన రాష్ట్రంలో 90 శాతం విద్యా సంస్థలు నిబంధనలు పాటించిన పాపాన పోలేదు.

ఎన్.సి.ఆర్.బి నివేదిక ప్రకారం ఈ ఒత్తిడి తట్టుకోలేక 2014 నుంచి 2022 వరకు 3690 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఒక్క 2022 సంవత్సరంలోనే 575 మంది బలవన్మరణానికి పాల్పడ్డారు. దీన్నిబట్టే విద్యార్థులు ఎంత ఒత్తిడికి లోనవుతున్నారనేది మనం అర్థం చేసుకోవచ్చు.

**ప్రభుత్వం ఏం చేస్తున్నది?:** ఈ వారంలోనే ఇంటర్మీడియట్ బోర్డు ఒక ప్రకటన విడుదల చేసింది. అదేమిటంటే ఒత్తిడి తగ్గించడం కోసం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రద్దు చేస్తున్నామని తెలిపింది. పరీక్షల రద్దు వలన ఒత్తిడి తగ్గుతుందనుకోవడం హాస్యాస్పదం. అసలు కార్పొరేట్ విద్యా సంస్థల అధిపతి అయిన మంత్రి పి.నారాయణను విద్యా కమిటీలో పెట్టడం ద్వారా ప్రభుత్వం ఏంసందేశం ఇవ్వాలనుకుంటుందో అర్థం కావడం లేదు. ఈ మధ్యనే పాఠశాలలో వంద రోజుల కార్యక్రమం పెట్టింది. వంద రోజులు పాటు విశ్రాంతి లేకుండా చదువుల పేరుతో విద్యార్థులను వేధిస్తే వారు ఏమైపోతారోననే ఆలోచన కూడా లేకుండా పోయింది.

**తల్లిదండ్రులారా ఆలోచించండి:**

తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేరుస్తున్న తల్లిదండ్రులు ఒక విషయం ఆలోచించాలి. విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కాదు కదా అసలు వారికి భవిష్యత్తు లేకుండా పోతుంది ఈ విధానాల వల్ల. అనేక మంది విద్యార్థులు ర్యాంకుల వేటలో సాగలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

ఇంకొంతమంది విద్యార్థులు ఒత్తిడిని లోలోపల దాచుకుంటూ ఆరోగ్య సమస్యలను కొనితెచ్చు కుంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిబంధనలకు అనుగుణంగా తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. ఇదే సందర్భంలో తల్లిదండ్రులు విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడిని గ్రహించాలి. ఆ ఒత్తిడిని అధిగమించేలా ప్రణాళికలు రూపొందించాలి.

# మళ్లీ పెరుగుతున్న గన్ కల్చర్?




నల్గొండ, ,: తెలంగాణలో గన్ కల్చర్ పెరుగుతోంది. ఇందుకు కారణాలు ఏమైనా.. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి. దీంతో క్షేత్రస్థాయిలో పనిచేసే పోలీసులకు మళ్లీ ఆయుధాలు ఇవ్వాలనే అంశంపై ఉన్నతాధికారులు ఆలోచన చేస్తున్నట్టు తెలిసింది. దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారని పోలీస్ శాఖలో చర్చలు జరుగుతున్నా యి.దాదాపు పదేళ్ల కిందట సూర్యాపేట బస్టాండులో సిమీ ఉగ్రవాదులు ఇద్దరు పోలీసులను కాల్చి చంపేశారు. అప్పుడే పోలీసు లకు ఆయుధాలు ఇవ్వాలని భావించారు. కానీ అమలు కాలేదు. ఇటీవల హైదరాబాద్ నగరం అఫ్జల్‌గంజ్ ఘటనతో మళ్లీ అంశం తెరపైకి వచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాదం బలంగా ఉన్న సమయంలో.. ప్రభావిత ప్రాంతాల్లోని పోలీస్‌స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు ఉండేవి. ఒకవేళ మావోయిస్టులు దాడి చేసినా.. సిబ్బంది ఆయుధాలతో ఎదుర్కొనేలా చర్యలు తీసుకున్నారు.గతంలో ఎస్సై, ఆపై స్థాయి అధికారుల వద్ద ఆయుధాలు ఉండేవి. స్టేషన్లలోనూ ఆయుధాలను అందుబాటులో ఉంచేవారు. అయితే.. వామపక్ష తీవ్రవాదం కాస్త తగ్గిన తర్వాత ఈ విధానానికి తెరదించారు. కేవ లం మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఆ పైస్థాయి అధికారులకు మాత్రమే పిస్తోలు వంటి ఆయుధాలను ఇచ్చారు. సాయుధ సెంట్రీ పోస్టులను కూడా తీసేశా రు. కేవలం వాచ్ పేరుతో.. ఆయుధాలు లేని కానిస్టేబుళ్లే కాపలా విధులు నిర్వర్తిస్తున్నారు. తెలంగాణలో మావోయిస్టుల పెద్దగా లేని ప్రాంతాలు, పట్టణాలు, నగరాల్లోని పోలీస్‌స్టేషన్లలో సిబ్బంది అం దరికీ ఆయుధాలు తొలగించారు. దీంతో ఎన్నో ఘటనలు జరిగాయి. కొందరు పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. 2009, 2010 సంవత్సరాల్లో ఉగ్రవాది వికారుద్దీన్ జరిపిన కాల్పుల్లో.. ఆయుధాలు లేని కారణంగా ఇద్దరు పోలీసులు చనిపోయారు. మరో ఐదుగురు గాయపడ్డారు.2014లో మరో ఘటన జరిగింది. నకిలీ నోట్ల కేసులో తనను పట్టుకోవడానికి వచ్చిన పోలీసులపై రౌడీషీటర్ ఎల్లం గౌడ్ కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఈశ్వరయ్య అనే కానిస్టేబుల్ చనిపోయారు. 2015 ఏప్రిల్ 2న సూర్యాపేట బస్టాండ్‌లో అస్లాం, ఎజాజుద్దీన్ అనే ఇద్దరు సిమీ ఉగ్రవాదులు.. కానిస్టేబుల్ మెట్టు లింగయ్య, హోంగార్డు కుమ్మరి మహేష్‌లను కాల్చి చంపారు. వారిని వెతుక్కుంటూ వెళ్లిన ఎస్సై సిద్దయ్య, కానిస్టేబుల్ నాగరాజులపై కాల్పులు జరిపి చంపేశారు.తాజాగా కర్ణాటకలోని బీదర్‌లో దోపిడీకి పాల్పడ్డ ఇద్దరు నిందితులు.. డబ్బు సంచులతో హైదరాబాద్ వచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పుర్ వెళ్లేందుకు బస్సు ఎక్కడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో మరోసారి కాల్పులు జరిపారు. ఇటీవల నార్త్ ఇండియా నుంచి తెలంగాణలోకి విచ్చలవిడిగా గన్‌లు రవాణా అవుతున్నాయనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రమాదం పొంచి ఉందనే హెచ్చరికలు ఉన్నాయి. ఈ పరిణామాలతో క్షేత్రస్థాయిలో పోలీసులకు కూడా ఆయుధాలు ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఈ అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని పోలీస్ శాఖ చర్చ జరుగుతోంది.

# హైదరాబాద్ పాడ్ ట్యాక్సీ?

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. కొన్నిసార్లు ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద గంటల తరబడి వెయిట్ చేయాల్సిన పరిస్థితి. కి.మీ మేర వాహనాలు బారలు తీరుతాయి. అలా ట్రాఫిక్‌లో చిక్కుకుపోవటం నరకంలా అనిపిస్తుంటుంది. దీంతో చాలా మంది మెట్రోలను ఆశ్రయిస్తున్నా రు. మెట్రో ట్రైన్లలో నగరం ఓ మూల నుంచి మరో మూలకు వెళ్లేవారు ఈజీగా ప్రయాణాలు సాగిస్తున్నారు. త్వరలో మరింత ఈజీగా ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా జర్నీ చేయవచ్చు. నగర ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెడుతూ.. పాడ్ ట్యాక్సీలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. ప్రభుత్వం-మెట్రోరైల్ లిమిటెడ్(హెచ్ఎంఆర్ఎల్) భాగస్వామ్యంతో వీటిని అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారుపాడ్ ట్యాక్సీలను పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్‌గా వ్యవహరిస్తుంటారు. ఇవి బ్యాటరీ లేదంటే కరెంట్‌తో పని చేస్తాయి. పర్యావరణహితంగా ఉండే కారు లాంటి క్యాబిన్‌లో 6-8మంది ప్రయాణించొచ్చు. వీటిలో డ్రైవర్లు ఉండరు. ప్రయాణికులు ఇందులో కూర్చున్న తర్వాత.. తాము వెళ్లాలనుకునే గమ్యాన్ని ఎంచుకోవటానికి టచ్ ప్యాడ్లు ఉంటాయి. అక్కడ క్లిక్ చేస్తే చేరాల్సిన గమ్యాలకు తీసుకెళ్తాయి. బస్టాండ్లు, మెట్రో స్టేషన్ల నుంచి నేరుగా ఆఫీసులకు వెళ్లేలా వీటిని రూపొందిస్తారు. భారీ టవర్లు ఉండే భవనాలు, కార్యాలయాలకు కూడా వెళ్లేలా డిజైన్ చేస్తారు. అందుకోసం ప్రత్యేకంగా మార్గాలను ఏర్పాటు చేస్తారు.రానున్న మూడేళ్లలో ఈ పాడ్ ట్యాక్సీలను హైదరాబాద్ నగరంలో పట్టాలెక్కించాలని యోచిస్తున్నారు. ముందుగా నగరంలో అత్యంత రద్దీగా ఉండే రెండు మార్గాల్లో తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తున్నారట. రాయదుర్గం – కొండాపూర్, రాయదుర్గం – నాలెడ్జ్ సిటీ మార్గం మధ్య ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఈ రెండింటి మధ్య దూరం 14.8 కి.మీ. కాగా.. మొత్తం 55 స్టాప్‌లు ఏర్పాటు చేయనున్నారు. వీటి గరిష్ఠ వేగం గంటకు 40 కి.మీ.హెచ్ఎంఆర్ఎల్ డీపీఆర్ ప్రకారం.. ట్రాఫిక్ రద్దీ వేళల్లో ఈ పాడ్‌కార్ల ద్వారా గంటకు 10 వేల మంది ప్రయాణికులు తమ గమ్యస్థానాన్ని చేరుకుంటారని అంచనా. రోజుకు లక్ష మందిని ఈజీగా గమ్యస్థానాలకు చేర్చవచ్చు. ఈ రకమైన వ్యవస్థతో హైదరాబాద్‌లో పట్టణ రవాణా మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ముంబైలోని బాంద్రా-కుర్ల కాంప్లెక్స్ మధ్య పాడ్ ట్యాక్సీ కారిడార్ వ్యవస్థ నిర్మితమవుతోంది. గ్రేటర్ నోయిడా నుంచి నోయిడా ఎయిర్‌పోర్ట్ వరకు మరో లైన్ నిర్మించేందుకు డీపీఆర్ సిద్ధమైంది. హైదరాబాద్ విషయానికొస్తే.. మెట్రోరైల్ లిమిటెడ్(హెచ్ఎంఆర్ఎల్) రూ.1,480 కోట్ల అంచనా వ్యయంతో డీపీఆర్ సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ నెలాఖరులోగా లేదా ఫిబ్రవరి మొదటి వారంలో డీపీఆర్‌ను ప్రభుత్వానికి సమర్పించి ఆ తర్వాత అనుమతులు, నిధులు కోరనున్నట్లు తెలిసింది.

# నీటి కష్టాలకు చెక్..

హైదరాబాద్: ఎండాకాలం వచ్చిందంటే చాలు.. హైదరాబాద్ నగరంలో నీటి కష్టాలు మె?దలవుతాయి. హైటెక్ సిటీ నుంచి బస్తీల వరకు ఎక్కడ చూసినా వాటల్ ప్రాబ్లమే. స్లమ్ ఏరియాల్లో అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. అక్కడ వారం, పది రోజులకు ఒకసారి కూడా నీళ్లు రావు. గ్రౌండ్ వాటర్ అడుగంటిపోవటంతో ప్రతిసారీ ఇదే పరిస్థితి ఎదురవుతుంది. మరో రెండు నెలల్లో సమ్మర్ మె?దలు కానుంది. దీంతో ఈసారి ఎటువంటి నీటి కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందోనని నగరవాసులు ఇప్పట్నుంచే టెన్షన్ పడుతున్నారు. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. ఈసారి నీటి కష్టాలకు చెక్ పెట్టేందుకు కీలక నిర్ణయం తీసుకుంది.హైదరాబాద్ మహానగరం దాహార్తిని తీర్చేందుకు గోదావలి జలాలను వాడుకోవాలని డిసైడ్ అయింది. 20 టీఎంసీల గోదావరి జలాలను నగరానికి తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. గోదావరి రెండో దశ ప్రాజెక్టుకు వారంలో టెండర్లు పిలిచేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రూ.7,360 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపట్టనుండగా.. రానున్న 24 నెలల్లో పూర్తిచేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు మరో రెండ్రోజులు వెల్లడికానున్నాయి. గోదావరి నుంచి రెండో దశలో 15 టీఎంసీలు, మూడో దశలో 5 టీఎంసీలు నీటికి తీసుకురావాలని గతంలోనే నిర్ణయించారు. అయితే నగర తాగునీటి అవసరాలు భారీగా పెరిగిన నేపథ్యంలో రెండో దశలోనే 20



టీఎంసీలు తీసుకురావాలని తాజాగా డిసైడ్ అయ్యారు.హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి అవసరాలు తీర్చటంతో పాటుగా రేవంత్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవం

ప్రాజెక్టులో భాగంగా జంటజలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు గోదావరి జలాలు తీసుకురానున్నారు. మె?త్తం నగర ప్రజల తాగునీటి అవసరాలకు 30 టీఎంసీలు కేటాయించగా.. ప్రస్తుతం 10 టీఎంసీలు వినియోగించుకుంటున్నారు. మరో 20 టీఎంసీల నీటి తరలింపునకు తాజాగా ప్రభుత్వం సిద్ధమైంది. ప్రస్తుతం రోజుకు 550 ఎంజీడీల నీటిని నగరానికి సరఫరా చేస్తున్నారు. నగర ప్రజల అవసరాలకు ఇవి ఏమాత్రం సరిపోవడం లేదు. ఈ నేపథ్యంలో ప్రతిపాదించిన గోదావరి జలాలు తరలిస్తే.. నగరంలో తాగునీటి సమస్య పరిష్కారం లభించనుంది.

# భూమిలేని నిరుపేద కూలీలకు
# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

మంథని: భూమిలేని నిరుపేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని,జాబ్ కార్డు నిబంధనలు ఎత్తివేయాలని వ్యవసా య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్ చేశారు. మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలో జరిగిన ప్రజా పాలనగ్రామసభలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అధికా రులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా భూమిలేని నిరుపేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించిం దని ఇప్పుడు ఆగమేఘాల మీద జాబ్ కార్డు 20రోజులపని దినాలు నిబంధనలు పెట్టి కూలీల సంఖ్యను కుదించి కష్టజీవులకు ఈ పథకందూరం చేసే ప్రయత్నం చేస్తుందని ఎత్తివేసి భూమిలేని నిరు పేదలకు ఈ పథకం వర్తింపజేసి పేద కూలీలను ఆదుకోవాలన్నారు.అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, కూలీలు, ఉన్నారు.

# కోటగిరి మైనార్టీ పాఠశాలలో అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానం...



కోటగిరి తెలంగాణ పత్రిక మే18. కోటగిరి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాయ్స్ పాఠశాల మైనార్టీ విభాగంలో ఐదవ తరగతి నుండి 8వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు దరఖాస్తులు కోరుచున్నారు. ఆసక్తిగల విద్యార్థులు అడ్మిషన్స్ పొందాలనుకున్నవారు మైనార్టీ రెసిడెన్షియల్ భాయ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఏ. ఖాళీక్ ను సంప్రదించి ఈ ఫోన్ నెంబర్ కు 9000786613 ఫోన్ చేయగలరని కోరారు. సమయం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు పాఠశాల సిబ్బంది అందుబాటులో ఉంటారని కోరారు.

# వాహనదారుడి నిర్లక్ష్యం..ఎస్సైకి తీవ్రగాయాలు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే:-18నిజామాబాద్ నగరంలో ఓ వాహనదారుడి నిర్లక్ష్యం వల్ల ఎస్సై తీవ్రగాయాల పాలయ్యాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.నగరంలోని సాయిరెడ్డి పెట్రోల్ బంక్ వద్ద శనివారం మధ్యాహ్నం సమయంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో ఓ వాహనదారుడిని అడ్డుకోగా.. అతను తప్పించుకునే ప్రయత్నం చేశాడు. దీంతో బైకు వెనుక హ్యాండిల్‌ను పట్టుకోబోయాడు. ఈ క్రమంలో వాహనదారుడు వేగం పెంచడంతో ట్రాఫిక్ ఎస్సై రహమతుల్లా కిందపడిపోయారు. దీంతో ఆయన చేయి విరిగి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆయనను నగరంలోని ఓ ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తరలించి చికిత్స చేయిస్తున్నారు.

# యువతి వివాహానికి పుస్తెమట్టెలు అందజేత

కొండపాక, మే 18, (తెలంగాణ పత్రిక): నిరుపేద యువతుల వివాహానికి పుస్తెమట్టెలను అందజేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని దుద్దెడ తాజా మాజీ సర్పంచ్ ఆరేపల్లి మహాదేవ్ అన్నారు. కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన పిల్లి బాల్ నర్సయ్య-కళావతి దంపతులకు వారి కూతురు భాగ్యలక్ష్మి వివాహం సందర్భంగా ఆరేపల్లి మహాదేవ్ ఆదివారం వధువు కుటుంబ సభ్యులకు పుస్తెమట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా మహాదేవ్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ఆడపిల్ల వివాహం చేయడానికి తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అలాంటి వారికి తన వంతుగా సహకారం అందించాలని ఆలోచించి పుస్తెమట్టెలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



వధువు కుటుంబ సభ్యులతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోట. సుధాకర్ కూతురు వివాహానికి హాజరై వధు,వరులను ఆశీర్వదించిన మోదుగు జోగారావు

కొత్తగూడెం ఆర్ సి మే 18 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కేంద్రంలోని ముత్యాలపాడు గ్రామంలో. కోటా సుధాకర్ కూతురు వివాహానికి హాజరై వధువును ఆస్వాదించిన. మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు,కాంగ్రెస్ నాయకులు శ్రీ వేల్పుల నరసింహారావు,బి.ఆర్.యస్.మాజీ ఎం.యల్.ఎ.శ్రీ హరిప్రియ, బి. ఆర్.యస్. నాయకులు శ్రీ లక్కినేని సురేందర్, శ్రీ శివనాయక్ తదితరులు.



# ఉప ముఖ్యమంత్రివర్యులు. బట్టి విక్రమార్క ని మర్యాదగాపూర్వం కలిసిన చంద్రుగొండ మండల మహిళా అధ్యక్షురాలు. బదుగు కృష్ణవేణి

కొత్తగూడెం ఆర్ సి మే 18 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో , తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు, పర్యటనలో భాగంగా,భట్టి విక్రమార్కని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చిన అశ్వారావుపేట నియోజక వర్గం,చంద్రుగొండ మండల మహిళా అధ్యక్షురాలు బడుగు క్రిష్ణ వేణి.ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజక వర్గ శాసన సభ్యులు కునంనేని సాంబశివరావుని, వైరా నియోజక వర్గ శాసన సభ్యులు రాందాస్ నాయక్.ని,మరియు ఇతర మండల మహిళా అధ్యక్షురాలను కలవటం జరిగింది. సర్బన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. చంద్రుగొండ మండలంలో. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో భాగంగా. ఇందిరమ్మ ఇల్లు. పేద ప్రజలకు అండగా నిలిచాయని. ఎలాంటి అవకతవకలు. జరగకుండా. నిజమైన పేద లబ్ధిదారులకు. చేరువయ్య విధంగా చర్యలు తీసుకోవాలని. పేద ప్రజల పక్షాన మీరు నిలబడి పరిచేయాలని. మహిళా అధ్యక్షురాలు సూచనలు. జారీచేసిన. మన ప్రజా ప్రభుత్వం ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క. మీరు ఇచ్చిన సూచన మేరకు. పనిచేస్తామని. వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో. కిసాన్ సెల్ మహిళా అధ్యక్షురాలు. చంద్రకళ. బడుగు కృష్ణవేణి. తదితరులు పాల్గొన్నారు.



# బావిలో శవమై తేలిన మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,18 (తెలంగాణ పత్రిక):మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి బావిలో శవమై తేలిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ బి అశోక్ కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన రామగిరి నవీన్ (36) గత 12 సంవత్సరాల క్రితం మతిస్థిమితం కోల్పోయి..ఎలాంటి పని చేయకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడని, ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంట్లో ఎవరికీ చెప్పకుండానే బయటికి వెళ్లి..ఇంటికి తిరిగి రాకపోవడంతో తండ్రి వెతుకుతున్న క్రమంలో ఆదివారం ఉదయం 6 గంటలకు మొగుళ్లపల్లి-ముల్కలపల్లి గ్రామాల మధ్యన గల సమ్మక్క-సారలమ్మ దేవస్థానంనందు మొగుళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నల్లాల బావిలో పడి చనిపోయినట్లు గుర్తించారని, మృతుడు మతిస్థిమితం కోల్పోయి, తనకు జీవితంపై విరక్తి చెంది బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడని, కానీ ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని తండ్రి రామగిరి సర్వేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి అశోక్ తెలిపారు.

# జూలూరుపాడు లో,సురక్ష హాస్పిటల్ మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం...





- ధన్యవాదాలు తెలిపిన. సాయి ఎక్సెలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్. కె.పి

కొత్తగూడెం ఆర్ సి మే 18 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జూలూరుపాడు మండల కేంద్రం ,లో సాయి ఎక్సెంట్ స్కూల్ ఆధ్వర్యంలో ఖమ్మం సురక్ష హాస్పిటల్ వారు మెగా హెల్త్ క్యాంప్ ద్వారా 450 మంది పేద కుటుంబాల అనారోగ్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆర్థో డాక్టర్ తక్కలపల్లి వరుణ్ కన్సల్టెంట్స్ ఫిజీషియన్ డాక్టర్ రుద్ర గౌతమ్ రమేష్ మాట్లాడుతూ, ఆరోగ్యం వంతులుగా జీవించాలి అనే లక్ష్యంతో ఖమ్మం సురక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామీణ పేద అనారోగ్యాలకు వైద్య సేవలు అందించే లక్ష్యంగా, తమ కృషి నిరంతరం కొనసాగుతుందని వారు తెలిపారు,ఆరోగ్య సేవలను ప్రజలు అందుకొని ఆరోగ్యవంతులుగా జీవించాలని వారు పేర్కొన్నారు, ఈ హెల్త్ క్యాంప్ లో ఎమ్మెస్ డాక్టర్ అనిల్ కుమార్,ఈ ఎన్ టి ,డాక్టర్ ఎల్ అప్పి రెడ్డి,డాక్టర్ భరత్ కుమార్ సాయి ఎక్సెంట్ స్కూల్ కరస్పాండెంట్,అరే బోయిన హుస్సేన్, సాయి ఎక్సెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ కె,పి ,ఆర్ఎంపి ప్రవల్లిక, సిహెచ్ గోపికృష్ణ, సాయి ఎక్సలెంట్ స్కూల్ డైరెక్టర్ శివ కుమారి, ఉపాధ్యాయులు నవీన, నవ్య, ప్రశాంతి, నాగరాజు ,సత్యవతి, శాంతమ్మ ,పావని ,ఏ సరిత ,కళ్యాణి,మాజీ జడ్పిటిసి సభ్యులు దొండపాటి రమేష్, సిపిఐ మండల కార్యదర్శి,గుండె పిన్ని, వెంకటేశ్వర్లు, ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు, ఎస్.కె చాంద్ పాషా, జిల్లా రైతు సంఘం నాయకులు ఎల్లంకి మధు , సురక్ష హాస్పిటల్ మేనేజర్ సైదులు,పి ఆర్ ఓ సునీల్ సిబ్బంది, ఉమా, రేష్మ,మాధురి, తేజ,సందీప్,ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

# హమాలి కాలనీ గ్రామపంచాయతీలో తూతు మంత్రంగా ఇంకుడు గుంతలు..

- అవస్థలు పడుతున్న గ్రామ ప్రజలు.
- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పైపైన గుంటలు తీసి రాళ్లు వేసిన వైనం.
- చోద్యం చూస్తున్న. గ్రామ సెక్రెటరీ. మరియు సిబ్బంది.

కొత్తగూడెం ఆర్ సి మే 18(తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పెల్లి మండల కేంద్రంలోని. అమాలి కాలనీ గ్రామపంచాయతీలోని ఇంకుడు గుంతల పేరుతో. తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు. దానివలన మురికి కాలువ నీళ్ళు ఇంకక మురుగునీరు నిల్వ ఉండి రోడ్లపై పారుతూ దుర్వాసన కొడుతున్న వైనం.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన ఇంకుడు గుంతలు పైపైన మెరుగులు దిద్ది పై పైన గుంటలు తీసి ఇంకుడు గుంతలో రాళ్లు కానీ ఇసుక గాని పరిమాణంలో వెయ్యక నాసిరకంగా ప్రభుత్వ సొమ్ముని వృధా చేస్తున్న పంచాయతీ అధికారులు.ఒక్కసారి ఇంకుడు గుంతలు పరిశీలిస్తే బట్టబయలు కానున్న వైనం. జిల్లా అధికారులు స్పందించి ఇంకుడు గుంతలను పరిశీలించి ప్రమాణాలను అనుసరించి పరిమితిలోపు నిబంధనల



ప్రకారం చేయాలని కోరుతున్న గ్రామప్రజలు లేని పక్షంలో . జిల్లా అధికారులకు కంప్లీట్ చేస్తామని. ఈ ఇంకుడు గుంతలమైన విచారణ చేపట్టి. ఈ దుర్వాసన నుంచి కాపాడాలని. ప్రజల కోరుకుంటున్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర...





- పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.

కొత్తగూడెం ఆర్ సి మే 18 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.చుంచుపల్లి మండలంలోని చుంచుపల్లి తండాలో ప్రతి రెండేళ్లకోసారి జరిగే పెద్దమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా జరిగింది. పూజారులు ఉదయం ఆలయం వద్ద హెూమం నిర్వహించి, అనంతరం అమ్మవారి కల్యాణం జరిపించారు. ఈ జాతరలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పెద్దమ్మతల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపిన ఆయన గ్రామం సుభిక్షంగా ఉండాలని అందరు కలిసి గ్రామ దేవతను పూజించడం అభినందనీయమన్నారు.ఈకార్యక్రమము నిర్వాహక కమిటీ సభ్యులు కిషన్,హేమ,శివ ,హరి మరియు గురిజాల .కోటి పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

కొడిమ్యాల, తెలంగాణ పత్రిక, మే 18. కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 2002-2003 పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను తలుచుకున్నారు . అనంతరం వారి జ్ఞాపకాలను పంచుకున్నారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# గోపురం నిర్మాణానికి రూ.లక్ష విరాళం

నంగునూరు, మే 18 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్మించే శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ గోపురం నిర్మాణానికి పారిశ్రామిక వేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి రూ.1,00,000 (లక్ష రూపాయలు) విరాళం అందించారు. ఆదివారం జరిగిన రెడ్డి సంఘం సమావేశంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ మహంకాళి దేవాలయం గోపురం నిర్మాణానికి తన వంతుగా రూ.లక్ష విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. లక్ష రూపాయలు విరాళం అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డిని రెడ్డి సంఘం సభ్యులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు నంగునూరులోని నల్ల పోచమ్మ, మహంకాళి అమ్మవారి దేవాలయం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ గోధుమ కుంట మల్లారెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు పందిళ్ళ రాంరెడ్డి, వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి, పప్పు రాజి రెడ్డి, వల్లపు రెడ్డి సంతోష్ రెడ్డి, రజినీకర్ రెడ్డి, చౌడుచర్ల వెంకట్రామ్ రెడ్డి, ఎం.మోహన్ రెడ్డి, చంద్రా రెడ్డి, భూపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మడప బాల్ రెడ్డి, వెంకయ్య గారి ధర్మా రెడ్డి, వి.రామచంద్రా రెడ్డి, కిషన్ రెడ్డి, దుర్గారెడ్డి, రాజి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి వాము దగ్గదం



మఠంపల్లి, మే18(తెలంగాణ పత్రిక ) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామంలో గడ్డి వాము దగ్ధం యిన సంఘటన ఆదివారం చోటుచేకుంది. ఇందుకు సంభందించి గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దేవరకొండ నెంబర్ గాలిబ్ తన ఖాళీ స్థలంలో సుమారు 600 కట్టల గడ్డిని నిల్వ చేయడం జరిగింది. ఎవరో గిట్టని వ్యక్తులు మాధ్యాహ్నం సమయంలో గడ్డికి నిప్పు పెట్టనట్లు వారు తెలిపారు. పేద రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## హైకోర్టు జడ్జిని కలిసిన కలెక్టర్





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 18 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పి. శ్రీసుధాను రంగనాయక సాగర్ అతిధి గృహంలో జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. శనివారం సరస్వతి నది పుష్కరాలకు కాళేశ్వరం వెళ్ళిన న్యాయమూర్తి ముగించుకుని తిరుగు ప్రయాణంలో కాళేశ్వరం నుండి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో మధ్యాహ్న భోజనం చేసి విశ్రాంతి కొరకు రంగనాయక సాగర్ అతిధి గృహంకి విచ్చేశారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లాలో న్యాయ విషయాల గూర్చి కాసేపు ముచ్చటించారు. జిల్లాకు విచ్చేసిన జడ్జిని శాలువాతో సన్మానించి చేర్యాల పెయింటింగ్ బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి, ఆర్డీవో సదానందం, ఏసిపి మధు, న్యాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంపు కార్యాలయ భవన నిర్మాణ పనులను వేగవంతం పూర్తి చేయాలి



సంగారెడ్డి మే 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి జిల్లా పాత కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మించబోయే జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆర్ %ట% బి శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్, రోడ్లు మరియు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. సుమారు రూ .2.5 కోట్ల వ్యయంతో భవనాన్ని నిర్మించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నిర్మించాలని అధికారులకు ఆదేశించారు. మంచి ఉష్కా నాణ్యమైన కంకరను తెచ్చి నాణ్యమైన ఇనుప సలాకులు నాణ్యమైన కలర్ పెయింటింగులు వేసి అనుగుణంగా నిర్మించాలని అధికారులకు సూచించారు. కట్టిన మంటే కట్టిన మన్నట్టుగా నెల రోజులకు పర్యలు వాస్తే ఊరుకునేది లేదని ఎట్టి పరిస్థితుల్లో ఏ ఉద్యోగస్తులైనా సస్పెండ్ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తా

**- బిజెపి మండల పార్టీ నూతన అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి**

వెల్దుర్తి, మే 18, (తెలంగాణ పత్రిక):మాసాయిపేట మండలంలో బిజెపి అభివృద్ధికి కృషి చేస్తానని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని బిజెపి నూతన మండల పార్టీ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి అన్నారు. మాసాయిపేట మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పార్టీ అభివృద్ధిపై ఈ సమావేశంలో చర్చించినట్లు వారు తెలిపారు. గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేసే విధంగా కార్యకర్తలు పని చేయాలని దిశా నిర్దేశం చేశారు

# జూన్ 14 న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, పాటిల్ వసంత్.**



కొత్తగూడెం ఆర్ సి మే 18 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జాతీయ లోక్ అదాలత్ పై పోలీసు అధికారులు, ఇన్సూరెన్స్ ప్రతినిధులతో సమీక్ష సమావేశంజూన్ 14 వ తారీఖున జరగనున్న జాతీయ లోక్అదాలత్ ను విజయవంతం చేయాలని శనివారం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాలు లో పోలీస్ అధికారులతో, ఇన్సూరెన్స్ కంపెని న్యాయవాదుల తో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ అన్నారు. రాజీకాదగిన పెండింగ్ క్రిమినల్ కేసులు మరియు ఇ -పిటి కేసుల వివరాలను ఠాణాల వారిగ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సారి జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించడం ద్వారా జిల్లాను ఉన్నత స్థానంలో తీసుకురావడం కోసం పోలీస్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాదితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతు లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు మరియు బ్యాంకు కేసులు, టెలిఫోన్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. సాయి శ్రీ,స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, భార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు పీపీ పీవీడీ లక్ష్మి, ఏ పీపీ లు, పోలీస్ అధికారులు సి. ఐ. డి సి ఆర్. బి, టూ టౌన్ ఎస్ హెచ్ ఓ. టి. రమేష్ కుమార్ జూలూరుపాడు ఎస్ హెచ్ ఓ. ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్,సీనియర్ న్యాయవాదులు గాదె రామచంద్ర రెడ్డి, ఎస్వి రామారావు,అంబటి రమేష్,వేముల మధుకర్, కోర్ట్ కానిస్టేబుల్స్, లెజెండ్ ఆఫీసర్లు అబ్దుల్ ఘని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# “ ఆపరేషన్ సిందూర్ విజయవంతం...

**- తిరంగా యాత్రకు బీజేపీ సంపూర్ణ మద్దతు”**
**- బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే:-18 బీజేపీ జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భద్రత కు అంకితమైన మన భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం పట్ల నేను గర్వాంగా గౌవరంగా భావిస్తున్నాను. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శక్తి వంతమైన నాయకత్వం లో భారత్ తమ ప్రజల రక్షణ కోసం ఎటువంటి ఆపయాన్ని కూడ భరించదని అవసరమైతే సమర్తవంతగా ప్రతి స్పందించగలదని మరోసారి ప్రంపంచనికి చాటి చెప్పింది ఈ విజయనికి కారకులైన ప్రతి జవాన్ కు వారి కుటుంబాలకు ఇందూరు ప్రజల తరుపున కృతజ్ఞతలు బీజేపీ పార్టీ గా మేము దేశ భద్రతను అత్యునత ప్రాధాన్యత గా తీసుకుంటాందేశ శత్రువులకు గట్టి బుద్ధి చెప్పిన ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా పూర్తికావడం భారతదేశానికి గర్వకారణమని, ఈ నేపథ్యంలో జాతీయ గౌరవాన్ని స్మరించుకునేలా (19 మే 2025) ఇందూరు పట్టణంలో “సిటిజెన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ” ఆధ్వర్యంలో నిర్వహించనున్న తిరంగా యాత్రకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి గారు వెల్లడించారు. “భారత సైన్యం చరిత్రలో మరో గర్వకారణమైన ఘట్టంగా నిలిచిన ఆపరేషన్ సిందూర్ దేశానికి గౌరవాన్ని తెచ్చింది. ఈ విజయం వెనుక ఉన్న సైనికుల ధైర్యం, దేశభక్తి పట్ల ప్రతి పౌరుడిలో గౌరవం కలగాల్సిన అవసరం ఉంది. మన యువతలో జాతీయతను ప్రేరేపించాలనే సంకల్పంతో ఈ తిరంగా యాత్రను బీజేపీ సంపూర్ణంగా సమర్థిస్తుంది.” పైల్గాం ఘటనలో ఉగ్రవాదులు భారతీయుల పై చేసిన దారుణ హత్యలు దేశం మర్చి పొదన్నారుఈ యాత్రలో జిల్లా వ్యాప్తంగా బీజేపీ నేతలు, బీజేవైఎం కార్యకర్తలు, మహిళా మోర్చా సభ్యులు, విద్యార్థి సంఘాలు, వివిధ సామాజిక సంఘాలు, జవాన్ల కుటుంబ సభ్యులు, మాజీ సైనికులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనలని విజ్ఞప్తి చేస్తూ ప్రతి భారతీయుడు ఈ యాత్ర లో పాల్గొనాలని కోరారు ఈ సమావేశం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మి నారాయణ,రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి, కార్పొరేటర్ ప్రమోద్, మాస్టర్ శంకర్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్,ఓం సింగ్,అంబదాస్ రావు, మల్లేష్ గుప్తా,అమంద్ విజయ్ కృష్ణ,బూపతి,కస్తూరి కృష్ణ,కిషన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 18 (తెలంగాణ పత్రిక(లారీ,ఓవర్ లారీలను పంపడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు.ఆదివారం పోచంపల్లి మండలంలో కలెక్టర్ పర్యటించి జూలూరు పి.ఏ.సి.ఎస్ కొనుగోలు కేంద్రాన్ని, పోచంపల్లి మండల కేంద్రంలోని పి. ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, శివారెడ్డి గూడెం లోని పి ఏ సి ఎస్ , ఐ.కె.పి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, దంతూరు గ్రామంలోని పి.ఏ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు సరిపడ ఉన్నాయా,తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.రైతులు పంచించిన ధాన్యాన్ని ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాల్లో ఉంటానికి వీలులేదని వెంటనే తరలించాలని కలెక్టర్ అధికారుల ఆదేశించారు.లారీల కొరత లేకుండా సంబంధిత యాజమానులతో మాట్లాడి తక్షణమే కొనుగోలు కేంద్రాలకు లారీలు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు.అదేవిధంగా రైతుల ధాన్యం తడిసిపోకుండా ముందస్తుగా టార్పాలిన్స్ ఏర్పాటు చేయాలన్నారు.ప్యాడి క్లీనర్ ల తో ధాన్యాన్ని శుభ్రపరిచి నాణ్యత గల ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు.రైతు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించాలని,సదరు రైతు వివరాలతో రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు.కొనుగోలు కేంద్రాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా రైతులను కూడా అప్రమత్తం చేయాలన్నారు.ధాన్యం కొనుగోల ప్రక్రియ వేగవంతంగా ఉండాలని సూచించారు.కలెక్టర్ వెంట అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

# పండగలా పాఠశాలల పునఃప్రారంభం...

- జూన్ 6వ తేదీ నుంచి బడిబాట
- మార్గదర్శకాలు విడుదల....

నంగునూరు, మే 18 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల కోసం జూన్ 6వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఆచార్య జయశంకర్ బడిబాట నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నరసింహారెడ్డి కార్యక్రమ షెడ్యూల్ ప్రకటించారు. దీనితోపాటు బడిబాట మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ నెల 31వ తేదీ నాటికి పాఠశాలల మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యా సంవత్సరం పునఃప్రారంభం అయ్యే జూన్ 12వ తేదీన పాఠశాలలను అలంకరించాలని సూచించారు. పండగ వాతావరణంలో తల్లిదండ్రులకు, గ్రామస్థులకు స్వాగతం పలకాలని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ తల్లిదండ్రులు ఉపాధ్యాయ సమావేశం (పీటీఎం) నిర్వహించాలని ఆదేశించారు.రోజు వారిగా చేపట్టాల్సిన కార్యక్రమాలుజూన్ 6న: స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ పెద్ద ఎత్తున గ్రామసభ నిర్వహించాలి.లి

7న: ఉపాధ్యాయులు ప్రతి ఇంటిని సందర్శించి బడీడు పిల్లలను గుర్తించాలి.


8, 9, 10 తేదీల్లో: కరపత్రాలతో ఇంటింటి ప్రచారం, అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన చేపట్టాలి. మధ్యలో బడి మాని వేసిన పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలి. ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించాలి. వారిని అందుబాటులో ఉన్న భవిత కేంద్రాల్లో చేర్పించాలి.

11న: జూన్ 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష.

12న: అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజా ప్రతినిధులతో ప్రారంభించాలి. అదే రోజు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందించాలి.

13న: ప్రజాప్రతినిధులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్థులను ఆహ్వానించి వారి సమక్షంలో సామూహిక అక్షరాభ్యాసం, బాల సభ నిర్వహించాలి.

16న: ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ(ఎఫ్ఎల్ఎన్), లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్(లిప్) దినోత్సవం జరపాలి. అన్ని తరగతి గదుల్లో సబ్జెక్టుల వారీగా అభ్యసన సామర్థ్యాలకు




సంబంధించిన పోస్టర్లను ప్రదర్శించాలి. పిల్లలు రూపొందించిన వివిధ ఛార్టులతో గదులను అలంకరించాలి. చదవడం, గణిత సంబంధిత అంశాలపై ఎఫ్ఎల్ఎన్ క్విజ్ పోటీలు నిర్వహించాలి.

17న: సమీకృత విద్య, బాలిక విద్యా దినోత్సవం నిర్వహించాలి. బాలికా వివాహాలు, చిన్నారులపై వేధింపులకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించాలి.

18న: తల్లిదండ్రులను, గ్రామస్థులను ఆహ్వానించి తరగతి గదుల డిజిటలీకరణ, ఇతర ఆధునిక సౌకర్యాలను చూపించాలి. మొక్కల పెంపకం ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించాలి. 19న: బడిబాట ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించాలి.

## చిన్నారులను ఆశీర్వదించిన వీరంశెట్టి సీతారాములు



తెలంగాణ పత్రిక:ఖమ్మం/ స్టాపర్ వైరా మే 18వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో ఆదివారం జరిగిన గాజులు మహేష్ రాణి దంపతుల కుమారుల పంచ కట్టు వేడుక కార్యక్రమంలో పాల్గొన్న వైరా టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీరంశెట్టి పాల్గొని సీతారాములు చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల జాకోబ్, దురిశెట్టి నరసింహారావు, బుడికి వెంకన్న ,మోర్ శ్రీకాంత్ ,నరేష్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తా



**- బిజెపి మండల పార్టీ నూతన అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి**

వెల్దుర్తి, మే 18, (తెలంగాణ పత్రిక):మాసాయిపేట మండలంలో బిజెపి అభివృద్ధికి కృషి చేస్తానని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని బిజెపి నూతన మండల పార్టీ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి అన్నారు. మాసాయిపేట మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పార్టీ అభివృద్ధిపై ఈ సమావేశంలో చర్చించినట్లు వారు తెలిపారు. గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేసే విధంగా కార్యకర్తలు పని చేయాలని దిశా నిర్దేశం చేశారు

## కలెక్టర్ క్యాంపు కార్యాలయ భవన నిర్మాణ పనులను వేగవంతం పూర్తి చేయాలి



సంగారెడ్డి మే 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి జిల్లా పాత కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మించబోయే జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆర్ %డ% బి శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్, రోడ్లు మరియు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. సుమారు రూ .2.5 కోట్ల వ్యయంతో భవనాన్ని నిర్మించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నిర్మించాలని అధికారులకు ఆదేశించారు. మంచి ఉష్మా నాణ్యమైన కంకరను తెచ్చి నాణ్యమైన ఇనుప సలాకులు నాణ్యమైన కలర్ పెయింటింగులు వేసి అనుగుణంగా నిర్మించాలని అధికారులకు సూచించారు. కట్టిన మంటే కట్టిన మన్నట్లుగా నెల రోజులకు పర్యలు వాస్తే ఊరుకునేది లేదని ఎట్టి పరిస్థితుల్లో ఏ ఉద్యోగస్తులైనా సస్పెండ్ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## సుధాకర్ నాయుడిని పరామర్శించిన జూపల్లి అరుణ్



వనపర్తి జిల్లా,మే18 చిన్నంబావి మండల తెలంగాణ పత్రిక: చిన్నంబావి మండలం గూడెం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుధాకర్ తండ్రి మరియు తల్లి ని కోల్పోవడం జరిగింది విషయం తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్ గూడెం గ్రామం వెళ్లి సుధాకర్ ని అతని కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,మండల సీనియర్ నాయకులు బీచుపల్లి యాదవ్,వడ్డేమాన్ బిచ్చన్న,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సురేష్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదు

**-బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్**



పెద్దపల్లి, ప్రతినిధి మే 18 ( తెలంగాణ పత్రిక )పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం,రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి గళమెత్తారు. రైతుల పక్షాన నిలబడి స్థానిక ఎమ్మెల్యేను,అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించిన ఆయనపై కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను బీజేపీ నాయకులు,రైతులు తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు ఆదివారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని,కొనుగోలు చేసిన ధాన్యానికి గ్రేడింగ్ నిర్ణయించడంలో జాప్యం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల తరపున సమస్యలను బీజేపీ నాయకుడు సురేష్ రెడ్డి ప్రస్తావిస్తే,వాటికి సరైన సమాధానం చెప్పకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడటంసరికాదన్నారు.ఎమ్మెల్యే,ప్రభుత్వ అధికారులు ప్రజలకు,రైతులకు జవాబుదారీగా ఉండాలని శ్రీనివాస్ హితవు పలికారు.తమ తప్పులను సరిదిద్దుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలపై ప్రశ్నిస్తే,వాటికి ప్రతివిమర్శ చేయాలి లేదా సమస్యలను పరిష్కరించాలి తప్ప అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.అలా చేయని పక్షంలో సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.సురేష్ రెడ్డి ఒక రైతుగా,ప్రజా సేవకుడిగా నిత్యం ప్రజల్లో ఉంటారని,ఆయన రాజకీయ ఎదుగుదలను జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని శ్రీనివాస్ మండిపడ్డారు. అసత్య ఆరోపణలు,వ్యక్తిగత దూషణలను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ తీరుపై రైతుల ఆగ్రహంఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలులో జాప్యం,గ్రేడింగ్ లో జరుగుతున్న అవకతవకల గురించి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని రైతులు ఆసరి ఎర్రయ్య,గజే భాస్కర్ రెడ్డితెలిపారు.తమ గోడును ఆలకించిన సురేష్ రెడ్డి ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా,పత్రికల ద్వారా వెలుగులోకి తెచ్చారని వారు గుర్తు చేశారు.అయితే, రైతుల పక్షాన నిలబడిన సురేష్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు,వ్యక్తిగత దూషనలు చేయడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ ధోరణి మార్చుకోవాలని కాంగ్రెస్ నాయకులకు రైతులు సూచించారు.ఈ సమావేశంలో తీగల అశోక్ గౌడ్, కాల్వల శ్రీనివాస్ రెడ్డి,కొల్లూరి సంతోష్,బొడ్డుపల్లి కుమార్ ,బొడ్డుపల్లి సంపత్, గాజా భాస్కర్ రెడ్డి, ఎర్రయ్య, యాతం అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా చర్యలు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ జిల్లా మే 18 (తెలంగాణ పత్రిక) కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం వరంగల్ జిల్లాచెన్నారావుపేట మండలం కేంద్రంలోని చెన్నారావుపేట, ముగ్దు%శి%పురం, పాపయ్యపేట ధాన్యం కొనుగోలు కేంద్రాలను, జల్లి గ్రామ రైస్ మిల్ ను, నెక్కొండ మండల ధాన్యం కొనుగోలు కేంద్ర, సంగె%శి% మండలంలోని తీగరాజుపల్లి, కాపుల కనపర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రైతుల నుంచి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా! ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా? అని ఆరా తీశారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లులకు పంపించాలని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువ లను వెంటనే ఖాళీ చేసే ప్రయత్నం చేయాలన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకూడదని, ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి తూకం చేయించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే నిర్దేశిత మిల్లులకు తరలించాలని, లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లుల వద్ద సకాలంలో అన్‌లోడింగ్ చేసుకునేలా పర్యవేక్షించాలన్నారు. తగినంత టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా చేపట్టవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను సూచించారు.ఈ సందర్భంగా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామ రైస్ మిల్ ను తనిఖీ చేసిన కలెక్టర్ మిల్లులోని రికార్డులు, ధాన్యం మైచర్ యంత్రాలు, బియ్యాన్ని పరిశీలించారు. రోజుకు వచ్చే ధాన్యం వివరాలు, మిల్లు కెపాసిటీ అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంల్లో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ చిరుతల రామాయణ నాటక కళా ప్రదర్శన

**- శ్రీలక్ష్మీనరసింహ కళామండలి, నల్లగొండ**

కొడిమ్యాల మే 18. తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ కళామండలి,నల్లగొండ.శ్రీశ్రీశ్రీ చిరుతల రామాయణ నాటక కళా ప్రదర్శన.తేది 16-05-2025 శుక్రవారం నుండి.తేది 18-05-2025 ఆదివారం వరకు 3 రోజులు నాటక కళా ప్రదర్శన జరుపబడును.సమయం: ప్రతిరోజు రాత్రి 08-30 నుండి 12-30 వరకు. స్థలము: శ్రీహనుమాన్ టెంపుల్ దగ్గర, గ్రా॥ నల్లగొండ, మం॥ కొడిమ్యాల జి॥ జగిత్యాల.కార్యక్రమ వివరములు.తేది: 16-05-2025 శుక్రవారం రోజున శ్రీ సీతారాముల కళ్యాణం.తేది: 17-05-2025 శనివారం రోజున వాలి సుగ్రీవ యుద్ధం. అశోక వనంలో సీతాదేవి దర్శనం.తేది: 18-05-2025 ఆదివారం రోజున రామ-రావణ యుద్ధం, శ్రీరాముల పట్టాభిషేకం.తేది: 19-05-2025 సోమవారం రోజున ఉ॥గం॥ 7-00 నుండి శ్రీ సీతారాములవారి పట్టాభిషేకం, ఓడిబియ్యం.కార్యక్రమానంతరం: అన్నప్రసాద వితరణ కార్యక్రమము కలదు.సభాధ్యక్షులు. శ్రీ పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, శ్రీలక్ష్మీ నరసింహ కళా మండలి అధ్యక్షులు.ముఖ్య అతిథులు.శ్రీ మేడిపల్లి సత్యం గారు, శాసన సభ్యులు చొప్పదండి.ఆత్మీయ అతిథులు.శ్రీ బండి సంజయ్ కుమార్, కేంద్ర హోంశాఖ సహాయమంత్రివర్యులు.శ్రీ ఎల్. రమణ, ఎం.ఎల్.సి. విశిష్ట అతిథులు: శ్రీ మేనేని స్వర్ణలత రాజనర్సింగారావు, %జు% వీ%్యా%, పి.ఎ.సి.ఎస్. చైర్మన్ కొడిమ్యాల.శ్రీ పునుగోటి ప్రశాంతి కృష్ణారావు, మాజీ జడ్.పి.టి.సి.కొడిమ్యాల.శ్రీ బండ రవీందర్ రెడ్డి, పి.ఎ.సి.ఎస్. చైర్మన్ పూడూరు.శ్రీ గడ్డం జీవన్ రెడ్డి, ఏ.ఎం.సి. వైస్ చైర్మన్.శ్రీ సావనపల్లి రమేశ్, పి ఏ సి ఎస్. వైస్ చైర్మన్, పూడూరు.శ్రీ నీలం రవి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,మల్యాల.శ్రీ ఎస్. సందీప్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,కొడమ్యాల.శ్రీ పిల్లి మల్లేశం యాదవ్, తాజా మాజీ సర్పంచ్ నల్లగొండ శ్రీ చీకట్ల సింధూ మహేందర్, తాజా మాజీ ఎం.పి.టి.సి. తిప్పాయపల్లి, నల్లగొండ.శ్రీ బోల్ల కొమురయ్య, తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు.శ్రీ తాళ్లపల్లి సంపత్, తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.శ్రీ యెల్ల పోశెట్టి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుల కన్వీనర్.శ్రీ నాయిని సత్యనారాయణరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక, జిల్లా అధ్యక్షులు.శ్రీ ఎర్ర దేవరాజు,మహాభారత రంగస్థల కళాకారుల సంఘం, జిల్లా అధ్యక్షులు.శ్రీ ఆడెపు ద్వితీయ చందు, తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు.శ్రీ సుదగోని రాజమల్లు గౌడ్, మహాభారత కళాకారుల సంఘం, జిల్లా ఉపాధ్యక్షులు.గౌ శ్రీ ఏలేటి కమలాకర్ రెడ్డి, సామాజిక సేవకులు.శ్రీ తూడి లచ్చన్న,సామాజిక సేవకులు.డైరెక్టర్.గురువు :బొద్దు రాములు,తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. కో-డైరెక్టర్.సావనపల్లి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక,రాష్ట్రఉపాధ్యక్షులు.సభ నిర్వహణ ఏరెడ్డి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్, రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల సంఘం.మహిళా సంఘాలు, అన్ని కుల సంఘాలు, ఉద్యోగులు విరాళాలు ఇచ్చిన దాతలు మరియు గ్రామ ప్రజల సహకారంతో...కావున మరుగున పడిపోతున్న జానపద, నాటక, యక్షగాన కళారూపాలను వెలికితీయాలనే సత్సంకల్పంతో ఇట్టి ప్రదర్శనను గావించుచున్నాము. దాతల సహాయ, సహకారంతో జరుగును.కావున ప్రజలు ప్రజాప్రతినిధులు,కవులు, కళాకారులు కళాభిమానులందరూ పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయగలరని కోరుచున్నాము.అన్నవితరణ దాతలు:పెరుమాండ్ల రామస్వామి-దేవమ్మ కుమారులు. పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, విద్యాసాగర్ గౌడ్.ప్రచురణ కర్తలు :పెరుమాండ్ల విద్యాసాగర్ గౌడ్ ఆహ్వానించువారు:శ్రీ లక్ష్మీనరసింహ కళామండలి,నల్లగొండ,మం:కొడిమ్యాల,జి.జగిత్యాల మరియు నల్లగొండ.గ్రామ.ప్రజలు.9949744313,9948131321, 7989946545.





# పల్లె ప్రజల మనసు పెద్దది...

**- అమ్మవారి దీవెన అందరికీ ఉండాలి**

**- కోదండరావుపల్లి, ఇబ్రహీంపూర్ గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 18 (తెలంగాణ పత్రిక): జిల్లాలోని నారాయణరావుపేట మండలం కోదండరావుపల్లి గ్రామంలో జరిగిన శ్రీ పోచమ్మ దేవాలయ ఉత్సవంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆదివారం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదండరావు పల్లి చిన్నది అయినా.. అభివృద్ధిలో మిన్న అని, పల్లె ప్రజల మనసు పెద్దదని హరీష్ రావు అన్నారు. కాళేశ్వరం జలాలతో ఎండ కాలం కూడా చెరువుల్లో కాలువల్లో జల కళ ఉందన్నారు. పదేళ్లలో ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేసామని అ అమ్మవారి దీవెనతో అన్నింటా దిగ్విజయం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ వార్షికోత్సవం సందర్భంగా రూ. 50 వేలు విరాళంగా ఇచ్చారు. ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు హరీష్ రావు గారిని సత్కరించారు. ఇబ్రహీంపూర్ గ్రామాన్ని... దేశంలోనే ఆదర్శంగా నిలిపాం.నారాయణరావుపేట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆదివారం పాల్గొని మాట్లాడారు. ఇబ్రహీంపూర్ గ్రామం దేశం లోనే ఆదర్శంగా గ్రామంగా నిలిచిందన్నారు.. ఎన్నో దేశ విదేశాల నుండి ఈ గ్రామ అభివృద్ధిని చూసి నేర్చుకున్నారని చెప్పారు. పెద్దమ్మ తల్లి అనుగ్రహం మన అందరిపై ఉండాలన్నారు. అమ్మవారి దయతో అన్నింటా శు భం జరగాలని కోరుకున్నారు.



# శ్రీ ఆత్మలింగేశ్వర ఆలయంలో మహాకుంభాభిషేక మహోత్సవ పూజల్లో పాల్గొన్ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





కొత్తగూడెం ఆర్ సి మే 18 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాత పాల్వంచ చింతలచెరువు కట్ట వద్ద గల,శ్రీ ఆత్మలింగేశ్వర ఆలయంలో, ఈనెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరుగుతున్న శ్రీ ఆత్మ లింగేశ్వర స్వామి దేవాలయ,జీర్ణోధరణ పూర్వక ప్రతిష్ట మహాకుంభాభిషేక మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తుండటం జరుగుతున్నది. ఆదివారం దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి, దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆత్మలింగేశ్వర సేవా సమితి ఆలయ ధర్మకర్త,మచ్చా శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో జరుగుతున్న పూజా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఆత్మ లింగేశ్వర స్వామి ప్రతిష్ట మహాకుంభాభిషేక మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయం ప్రధాన అర్చకులు సర్వదేవభట్ల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో శుభకార్యాలకు హాజరైన కేటీఆర్





గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 18 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని పలు గ్రామాల శుభకార్యా వేడుకలకు మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు ముందుగా కోళ్లమద్ది లో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రతిష్ట వేడుకలకు హాజరయ్యారు ఆలయంలో కేటీఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు కేటీఆర్ కు ఆశీర్వచనం అందించారు అక్కడికి భారీగా చేరుకున్న యువకులు కేటీఆర్ తో సెల్ఫీలు దిగడానికి క్యూ కట్టారు కేటీఆర్ అందరితో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకుంటూ వారిని పలకరించారు అనంతరం కొత్తపల్లిలోని యువజన నాయకుడు వోన్నాల వెంకటేష్ సోదరుడిని వివాహం సందర్భంగా ఇంటికి వెళ్లి ఆశీర్వదించారు అక్కడి నుండి దమ్మన్నపేట బిఆర్ఎస్ నాయకులు ఆరుట్ల రాజిరెడ్డి కూతురు లింగన్నపేటలోని రంగా ఫంక్షన్ హాల్ లో వివాహం జరగగా వారిని వెళ్లి ఆశీర్వదించగా అక్కడినుండి జగదాంబ తండాలోని భూక్య శంకర్ కొడుకు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు అనంతరం మల్లారెడ్డిపేట మాజీ ఎంపీటీసీ కమటం రాజేందర్ కొడుకు వివాహం ఎల్లారెడ్డిపేటలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ జరగగా నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ శుభకార్యాలకు కేటీఆర్ తో పాటు మండల గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదం దురదృష్టకరం

## - తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్,

సత్తుపల్లి, మే 18 (తెలంగాణ పత్రిక)హైదరాబాద్ ఓల్డ్ సిటీ మీర్ చౌక్ లోని గుల్జార్ హౌస్ వద్ద జరిగిన అగ్నిప్రమాదం పై సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. ఈ ఘటన జరగటం ఎంతో దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. మంటల్లో చిక్కుకున్న కుటుంబాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. మరణించిన బాధిత కుటుంబాలకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్కరికి 5 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించడం జరిగిందని తెలిపారు.



# కరెంట్ షాక్ తగిలి రెండు ఎద్దుల మృతి

బోథ్, మే 18,తెలంగాణ పత్రిక బోథ్ మండల కేంద్రంలోని సాయి నగర్ కి చెందిన సిందెకర్ వంశీ కృష్ణ %ం%/0 సుభాష్, కూచులపూర్ శివారులో తన వ్యవసాయ క్షేత్రం లో తన ఆవులు మేత మేస్తుండగా దగ్గర లో ఉన్న ట్రాన్స్ఫర్ తొ విద్యుత్ షాక్ తగిలి రెండు ఎద్దులు మృతి చెందాయి వాటి విలువ దాదాపు లక్ష రూపాలు వరకు ఉన్నాయని, సంబంధిత విద్యుత్ అధికారులు నష్ట పరిహారం అందియ్యాలని బాధితుడు కోరుకుంటున్నాడు.



# మే 28న తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం

## - తెలంగాణ ఉద్యమకారులు భారీగా తరలి రావాలని పిలుపు

## - ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి

పెద్దపల్లి ప్రతినిధి మే 18 ( తెలంగాణ పత్రిక ) పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానికతెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ఈనెల28బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులకు ఘనంగా సన్మానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న ప్రతి తెలంగాణ ఉద్యమ నాయకులు నాయకురాలు భారీగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు దూదిళ్ళ శ్రీధర్ బాబుపెద్దపెల్లిఎమ్మెల్యేచింతకుంటవిజయరమణారావురావ ంగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ,ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ చెన్నూరుఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్



చీమ శ్రీనివాస్ తదితర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. జిల్లాలో ఉన్న ఉద్యమకారులు భారీగా తరలి వచ్చి తమ ఐక్యతను తెలియజేయమని కోరారు జూన్ 2న తెలంగాణ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు చెప్పాలని కోరారుఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి చర్లపల్లి సురేష్ గౌడ్ పలకల నరసింహా రెడ్డి,నూతి శంకర్ కందులఅశోక్ ,పబ్బ తిరుపతి గౌడ్ వేల్పుల కుమార్ బూరుగుపల్లి పుల్లారెడ్డి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

రాయికోడ్ మే 18 తెలంగాణ పత్రిక రాయికోడ్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రాయికోడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివరాజ్ తమ్ముడు వివాహానికి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రాహుల్ కిరణ్ మాజీ జెడ్పిటిసి సాయికుమార్ మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ ప్రధాన కార్యదర్శి శంకర్ యూత్ ప్రెసిడెంట్ అంజి బీసీ సెల్ అధ్యక్షులు అంజయ్య మాజీ దేవలయ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్ పటేల్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ పటేల్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు పార్టీ సీనియర్ నాయకులు వివిధ పార్టీ నాయకులు మండల నాయకులు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు



# పేకాట స్థావరంపై మందమర్రి పోలీసుల దాడి

మందమర్రి టౌన్ మే 18 (తెలంగాణ పత్రిక) పోలీసుల అదుపులో 04 గురు, మరియు 15,150/- రూపాయలు 04 సెల్ ఫోన్లు 04 ద్విచక్ర వాహనాలు స్వాదీనం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో మందమర్రి పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న మొత్తం ఏడుగురు వ్యక్తులలో నలుగురు వ్యక్తులని అదుపులోకి తీసుకోగా ముగ్గురు వ్యక్తులు అక్కడుండి పారిపోయారు. పట్టుకున్న నలుగురు వ్యక్తుల నుండి రూ.15,150/%-% రూపాయలు, 04 మొబైల్ ఫోన్స్ మరియు 04 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి, పక్కా సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఇట్టి ఆపరేషన్ లో మందమర్రి ఏఎస్ఐ మిలింద్ కుమార్, కానిస్టేబుళ్ళు గోపాల్,రాకేష్, విశ్వనాథ్, కృష్ణ, హోం గార్డ్ రవి లు పాల్గొన్నారు.



# బిబిపేట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం

కామారెడ్డి ,మే 18 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 25 సంవత్సరాలు (సిల్వర్ జూబ్లీ) పూర్తి చేసుకున్న వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షులకు అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ యాదగిరిగుట్ట నందు కల ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం నందు కామారెడ్డి జిల్లా బిబిపేట వాసవి క్లబ్ ప్రతినిధి భాశెట్టి నాగేశ్వర్ ను ఆదివారం సన్మానించారు, ఇట్టి కార్యక్రమంలో పూర్వాధ్యక్షులు తాటిపల్లి రమేష్ , దుద్దెల విశ్వప్రసాద్, ఎర్రం ప్రసాద్, భాశెట్టి వెంకటేశం, ఎర్రం ప్రసాద్, ఉప్పల మనోజ్, నీలా భైరయ్య, బచ్చు రామచంద్ర, మరియు అధ్యక్షుడు తోడుకునూరి నాగభూషణం, రెడ్డి శెట్టి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు



# పంచముఖిలో ఘనంగా అగ్ని ప్రతిష్ట

మందమర్రి టౌన్ మే 18 (తెలంగాణ పత్రిక)మిథిలా ప్రాంగణంలో వివిదేష్టి యజ్ఞాలుశ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో రామాయణ యాగం శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం అగ్ని ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో వేద పండితులు వైదికమైన పద్ధతిలో అగ్ని ఆవిర్భావ జరిపారు. ఈ సందర్భంగా దేవనాథ రామానుజ జీయర్ మాట్లాడుతూ.. యజ్ఞయాగాదులు లోక కల్యాణం కోసం జరిపే మహత్తర పుణ్య క్రతువులు అని కొనియాడారు. అయితే సాధారణ రీతిలో అగ్గి పుల్లలకు బదులు వైదికమైన అగ్నితో అగ్ని ప్రతిష్ట చేయడం జరుగుతుందని చెప్పారు. పూర్వ కాలమనే కాకుండా ప్రస్తుతం అడవుల్లో చెట్ల కొమ్మలు ఆకులు రాపిడితో అగ్ని పుట్టుకొస్తుందని ఆయన ప్రవచించారు. అగ్నిలో బాలాగ్ని, యువాగ్ని.. వృద్దాగ్ని అంటూ మూడు విధాలైన అగ్ని ఉంటుందని వివరించారు. అగ్ని ప్రతిష్ట అనంతరం మిథిలా స్టేడియంలో పాంచాహ్నిక, పంచకుండాత్మక వివిదేష్టి సహిత శ్రీ ఆంజనేయస్వామి హవనములు ప్రారంభించారు. రజతోత్సవాల్లో భాగంగా ఆదివారం.. నక్షత్ర దోష నివారణకు హవనం నిర్వహించడం జరిగింది. 27 నక్షత్రాలతో పాటు జ్యోతిష్య శాస్త్రం చెబుతున్న విధంగా అభిజిత్ నక్షత్ర పూజ సైతం నిర్వహించారు. మధ్యాహ్నం పూజా క్రతువు పూర్తయ్యాక.. యాగశాల వద్ద పూర్ణాహుతితో మమ అనిపించారు. ఆదివారం సాయంత్రం లక్ష తమలపాకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవనాథ రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో







ఆయా కార్యక్రమాలు జరగగా.. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్, యాజ్ఞికులు సముద్రాల శ్రీనివాస చార్యులు, గోవర్ధనగిరి అనంతచారీ, కుమారాచార్యులు, నవీన్ చార్యులు, పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయ స్థానాచార్యులు కృష్ణ చైతన్య చార్యులు, శ్రీకాంతా చార్యులు, నరసింహ చార్యులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.


# ముదిగొండ మండలంలో జరిగే పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 18): ఈరోజు ముదిగొండ మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు అందించిన రాష్ట్ర రెవెన్యూ %ఒ% గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మొదటగా కట్టకూరు గ్రామానికి చెందిన కొమ్ము ఉపేందర్ ద్వితీయ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు అందించారు ఆ తర్వాత ముదిగొండ గ్రామానికి చెందిన మందరపు లక్ష్మీ నర్సయ్య (పానకాలయ్య ) మనవడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు అందించారు ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల %లూ=% క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ దేవరపల్లి అనంతరెడ్డి నాగార్జున రెడ్డి, వాకదాని కన్నయ్య, పసుపులేటి వెంకట్, సంజీవ రెడ్డి , బ్రహ్మ రెడ్డీ, మందరపు బాబు, వాకా వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి,మీగడ శ్రీను, రామ్ ప్రసాద్, లడ్డా, సయ్యద్ రఫీ,బట్టు బసవరాజు,ఉదయ్ రాజ్, రంగారావు, కట్టకూరు సర్పంచ్, ఉపేందర్, అశోక్, కృష్ణ , అయిఫ్,మహ్మద్ తదితరులు పాల్గొన్నారు





# విగ్రహ ప్రతిష్టకు ముస్తాబైన ఆలయం...



- 22న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని స్వామివారి కళ్యాణం...
- ఈనెల 23న విగ్రహ ప్రతిష్ట...
- కోటి 50లక్షల రూపాయలతో అన్ని

హంగులతో ఆలయ నిర్మాణం...
- మరో కొండగట్టుగా దిన దిన అభివృద్ధి చెందుతున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం...
- శ్రీగురూజీ ఉమేష్ స్వామీజీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు..

చిగురుమామిడి,మే18 (తెలంగాణ పత్రిక):కోరిన కోరికలు తీరుస్తూ భక్తుల కొంగుబంగారంగా వెలుగొందుతున్నటువంటి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం ఆలయ ప్రతిష్టకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీ శ్రీ శ్రీ గురుజీ హుమేష్ స్వామీజీ తెలిపారు.ఆదివారం గురూజీ ఉమేష్ స్వామి మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా చాలా అరుదైన నాగసర్ప పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఈనెల 23న ప్రతిష్ఠించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.దాదాపు కోటి 50లక్షల రూపాయలతో రాతి శిలలతో అన్ని హంగులతో భక్తులు మెచ్చే విధంగా అందంగా నిర్మించారు.2015వ సంవత్సరంలో చిగురుమామిడి,సుందరగిరి గ్రామాల శివారు మధ్యలో గల పాంబండపై ఈ పంచముఖ ఆంజనేయస్వామి స్వయంభుగా వెలిసినట్లు చెప్పారు.10సంవత్సరాల కాలంలో లక్షలాది మంది భక్తుల నమ్మకాన్ని నిలబెడుతూ మరో కొండగట్టుల దినదిన అభివృద్ధి చెందుతుందని స్వామీజీ వివరించారు.ఈనెల 20న ఉత్సవమూర్తుల గ్రామ ఊరేగింపు,21న గోపూజ, పుణ్య వాచనము,దీక్ష స్వీకరణ, అగ్ని ప్రతిష్ట, హెూమాలు,సాయంత్రం జలదివాసం,22న గురువారం



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆలయం వద్ద 11గంటలకు శ్రీ సువర్చల సహిత ఆంజనేయస్వామి కళ్యాణ మహెూత్సవం ఉంటుందని తెలిపారు. ఈనెల 23న శుక్రవారం ఉదయం యాగశాలలో నిత్య ఆరాధనలు మహా పూర్ణహుతి, ఆలయ ప్రతిష్ట లో విగ్రహ ప్రతిష్ట, శ్రీ సీతారామచంద్రస్వామి శాంతి కళ్యాణ మహెూత్సవంను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఆలయంలో మరికొన్ని దేవుళ్ళ విగ్రహాలను ప్రతిష్టిచ్చేందుకు ఏర్పాటు చేశామని తెలిపారు.స్వామి వారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.ప్రతిరోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.ప్రతినెల ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి షష్టిలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని స్వామి వారు గుర్తు చేశారు.ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనుకునే భక్తులు ధన రూపేనా,వస్తు రూపేనా అందజేసి ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.

## చెక్కు పంపిణీ చేసిన శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి, మే18(తెలంగాణ పత్రిక):దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన పెద్దపులి రామకృష్ణ కు రూపాయలు 50000/- విలువైన చెక్కును ఆదివారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతో ఉపయోగం అన్నారు. ఈ కార్యక్రమంలో కూడవెల్లి రామలింగేశ్వర దేవస్థానం చైర్మన్ ఉషయ్యగారి రాజిరెడ్డి, కీసరి స్వామి, ఐరెని సాయితేజ, కూతురు సుమలత తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీ అగ్ని ప్రమాద ఘటన పట్ల మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి

- ప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 18): హైదరాబాద్ పాత బస్తీలోని మీర్ చౌక్ వద్ద ఆదివారం ఉదయం చోటుచేసుకున్న అగ్నిప్రమాదం దురదృష్టకరమని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మీడియా కు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనలో 17 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అలాగే వారు త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, క్షతగాత్రులకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

# భారీగా గొర్రెలు మృత్యువాత సందర్శించిన ప్రభుత్వ విప్

- అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటానని బాధితులకు భరోసా

పెద్దపల్లి, ప్రతినిధి మే 18 ( తెలంగాణ పత్రిక ) పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో అస్వస్థకు గురై గత రెండు రోజులుగా శుక్ర వారం నుండి మృత్యువు వాత పడుతున్న గొర్రెలను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మందల వద్దకు వెళ్లి పరిశీలించారు అనంతరం జిల్లా పశువైద్యాధికారి మండల పశు వైద్యాధికారులతో జరుగుతున్న ట్రీట్మెంట్ ను అడిగి తెలుసుకున్నారు అనంతరం జిల్లా కలెక్టర్ తో జాయింట్ డైరెక్టర్ తో ఫోన్లో మాట్లాడి బాధితులకు తగిన ఆర్థిక సహాయం చేయాలని కోరారు నేటి వరకు 96 గొర్రెలు మృత్యువాత పడ్డాయి, మరో 20 గొర్రెలు తీవ్ర అస్వస్థకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయని గొర్రెల పెంపకం దారులు ఆందోళన చెందుతున్నారు,గొర్రెలు కాపర్లు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొమ్ము కనకయ్య 18 కొమ్ము రాజేశం22, రేచవేని మల్లేశం18, సమ్మెడ కొమురయ్య19, దాడి నాగయ్య18, గొర్రెలు, మృత్యువాత పడ్డాయని తెలిపారు పెద్ద గొర్రెపోతులు గొర్రెలు అన్నీ కలిపి 15 లక్షల రూపాయల విలువగల సొమ్మును కోల్పోయామని బాధితులు ఎమ్మెల్యే కి మొరపెట్టుకున్నారు మిగతా ఉన్న గొర్లు కూడా ప్రమాదంలో ఉన్నట్టుగా ఆందోళన



చెందుతున్న గొర్రెలను ప్రభుత్వ వైద్యాధికారులు దగ్గరుండి ట్రీట్మెంట్ చేస్తున్నారు గొర్రెల కాపరులు,సుమారు 500 గొర్రెలను పెంపకం చేస్తున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ యాదవ సంఘం నాయకులకు అండగా నిలబడ్డారు ప్రభుత్వపరంగా తొందరగా స్పందించి హామీ ఇచ్చినందుకు ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమం లో యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్,గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్,పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్,రాష్ట్ర నాయకులు సిలారపు పర్వతాలు యాదవ్,గొర్రెల పెంపకం దారుల సంక్షేమ సంఘం మండల



అధ్యక్షులు జంగ మహేందర్ యాదవ్,బసంత నగర్ సతీష్, బొమ్మరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు రాదారపు లింగయ్య, గౌరవ అధ్యక్షులు సంధినేని కొమరయ్య,రేషవేణి మహేష్, సంకరి నర్సింగం,మదన్ మోహన్,ఆవుల కుమారస్వామి,యువజన నాయకులు నాగరాజు,యాదవ సంఘం నాయకులు ఉండగా, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్,మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, మాజీ ఎంపీపీ కొడారి అంజన్న,ఏ ఎం సి మాజీ చైర్మన్ కొత్త నరసిహాలు,సొగల తిరుపతి, ఓరం చిరంజీవి, జనగామ తిరుపతి నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు

## సుద్దాల గ్రామ శివారులో మహిళ హత్య





గుండాల, తెలంగాణ పత్రిక:గుండాల మండలంలోని సుద్దాల గ్రామ శివారులో శనివారం రాత్రి భార్యాభర్తల పై దాడి జరగగా గూగులోతు జున్ను బాయ్ (46) అక్కడికక్కడే మృతి చెందగా భర్త గుగులోతు చిన్న రాజయ్య కు గాయాలు కాగా స్పృహ కోల్పోయాడు. స్థానికుల సమాచారం తో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని డిసిపి, సీఐ, ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని క్యూస్ టీం తో వివరాలు సేకరిస్తున్నారు.

# రైతును రాజును చేసింది ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మే:-18 కాలేశ్వరం నీళ్లు రాకుండా రికార్డు స్థాయిలో వర్షాకాలం వరి పంటరూరల్ నియోజక వర్గంలో మొదటి దశలో 3200 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభంఇందిరమ్మ ఇండ్ల కోసం డబ్బులు అడిగితే నాకే ఫోన్ చేయండి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిధర్పల్లిమండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం నీళ్ళు రానప్పటికి రాష్ట్రంలో రికార్డ్ స్థాయిలో వానాకాలం పంట దాదాపు కోటి యాభై ఐదు లక్షల మెట్రిక్ టన్నులు,యసంగిలో ఒక కోటి ముప్పై లక్షల మెట్రిక్ టన్నులు మొత్తం రెండు కోట్ల ధాన్యం రైతులు పండించారని,దేశ చరిత్రలోనే ఇదో రికార్డ్ అని,నిజామాబాద్ జిల్లాలో 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించడం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విద్యుత్, విత్తనాలు,ఎరువులు ఇస్తూ మద్దతు ధర కల్పించడం వల్లే ఇదంతా సాధ్యమైందని,రైతును రాజును చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు ధాన్యం అమ్ముకోవడానికి అనేక ఇబ్బందులు పడ్డారని ,వరి తాము కొనుగోలు చేయలేమని,వరి వేస్తే ఉరే అని సాక్ష్యాత్తు కేసీఆర్ చెప్పారని,కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి వల్లే మళ్ళీ వరి కొనుగోలు చేశారని అన్నారు.సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ ఇవ్వడం వల్ల రైతులకు ఒక్కో ఎకరానికి ముప్పై వేల రూపాయల అదనపు ఆదాయం వస్తుందని,పండిన పంటను వేగంగా కొనుగోలు చేస్తూ వెంటనే డబ్బులు చెల్లిస్తున్నామని,రైతులకు దేనికి కొరత లేకుండా చూసుకుంటున్నామని మాటల్లో కాకుండా చేతల్లో రైతును రాజును చేసి చూపమని అన్నారు.పేదల సొంతింటి కల నెరవేరుస్తామని చెప్పి పేదలను మోసం చేశారని ఎక్కడ పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవని,డబుల్ బెడ్ రూం ఇండ్లు,వివిధ పథకాలు ఇప్పిస్తామని చెప్పి పేదల దగ్గర పేదల దగ్గర డబ్బులు తీసుకున్న ఘనత టిఆర్ఎస్ నాయకులకే చెల్లిందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ఇళ్ళు లేని పేదలు ఉండొద్దు అనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇప్పటికే రూరల్ నియోజక వర్గంలో మొదటి దశలో 3200 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం అయ్యాయని,మరో 1000 ఇండ్లు ప్రారంభం అవుతాయని,అధికారులు సూచించిన విధంగా 400 ఎస్ఎఫ్టీ నుండి 600 ఎస్ఎఫ్టీ లోపల ఇండ్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు విడతల వారీగా నిధులు వస్తాయని,రెండవ దశలో సొంత స్థలాలు లేని పేదలకు ప్రభుత్వమే 75 గజాల స్థలం ఇచ్చి ఇళ్ళు నిర్మించి ఇస్తుందని,అసంపూర్తిగా ఉన్న ఇళ్ళ నిర్మాణాలకు కూడా ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా ప్రభుత్వ సహాయం అందుతుందని పేదలందరికీ తప్పకుండా ఇండ్లు ఇస్తామని నియోజక వర్గంలో ఇండ్లు లేని పేదలు ఉండొద్దు అనేదే తన లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్ల పేరిట అధికారులు కానీ,తమ పార్టీ నాయకులు కానీ ఒక్క రూపాయి లంచం అడిగిన నేరుగా తనకే ఫోన్ చెయ్యాలని,పథకాల పేరిట ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని అన్నారు.కేసీఆర్ కుటుంబం చిన్నాభిన్నం అవుతుందని హరీష్ రావు పార్టీ మారతారని ప్రచారం జరుగుతుందని,కేటీఆర్ లండన్ కు వెళ్లగా,కూతురు కవిత సొంత పార్టీ పెట్టే ఆలోచనలో ఉన్నట్టు,కేసీఆర్ కుటుంబం లో ఆధిపత్య పోరు నడుస్తుందని,భా.రా.స లో నాయకత్వ లోపం ఉందని వారిది ముగిసిన చరిత్ర అని,పార్టీని ఏదో ఇక పార్టీలో విలీనం చెయ్యాలని కేసీఆర్ భావిస్తున్నారని వారిని ప్రజలు ఎప్పుడో మర్చిపోయారని అన్నారు.గత పదేళ్ల ఉద్యోగులను పట్టించుకోని భా.రా.స నాయకులు ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని,రాష్ట్రాన్ని



అప్పుల పాలు చేశారని,అభివృద్ధి పథకాలు,సంక్షేమ పథకాలకు సంబంధించి 40000 వేల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ లో పెట్టారని,రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తుండగా కేవలం అధికార దాహంతో ఉద్యోగులను భా.రా.స రెచ్చగొడుతున్నారని,రాష్ట్రం బాగుపడటం వారికి ఇష్టం లేదని కేవలం అధికారమే వారి లక్ష్యం అని అన్నారు.భాజపా అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో అయిన తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు.త్వరలో 12500 కోట్ల రూపాయలతో ఇందిరా గిరి ఆవాస్ అనే కార్యక్రమం ద్వారా పొడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు సోలార్ పుంపు సెట్లు,భూముల అబివృద్ధికి ఇవ్వనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, మాజీ ఐడీసీ ఎంఎస్ మునిపల్లి సాయి రెడ్డి , సొసైటీ చైర్మన్లు మల్లిఖార్జున్,జనార్దన్,నాయకులు చెలిమెల శ్రీనివాస్,నర్సయ్య, మిట్టాపల్లి గంగారెడ్డి, మంగిత్య నాయక్,భగవాన్ రెడ్డి,గంగారెడ్డి,ఎబ్బేజర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత సౌజన్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మహిళా నాయకురాళ్లు





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 18): కాంగ్రెస్ మహిళా నాయకురాలు సౌజన్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రెడ్ హిల్స్ అవెన్యూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి సాల్వాల్తో సన్మానం చేసి బొకేలు అందించి మిఠాయిలు పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో గన్నోజ్ గోవిందమ్మ కొర్లపాటి నీలవేణి కొమరసుగుణ ఉరవకొండ చంద్రిక గొడుగు రమాదేవి బండి సుకన్య విజయ జావీద్ ఫరీద్ నలుగురు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు మరికొందరు పాల్గొన్నారు

# నిరుపేద మహిళ దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం..

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 18):తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామానికి చెందిన నిరుపేద మహిళ గుర్రాల పార్వతమ్మ గారులి ఈరోజు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే బిఆర్ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి తక్షణ సహాయంగా లి₹10,000/- అందించారు. లిఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు సామా వెంకటరెడ్డి, చిన్న రాంరెడ్డి, బండారు మధు, సొడోజు రవీంద్ర చారి, ఏనుగ సురేందర్ రెడ్డి, బాణాల బస్వా రెడ్డి, తిరుమల రెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్‌కి మాతృవియోగం

**- హసీనా బేగం పార్థివ దేహానికి నివాళిఅర్పించిన విప్,ఎంపీ**

డోర్నకల్ మే18(తెలంగాణ పత్రిక)మహబూబాబాద్ జిల్లా మరిపెడ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్ కు మాతృ యోగం కలిగింది. కొంతకాలంగా అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారి తల్లి హసీనా బేగం (72) ఆదివారం పరమపదించారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్,మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. - హసీనా బీబికు నివాళులర్పించిన ప్రముఖులు..పట్టణ అధ్యక్షుడి తల్లి మరణ వార్త తెలుసుకొని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,జిల్లా యువ నాయకులు నూకల అభినవరెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, మహబూబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్,మాజీ కో ఆప్షన్



నెంబర్ షేక్ మక్సూద్,మౌలానా బది ఉజ్జమ, సదర్ రజబలి,మహమ్మద్ అఫ్జల్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రియాజ్ పాషా, టి యు డబ్ల్యూజె ఐజేయు జిల్లా బాధ్యులు షేక్ అక్తర్ పాషా వారి వెంట కాంగ్రెస్ నాయకులు షేక్ అఫ్జల్, సయ్యద్ అప్సర్, వాంకుడోత్ రవి, బోడ రవి, మేఘనాథ్, రవికాంత్, లెజెండ్ పరశు రాములు,బానోతు శ్రీను, తదితరులు ఉన్నారు.

# డా.బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి, ఇంటర్ ఫలితలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సన్మానం

వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మే 18 తెలంగాణ పత్రిక: శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీలో ఎస్ ఎస్ సి, ఇంటర్ ఫలితాలో ఘన విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకునేలా విద్యను అభ్యసించాలని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రతి సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సన్మానం చేస్తూ, వారిని ప్రోత్సహిస్తూ విద్యారంగంలో ముందుకు వెళ్లే విధంగా అంబేద్కర్ యువజన సంఘం కార్యక్రమాలు కొనసాగిస్తుంది అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,



లెక్చలర్ జె.కురుమూర్తి, ఉద్యోగస్తులు, విద్యార్థి విద్యార్థునులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ఓర్వలేకనే. బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం

**- అధికారులను బెదిరించి డబ్బులు దండుకున్న ఘనత బీఆర్ఎస్ దే**
**- విలేకరులను బ్లాక్ మెయిల్ చేసిందే మీరు**
**- కార్పొరేషన్ లోన్ ఇప్పిస్తామని డబ్బులు దండుకున్నది బీఆర్ఎస్ నాయకులు**
**- సిఎంఆర్ ఎఫ్ చెక్కు పైన పూర్తి విచారణ చేపడతాం**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 18. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి లు మాట్లాడుతూ.. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక, మతితప్పిన బీఆర్ఎస్ మండల నాయకులు పొంతన లేకుండా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. అధికారులను బ్లాక్ మెయిల్ చేసి, లోన్ల పేరిట కమిషన్లు తీసుకొని, లోన్లు ఇప్పించిన ఘనత మండల ప్రజలందరికీ తెలుసునని,



కాంగ్రెస్ వాళ్ళు పోస్తే నాసిరకం రోడ్లని చెడు ప్రచారం చేస్తున్నారు. క్వాలిటీ ఇన్స్పెక్టర్ ఉంటాడన్న విషయం కూడా మర్చిపోయిన బిఆర్ఎస్ నాయకులు, మీరు కావాలని పార్టీని అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు. సిఎంఆర్ఎఫ్. చెక్కులపైన విచారణ జరిపిస్తాం. బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలని అన్నారు. గ్రామ, మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యాదవులసంక్షేమాన్ని గాలికి వదిలేసినకాంగ్రెస్ ప్రభుత్వం

**- జాతీయ యాదవుల పోరాట సమితి అధ్యక్షుడు గంటరాములు ఆరోపణ**

పెద్దపల్లి, ప్రతినిధి మే 18 ( తెలంగాణ పత్రిక )రాష్ట్రంలో 16 శాతం జనాభా ఉన్న యాదవుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గంటరాములు ఆరోపించారు.పెద్దపల్లి జిల్లాలో ముందుగా పర్యటించిన యాదవ యూత్ రాష్ట్ర నాయకుడు పెగడ రమేష్ కి స్థానిక యాదవుల ఆధ్వర్యంలో స్వాగతం పలికి పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈదురుగాలులతో కురిసిన వర్షానికి కరెంటు తీగలు తెగిపడి 25 గొర్రెలు చనిపోయి ఆర్థికంగా నష్టపోయిన ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన వేల్పుల రాజ కొమురయ్యకు 10 వేల పరిహారాన్ని అందజేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో యాదవులకు ఇచ్చిన హామీలను విస్మరించారని ఆరోపించారు. ఏడాది గడుపుతున్న



యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని తెలిపారు. అలాగే నామినేట్ పదవుల్లో యాదవులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఇతర కార్పొరేషన్ పదవుల కేటాయింపులో యాదవులను పట్టించుకోవడంలేదని యాదవులను పట్టించుకోకపోతే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని తెల్చి చెప్పారు. వెంటనే యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 5 వేల కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.

# తల్లాడ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా కోడూరు

తెలంగాణ పత్రిక:ఖమ్మం తల్లాడ మే 18లయన్స్ క్లబ్ ఆఫ్ తల్లాడ లయన్స్ క్లబ్ సభ్యులు సమక్షంలో లయన్స్ క్లబ్ మెంబర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం తల్లాడ లో పట్టణ కేంద్రంలో కమిటీ సమావేశం జరిగింది నూతన అధ్యక్షుడిగా కోడూరు నాగేశ్వరరావు, సెక్రటరీగా నంబూరు కనకదుర్గ ప్రసాద్, ట్రెజరర్ గా అనుమోలు సర్వేశ్వరరావు ను సభ్యులను.లయన్స్ క్లబ్ సభ్యులు ,ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు కర్నాటి లక్ష్మారెడ్డి,దారా శ్రీనివాసరావు, వేమిరెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి,బెల్లంకొండ ఆంజనేయులు, శీలం వెంకట్ రెడ్డి, మారెళ్ళ వెంకటేశ్వరరావు, నున్న చిన్న తిరుమలరావు,తోట మురళి, పొట్టేటి అంకిరెడ్డి, మొదలగువారు నూత నంగా ఎలక్ట



అయినాసభ్యులను శాలువాలతో సన్మానించడం జరిగింది.

# ఏనుగుల రవీందర్ రెడ్డి కుమారుడి పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వనమా రాఘవేంద్రరావు

కొత్తగూడెం ఆర్ సి మే 18 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. రెడ్డిగూడెం చెందిన. ఏనుగుల రవీందర్ రెడ్డి కుమారి పెళ్లి వేడుకలో పాల్గొని. నూతన వధూవరులను ఆశీర్వదించిన. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు. ఈ యొక్క కార్యక్రమంలో. మాజీ ఉర్దూగర్ చైర్మన్ ఎస్.కె,అన్వర్ పాషా సుజాతనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తులసిరెడ్డి, వెంకట్ రెడ్డి,శ్యామ్ రెడ్డి, బాల్ రెడ్డి, వీరారెడ్డి, ఎండీ,మజీద్ బొందుగుల శ్రీధర్,సయ్యద్ హైమత్, నగేష్,లక్షిరామ్, శివ రెడ్డి, బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



# కమిషనర్, డైరెక్టర్ ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న జిల్లా విద్యాశాఖ...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే:- 18 గత 2022 సంవత్సరం నుండి నేటికి ఒకే ఫైల్‌పై సంతకం చేయని అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి). జిల్లా కలెక్టర్‌కు తప్పుదోవ పట్టిస్తూ కమిషనర్ ఆర్డర్స్ తుంగలో తొక్కేస్తున్నారు. సమగ్ర శిక్షా అభియాన్‌లోని అన్ని విభాగాల్లోని ప్రతి ఫైల్ ఏడి ద్వారా డిఈఓ వద్దకు వెళ్లాలి.కమిషనర్, డైరెక్టర్ ఆర్డర్స్ %=ఎ.చీశీ.2343/సూ/ి%1/2022 గత 2022 ఆగస్టు 8 ప్రకారం ప్రతి ఒక్క ఫైల్ ఏడి ద్వారా వెళ్లకుండా గత 3 ఏళ్ల నుండి నేరుగా జిల్లా విద్యాశాఖ అధికారి స్వయంగా సంతకాలు చేస్తున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధం. కొన్ని ముఖ్యమైన ఫైల్స్ ఆఫీస్ నుండి జిల్లా కలెక్టర్‌కు పెట్టాల్సి ఉంటుంది. జిల్లా కలెక్టర్‌ను తప్పు దోవ పట్టిస్తూ కమిషనర్ ఆర్డర్స్ బేఖాతర్ చేస్తున్నారు. ఏడి సంతకం లేకుండా డైరెక్ట్ గా ప్రొసీడింగ్స్ జారీ అవుతున్నాయి. కావున సమగ్ర శిక్షా అభియాన్‌లోని ప్రతి ఫైల్‌పై ఏడిసంతకం ఉన్న తరువాతనే ప్రొసీడింగ్స్ జారీ చేయాలి..

# పాల్వంచలో ఆదివారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో

**- కొత్వాల శ్రీనివాసరావు.**

కొత్తగూడెం ఆర్ సి మే 18 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం రైతు నాయకులు కేశవాపురం నివాసి.గంధం వెంకట్రావు, కుమార్తె,వాసంతికి, కేటీపీఎస్ ఉద్యోగి గ్రీన్ హిల్స్ టౌన్ షిప్ (కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్) దగ్గర,పిట్టా వర్ధన్ రావు కుమారుడు,కళ్యాణ్ సాయి ల వివాహ సందర్భంగా,కొత్వాల, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.పాల్వంచ మండలం పరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన,తేజావత్ రాము, కుమార్తె వివాహం సందర్భంగా కొత్వాల,పాల్గొని వధూవరులనుఆశీర్వదించారు. పాల్వంచ మండలం పరిధిలోని ప్రభాత్ నగర్ రెడ్డిగూడెం కు చెందిన రైతు,ఏనుగు రవీందర్ రెడ్డి, కుమార్తె,గౌతమి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డిలలి,వివాహం సందర్భంగా,కొత్వాల, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. చింతల చెరువు ఆత్మ లింగేశ్వర స్వామి



దేవాలయంలో జరుగుతున్న పూజల్లో,కొత్వాల పాల్గొని పూజలు చేశారు పెద్దమ్మ తల్లి దేవాలయంలో కొత్వాల, పాల్గొని పూజలు చేశారుఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, గంధం నరసింహారావు, గంధం వెంగళరావు, గంధం యాదగిరి, గంధం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మెళ్ళ రామవ్వ 100వ జయంతిని ఘనంగా నిర్వహించిన మెళ్ళ వారి కుటుంబం...



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 18 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మెళ్ళ కుటుంబ సభ్యులు అందరూ ఒక్కటిగా చేరి, ముద్దుబిడ్డల మాతృమూర్తి శ్రీమతి మెళ్ళ రామవ్వ శతజయంతి వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించారు. తమ జీవితాన్ని కుటుంబానికి అంకితం చేసిన రామవ్వ ని స్మరించుకుంటూ, ఈ వేడుక ఉదాత్తమైన భావోద్వేగాలతో నిండి సాగింది ఈ కార్యక్రమాన్ని ఆమె కుమార్తెలు మరియు కుమారులు తాటికాయల రాజవ్వ, మెళ్ళ లక్ష్మి, మెళ్ళ గంగయ్య, ద్యాగ సాయవ్వ, మెళ్ళ సైలూ, కూర దేవలక్ష్మి, మరియు గంటా దేవలక్ష్మి ౨ సమష్టిగా ఏర్పాటు చేశారు. ఆమె మనుమలు, మనవరాళ్లు, కోడళ్లు, అల్లుళ్లు మరియు కుటుంబం మొత్తం సభ్యులు ఇందులో ఉత్సాహంగా పాల్గొన్నారు కార్యక్రమం పుష్పాంజలి ఘనతతో ప్రారంభమై, రామవ్వ జీవిత స్మృతులను ప్రదర్శించే పాటలు, నాటకాలు కథనాలతో సాగింది. కుటుంబ సభ్యుల అనుబంధాన్ని, వారి గుర్తులను ఈ వేడుక చాటిచెప్పింది మెళ్ళ సాయిలు రామవ్వ గారి మనవడిగా, కుటుంబ సభ్యులందరిని ఉద్దేశించి మాట్లాడారు ఆయన ఈ సందర్భంగా కుటుంబ ఐక్యత, పారంపర్యం, మరియు పిల్లల సంస్కారాలపై మాట్లాడారు. ఆయన పిల్లల కోసం నిర్వహించిన ఆటల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని బహుమతులు అందుకున్నారు ఇప్పటి రోజుల్లో విభజిత కుటుంబాలు సాధారణంగా మారుతున్న తరుణంలో ఈ విధంగా కుటుంబం మొత్తం ఒక్కటిగా చేరి, పెద్దలను స్మరించుకుంటూ జరిపిన ఈ కార్యక్రమం ఇతర కుటుంబాలకు ఒక ప్రేరణాత్మక ఉదాహరణగా నిలిచింది. కుటుంబ బంధాలు, విలువలు, సమైక్యత ఎలా ఉండాలన్న దానికి ఇది అద్భుతమైన నమూనాగా నిలిచింది ఈ వేడుక కేవలం శతజయంతి కాదు ౨ అది ఒక కుటుంబ విలువల సంబరంగా అనుబంధాల పునర్నిర్మాణంగా నిలిచింది వీరి కుటుంబం బంధాలకు అనుబంధాలకు ఆదర్శంగా నిలిచేలాగా ఉన్నదంటూ గ్రామంలో చర్చించుకుంటున్నారు

# మండల వైద్యుల సంఘం అధ్యక్షులు నల్లగొండ శంకర్

**- ఉపాధ్యక్షులు బోల్లంపల్లి రాజు..**
**- ప్రధాన కార్యదర్శి పోలు చంద్రమౌళి...**

భీమదేవరపల్లి మండల ప్రతినిధి మే 18(తెలంగాణ పత్రిక)ఆదర్శ గ్రామీణ ఆర్ఎంపి,పిఎంపి వైద్యుల సంఘం మండల శాఖ అధ్యక్షులుగా నల్లగొండ శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వైద్యుల సంఘం సభ్యులు తెలిపారు.భీమదేవరపల్లి మండల ములకనూరు ఎస్ఆర్ టి కాలేజీలో ఆదివారం రోజున



మండల ఆదర్శ గ్రామీణ ఆర్.ఎం.పి పిఎంపి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కమిటీ ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా నల్లగొండ శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా పోలు చంద్రమౌళి,ఉపాధ్యక్షులు బోల్లంపల్లి రాజు,సహాయ కార్యదర్శి నాగిళ్ల చందు,కోశాధికారి రచ్చ సంపత్,ఎన్నుకున్నారు.ఈ కమిటీ మూడు సంవత్సరాలు వరకు కొనసాగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

# సీపీఐ రెండో జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్...**

భీమదేవరపల్లి:మే18( తెలంగాణ పత్రిక) సీపీఐ రెండు జిల్లాల మహా సభలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.భీమదేవరపల్లి మండలం ములకనూరులో అంబేద్కర్ కూడలి వద్ద ఆదివారం రోజున కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా రెండో మహాసభల వాల్ పోస్టర్ ను సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 27 తేదీలలో హసన్పర్తి మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంలో కమ్యూనిస్టు పార్టీని గ్రామ గ్రామాన విస్తరించి భవిష్యత్తు రాజకీయాలకు జిల్లా మహాసభలు వేదిక అవుతాయని అన్నారు. ఈ మహాసభలలో హనుమకొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి ఎలాంటి ఉద్యమాలు



చేయాలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం దిశా నిర్దేశం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఆదరి రమేష్,జిల్లా సమితి సభ్యులు మంచాల రమాదేవి,నాయకులు సుంచు కుమారస్వామి, మార్పు సంజీవరెడ్డి,టేకుమట్ల కుమారస్వామి,బోడ బాలరాజు,కవ్వంపల్లి కిషన్,తుమ్మల మమత,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో బొడ్రాయి దుర్గమ్మ బోనాల వేడుకలో పాల్గొన్న ఎండోమెంట్ పాలకవర్గం...



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 18. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని తుర్కపల్లి . గ్రామములో గ్రామ దేవతల కల్యాణంలో. మత్స్యాద్రి వేములకొండ లక్ష్మి నరసింహ స్వామి ఎండోమెంట్ . పాలకవర్గము పాలుగొనడం జరిగింది. గ్రామ దేవతల కళ్యాణంలో ఎండోమెంట్ ధర్మకర్తగా ఎన్నికైన గుండు జగన్మోహన్ రెడ్డికి సన్మానము చేయడము జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ నరేష్ రెడ్డి ఈతాప రాములు కందుల శీను . మైసొల్ల వెంకటేశం. అంజయ్య కొడితల కర్ణాకర్ . ఆరూరి వెంకటేశం బండి రవి కేతమ్మ శ్రీను పాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,18 (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మార్క విజయ్ కుమార్ గౌడ్ కుమారుని వివాహ వేడుకలు హన్మకొండలోని కేఎల్ఎన్ ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగాయి. కాగా ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ గోపాల్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మూడుముళ్ల బంధంతో..ఏడడుగుల అనుబంధంతో ఏకమైన ఈ జంట నిండు నూరేళ్లు..పిల్లాపాపలతో, అష్టైశ్వర్యాలతో, కలకాలం సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, భీమగాని యాదగిరి, పులి మోహన్, తాళ్లపల్లి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ లో ఆదివాసి మహిళా మృతి...



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 18 :-ఇచ్చోడ మండల కేంద్రంలోని ఓ ఆదివాసిమహిళ మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మండల కేంద్రానికి చెందిన ఓ ఆదివాసి మహిళ, విద్యుత్ కేంద్రం ( ఇచ్చోడ సబ్ స్టేషన్ ) వెనకాల ఉన్న కాలనీలో ఓ ఇంట్లో సర్వెంట్ గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. ఆదివారం రోజు ఉదయం ఆ మహిళ ఇంట్లో పనులు చేస్తూ హఠాత్తుగా మృతి చెందింది అని స్థానికులు తెలిపారు.. మహిళ ఎలా మృతి చెందింది అని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి



మెదక్ జిల్లా చేగుంట మండల్ మే 18 తెలంగాణ పత్రికచేగుంట మండలం రాంపూర్ గ్రామం మాజీ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్ ఇటీవలే ప్రమాదవశాత్తు కాలుకు గాయాలైన విషయం తెలుసుకొని వారి స్వగృహంలో పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి.ఇట్టి కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్.రెడ్డిపల్లి %ఋఎం% మాజీ చైర్మన్ తాడెం వెంగళరావు. రాంపూర్ గ్రామ అధ్యక్షులు అశోక్. యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్. అంకన్న గారి సాయికుమార్ గౌడ్. గోపాల్ రెడ్డి. సంపత్ రెడ్డి. సోలిపేట ప్రసాద్ రెడ్డి. గార్లు తదితరులు పాల్గొన్నారు....

# అభివృద్ధి ముఖింలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు





కల్లూరు మే 18 (తెలంగాణ పత్రిక) సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దీనికోసం తమ ప్రభుత్వం అనేక పథకాలను తీసుకువచ్చిందని దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఇప్పటికే 20వేల కోట్ల రుణమాఫీ తమ ప్రభుత్వం చేసిందని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పేదలు కలలు కన్నా తెలంగాణ ఇదేనన్న కలను సహకారం చేస్తూ రైతు భరోసా కింద ఎకరాకు 12000 అందిస్తున్నాం. రైతులకు మద్దతు ధరతో పాటు రూ 500 బోనస్ పూర్తిస్థాయిలో అమలు చేసి చూపించాం. సన్న బియ్యం పంపిణీ చేయడం పేదల ఆత్మగౌరవంతో పాటు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మరి స్వయంగా వారితో భోజనం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతుల ఔదార్యానికి అన్ని వర్గాల ప్రజలు జేజేలు పలుకుతున్నారు.ప్రజా ప్రభుత్వంలో జాబ్ క్యాలెండర్ పక్కాగా అమలు చేసి వేలాది ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు.నాణ్యమైన కరెంటు తో పాటు ప్రతినెల 200 యూనిట్లు ఉచితంగా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. గ్యాస్ సిలిండర్ వెయ్యి రూపాయలు దాటుతున్న సమయంలో రూ 500 కే సిలిండర్ ఇచ్చామని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గాన్ని తమ కుటుంబంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.పేదలు కలలుగన్న తెలంగాణ ఇదేనన్న చిరకాల వాంఛను నిజం చేసాం అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయ్ కుమార్ చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధిలో అహర్నిశలు కృషి చేస్తూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కాకుండానే సుమారు 500 కోట్లు నిధులు తీసుకొచ్చి సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన ఘనత డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లకే దక్కుతుంది అని ప్రజలు చర్చించుకుంటున్నారు. వడ్ల కల్లాల కోసం రైతులు ఇబ్బంది పడుతున్నారని దేశ చరిత్రలో ఏ నాయకుడు చేయలేని విధంగా రైతులకు 200కు పైగా కల్లాలు ఇప్పించిన డాక్టర్ మట్టా దంపతులు రైతుల పక్షపాతిగా ముద్ర వేసేలా చేసింది. సత్తుపల్లి నియోజకవర్గం జనానికి కష్టం వచ్చిందంటే. కష్టానికి కంటే తామే ముందుంటామని నిరూపించిన జననేత ప్రజల ఆపద్బాంధవుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు కనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల కోసం ఎంత కష్టమైనా నేరుగా మారుమూల గ్రామాలకు వెళ్లి స్వయంగా సమస్యలు తెలుసుకుంటున్న తీరు చూసి డాక్టర్ మట్ట దంపతులు తమ నియోజకవర్గానికి ఎమ్మెల్యే కావడం తమ అదృష్టమని హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి రాత్రింబగళ్ళు నిద్రాహారాలు లేకుండా ప్రజా సమస్యలు. అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమకూరుస్తూ జిల్లా యంత్రాంగంతో సమీక్షలు జరుపుతూ ప్రభుత్వ పెద్దలకు అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలు అభివృద్ధికి రావలసిన నిధులు గురించి గళం విప్పుతూ రెండు సంవత్సరాలు పూర్తికాకుండానే సుమారు 500 కోట్ల నిధులతో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న మట్టా దంపతులు శ్రమకు తగ్గట్టుగా సత్తుపల్లి నియోజకవర్గ చిరకాల ఆకాంక్షలు నెరవేరుతున్నాయి. కల్లూరు ను మున్సిపాలిటీగా ప్రకటించడం. శరవేగంగా ప్రభుత్వ నూతన దవాఖాన బిల్డింగులు ప్రారంభానికి సిద్ధంగా తుది మెరుగులు దిద్దుకోవడం. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించి ప్రారంభించిన కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి.సంక్షేమ పథకాలలో పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలు అందించడం.ప్రజల మన్నలను పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గృహ జ్యోతి.గృహలక్ష్మి. మహిళలకు ఉచిత బస్సు. ఇందిరమ్మ ఇల్లు. రాజీవ్ యువ వికాసం. రేషన్ కార్డులు. కళ్యాణ లక్ష్మి. వంటి ఎన్నో పథకాలు మధ్యతరగతి పేద ప్రజలు కలలుగన్న తెలంగాణ ఇదేనన్న కలను సహకారం చేస్తున్నారని సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అన్నపురెడ్డిపల్లిలో నూతనంగా పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 18 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం లో నూతనంగా హెచ్. పి పెట్రోల్ బంక్ ప్రారంభమైంది. ఈ పెట్రోల్ బంక్ యజమాని ప్రముఖ ఎరువుల మందుల షాపు వ్యాపారవేత్త జంగాల శ్రీను. దిని ప్రారంభోత్సవాన్ని వనమా గాంధీ చేతుల మీద రిబ్బన్ కట్టింగ్ చేయడం జరిగింది.కాంగ్రెస్ నాయకులు పర్స వెంకట్ చేతులు మీదుగా గన్ పట్టుకొని పెట్రోల్ కొట్టడం జరిగింది. కార్యక్రమనికి లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారు బి ఆర్ ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కొలనుపాకలో ఘనంగా పండు తాళ్ల పండుగ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 18 (తెలంగాణ పత్రిక)ఆలేరు మండలంలోని కొలనుపాకలో గీతా కార్మికులు పండు తాళ్ల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పండు తాళ్ల కల్లు ఒడిసి దేవతలకు నైవేద్యం సమర్పించారు.గౌడ సంఘం అధ్యక్షులు మాసాపేట రాజు గౌడ్ హాజరై గీతా కార్మికులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దూడల భాగయ్య గౌడ్,కుమ్మరింఢ్ల అంజయ్య గౌడ్,తాటి పాముల సోమరాజు గౌడ్,దూడల దశరథ గౌడ్,మిట్టపల్లి అశోక్ గౌడ్, మిట్టపల్లి భాస్కర్ గౌడ్,రాంపల్లి శేఖర్ గౌడ్, దూడల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు మండల పరిధిలో పలు గ్రామాలకు అభివృద్ధి నిధుల 68 లక్షలు రూ. మంజూరు

### - హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



వనపర్తి జిల్లా పెబ్బేరు మే 18 తెలంగాణ పత్రిక: వనపర్తి నియోజకవర్గం పరిధిలోని పెబ్బేరు మండలంలో పలు గ్రామాలకు అయ్యవారిపల్లి గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు, యాపర్ల గ్రామానికి అంగన్వాడీ భవనంనిర్మాణం కోసం 12లక్షలు రూపాయలు శాఖపూర్ వై గ్రామానికి అంగన్వాడీ భవనం నిర్మాణం కోసం 12 లక్షల రూపాయలు, కొత్త సుగూర్ గ్రామానికి అంగన్వాడీ భవనం నిర్మాణం కోసం 12 లక్షల రూపాయలు, తోమాలపల్లి గ్రామానికి అంగన్వాడీ భవనం నిర్మాణం కోసం 12 లక్షల రూపాయలు, పెబ్బేరు మండలం మొత్తానికి రూ.68 లక్షలు మంజూరు చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలుపు మండల కాంగ్రెస్ నాయకులు పత్రిక సమావేశం ద్వారా హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి,యుగేందర్ రెడ్డి, సత్యానారాయణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్, వేణు, లక్ష్మణు రామకృష్ణ యాదవ్, సూగురు స్వామి తదితరు.

## ఎస్‌కేడిఆర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భీమదేవరపల్లి: మండల ప్రతినిధి మే 1818(తెలంగాణ పత్రిక) భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ శ్రీకృష్ణదేవరాయ హై స్కూల్ చెందిన 1997 1998 సంవత్సరము లో పదవ తరగతి చదివిన విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా 27 సంవత్సరాల క్రిందట తాము చదువుకున్న పాఠశాల రోజులు గుర్తు చేసుకున్నారు ఒకరికొకరు కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు రాబోయే రోజుల్లో ఆరోగ్యం గురించి మెలకువలు పాటించాలని గుర్తు చేసుకున్నారు. కలిసి సహపంక్తి భోజనం చేశారు. మృతి చెందిన చదువు చెప్పిన గురువులు తోటి మిత్రులకు నివాళులర్పించి ఆపరేషన్ భారత్ సింధూర్ యుద్ధం లో జవాన్లకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ గూడ విశ్వవసు కోటేశ్వరరావు, గూడ వీరభద్రం, రేణుక రెడ్డి, అజ్గర్ అలీ, నీలం సంపత్, కాలేరు రాజన్న, రాజయ్య గౌడ్, బగ్గని మాధవి మధు, అరకాల విక్రమ్ కుమార్ లతో పాటు 50 మంది పాల్గొన్నారు.

## పాతబస్తీలో జరిగిన అగ్ని ప్రమాదం బాధాకరం



సత్తుపల్లి మే 18 (తెలంగాణ పత్రిక) హైదరాబాద్ లోని పాతబస్తీ చార్మినార్ సమీపంలో ని గుల్జార్ హౌస్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో 17 మంది అభాగ్యులు మృత్యవాత పడటం చాలా బాధాకరం అని ఈ సంఘటన తమను తీవ్రంగా కలిసి వేసిందని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మద్దిశెట్టి. అదే విధంగా గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించి జతగాత్రులకు తక్షణ సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పురాతన భవనాలకు అపార్ట్మెంట్ లకు కమర్షియల్ కాంప్లెక్షలకు ఫైర్ సేఫ్టీ మెథడ్స్ నిబంధన పక్కాగా అమలు చేయాలని అన్నారు. పురాతన వాణిజ్య సముదాయ బిల్డింగుల పట్ల అప్రమత్తంగా ఉంటూ తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లుఎన్సీపీ (ఎన్డీయే కూటమి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు తెలిపారు.

## జవాన్ కు సన్మానం చేసిన ఎంపీ బండి సంజయ్



ఇల్లంతకుంట మే 18 తెలంగాణ పత్రికహఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన అంతటి అనిల్ ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని స్వగృహానికి వచ్చిన జవాన్ కుఘన స్వాగతం పలికిన గ్రామస్తులు. మండల కేంద్రానికి వచ్చిన బండి సంజయ్ అనిల్ ను కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.హదేశ రక్షణ కోసం పనిచేసిన ఆర్మీ జవాన్ కు గ్రామస్తులు, స్వాగతం పలకడం జవాన్ కుహమరింతహధైర్యాన్ని పెంచుతాయి.ఆర్మీ జవాన్ల యొక్క సేవలను గౌరవించేందుకు ఇలాంటివి.హవారికి ఆనందాన్ని ఇస్తాయని మరియు దేశం కోసం మరింతగా పనిచేసేందుకు ప్రోత్సహిస్తుంది.హఇలాంటి ఘన స్వాగతాలు జవాన్ల కుటుంబాలకు కూడా ఒక ఆనందాన్ని అందిస్తాయనిహఅన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్సూద్



రాయికోడ్ మే 18 తెలంగాణ పత్రిక రాయికోడ్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రాయికోడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివ రాజ్ తమ్ముడు రవి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు మాటూరు గ్రామ సీనియర్ మక్సూద్ నాయకులు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు పార్టీ సీనియర్ నాయకులు వివిధ పార్టీ నాయకులు మండల నాయకులు తదితరులు

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## పాము కాటుతో వృద్ధురాలి మృతి



భీమదేవరపల్లి: మండల ప్రతినిధి మే 18(తెలంగాణ పత్రిక) పాము కాటుతో వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ములకనూరు ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామానికి చెందిన భూపతి కమలమ్మ(70) శనివారం రాత్రి స్నానం చేసి ఇంట్లోకి వస్తున్నారు.ఈ క్రమంలో పాము కాటు వేసింది.కుటుంబీకులు వెంటనే చికిత్స నిమిత్తంవరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.భూపతి కమలమ్మ చికిత్స పొందుతూ మృతి చెందింది.కమలమ్మ కొడుకు భూపతి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# 25 సంవత్సరాల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థుల

### - చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకున్న పూర్వవిద్యార్థులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 18 ( తెలంగాణ పత్రిక)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ రామకృష్ణ విద్యాలయం లో 1999- 20 సంవత్సరం ఎస్.ఎస్.స్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి విచ్చేసినటువంటి పూర్వ విద్యార్థులు అప్పటి ఆచార్యుల గురువుల యొక్క విద్యను,క్రమశిక్షణ,జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ విద్యార్థులంతా చాలా ఆహ్లాదంగా గడిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండిరాజుల శంకరాచార్యులు మాట్లాడుతూ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ చేసుకున్న సందర్భం అద్భుతమైనదనీ,చాలా కాలం తర్వాత పూర్వ విద్యార్థులు కలవడం అనేక రంగాలలో గొప్పగా సెటిల్ అయిన విద్యార్థులను చూస్తే చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఇందులో భాగంగా గడిచిన 25 సంవత్సరాలలో కష్టసుఖాలను పూర్వ విద్యార్థులు గుర్తు చేసుకుని వారి అనుభవాలను చెప్పుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవులు,కుమారస్వామి,వెంకటప్రసాద్,మధు,వెంకటేష్,ప్రసాద్,పా రిజాత పుష్పం,సుశీల,పీ.ఈ.టి రమాదేవి,పూర్వ విద్యార్థులు వై.శివకుమార్,బి.మల్లేష్,సయ్యద్ మహ్మద్.ఘోరి,శ్రావణ్,ప్రదీప్,పర మేశ్వర్,సిద్దిరాజ్,విష్ణువర్ధన్,బైరి మహేందర్,ఘనగని శోభ,సుకన్య,సుజాత,దూడలభవాని,పల్లె గంగాభవాని,గాడిపల్లి లావణ్య,ముప్పు కవిత లు పాల్గొనారు.

# జన్మదిన వేడుకలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డాక్టర్ రామచంద్రనాయక్




నర్సంపేట మే 18 (తెలంగాణ పత్రిక) శ్రీ సాయి హాస్పిటల్ యజమాని డాక్టర్ రామచంద్రనాయక్ నర్సంపేట ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త రమేష్ నాయక్ జన్మదిన వేడుకలు....సమాజం కోసం పని చేస్తూ నిత్యం ప్రజా సమస్యలపై విద్యార్థుల సమస్యపై యువకుల సమస్యలపై రైతుల సమస్యలపై నిరంతరం శ్రమిస్తూ వారికి అండదండగా ఉంటూ పలు సేవలందిస్తున్నటువంటి రమేష్ నాయక్ కి ఆదివారం రోజు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సిద్ధార్థ డిగ్రీ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్ స్టాఫ్ సునీల్ అనిల్ భద్రూ అలాగే శ్రీ సాయి హాస్పిటల్ యజమాని రామచందర్, హైమవతి సిబ్బంది సమక్షంలో సామాజిక కార్యకర్త కేంద్ర ఇంఛార్జి రమేష్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.సమాజ సేవలు అందించేందుకు విద్యార్థుల జీవితాలు పెరుగు మించినందుకు మహిళలు రైతులు అలాగే శివ రఘువులు అనేక శివాల అందించినందుకు జాతి అవార్డు గ్రహీత రమేష్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

# ఘనంగా లిమ్స్ హాస్పిటల్ 7వ వార్షికోత్సవం

### - "ప్రజల ఆరోగ్యమే మా ధ్యేయం %-% సేవలే మా సైన్యం" అంటున్న డాక్టర్ రామ్‌రాజ్

### - ఉచిత వైద్య శిబిరాలు %-% నాణ్యమైన వైద్యసేవలు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్న లిమ్స్




శంషాబాద్, మే 18=తెలంగాణ పత్రిక)శంషాబాద్‌లోని ప్రముఖ హాస్పిటల్‌లలో ఒకటైన లిమ్స్ హాస్పిటల్ 7వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమాన్ని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్‌రాజ్ ఆధ్వర్యంలో ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. హాస్పిటల్ ప్రాంగణంలో వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రామ్‌రాజ్ మాట్లాడుతూ"మా హాస్పిటల్ ప్రారంభమైన నాటి నుండి ప్రజల ఆరోగ్యమే మేం ముందు ఉంచాం. అధునాతన సాంకేతికతతో, అనుభవజ్ఞులైన వైద్యుల సహాయంతో ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యసేవలు అందించడమే మా లక్ష్యం. ఇప్పటివరకు వేలాది మంది రోగులకు ఉచితంగా వైద్య సలహాలు, పరీక్షలు, మందులు అందించాం."ఇబ్రాహీంపట్నం, కొత్తూరు, శంషాబాద్, తొండుపల్లి ప్రాంతాల్లో లిమ్స్ హాస్పిటల్ బ్రాంచ్‌లు నడుస్తున్నాయని తెలిపారు. ప్రతి నెలా ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించబడుతున్నాయని, ఈ శిబిరాల్లో హృద్రోగ, మహిళా, పిల్లల, మూత్రపిండాలు, చర్మ వ్యాధులు, కంటి సమస్యల వంటి అనేక విభాగాల్లో సేవలు అందిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:డాక్టర్లు %-% సంతోష్, విశ్వనాథ్, నరేష్, గోవర్ధన్, శ్వేతా, స్మిత, నిషిత్, ప్రవీణ్, శంకర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రవి, కిరణ్, ప్రత్యూష, శ్యామ్ సుందర్, అనిల్ ప్రసన్న, అనురాధ, విజలక్ష్మి, శృతి, గాయత్రీ, సోఫియా, నెక్టర్ తదితరులు.పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, హాస్పిటల్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.వైద్య సేవల పట్ల నిబద్ధత, సేవా దృక్పథం లిమ్స్ హాస్పిటల్‌కు ప్రత్యేక గుర్తింపును తెచ్చిందని వక్తలు అభిప్రాయపడ్డారు. హాస్పిటల్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం పెద్ద ఎత్తున ప్రజల ఆదరణ పొందింది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...






చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక,మే 18. చందుర్తి మండలం సనుగుల గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.పదవ తరగతి 2008-2009 పూర్వ విద్యార్థులు పాఠశాల వేదికగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి వారి ఆశీర్వాదం పొందారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల విద్యాబోధనను గుర్తు చేసుకొని వారిని కొనియాడారు. ఆ తర్వాత ఉపాధ్యాయులను పూలమాల, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి ని విద్యార్థులు పూర్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అడవి పంది దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు

### - తరచూ ప్రమాదాలు జరుగుతున్న నివారణ చర్యలు ఫారెస్ట్ అధికారులు చేపట్టారా?

### - ప్రాణ పాయ స్థితి నుండి కాపాడిన 108 ఈ ఎం టి. కవిత, పైలట్ సంపత్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 18. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలములోని, ఈశ్వరగూడెం గ్రామానికి చెందిన కుంజ రాములు, అడవిలోకి తునికాకు సేకరణ చేస్తుండగా పొదలో ఉన్న అడవి పంది దాడి చేయడంతో, తీవ్ర గాయాలయ్యాయి. అక్కడ ఉన్న వారు, 108 కి సమాచారం అందించడంతో, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా రక్తం కారుతుండగా, ఈ ఎం టి. కవిత రక్త శ్రావం కాకుండా ప్రాథమిక చికిత్స అందించి, ప్రాణాపాయ పరిస్థితుల నుండి కాపాడారు. ప్రాణ పాయ స్థితి నుండి కాపాడినందుకు 108 సిబ్బందిని అభినందించారు. మెరుగైన వైద్యం కోసం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 18 ( తెలంగాణ పత్రిక)మోటకొండూరు మండలం చాడ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో ఏకే లాండ్స్ అండ్ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు రాములు యాదిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు ప్రస్తుత ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నటువంటి బాలగంగాధర్ రెడ్డి హాజరయ్యారు మరియు విద్యార్థులు మహేష్ కృష్ణ, కుమార్ రెడ్డి ,ఈసాక్ మురళి, కంది వెంకట్ రాంరెడ్డి ,మరియుసుమిత,అలివేల,విజయలక్ష్మి,విజయ,ముంతాజ్,రాజయ్య,( శ్రీశైలం ,అంజిరెడ్డిమదార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మిషన్ భగీరథ నీళ్లు అందక అల్లాడుతున్న గ్రామ ప్రజలు

### - కలెక్టర్ మేడం ... మిషన్ భగీరథ నీళ్లు సమస్యను పరిష్కరించండి

### - బజారును ఆక్రమించి నిర్మాణం.... తొలగించకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 18:వేసవికాలంలో గ్రామాల్లో త్రాగునీరు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు కలెక్టర్ అనేకసార్లు ఆదేశాలు జారీ చేశారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో గత 2 నెలలుగా మిషన్ భగీరథ త్రాగునీళ్లు రావడంలేదని గ్రామానికి చెందిన మెరుగు జానీ పంచాయతీ కార్యదర్శి కి ఏప్రిల్ 28వ తారీఖు నాడు వినతి పత్రం అందించి సమస్య పరిష్కరించాలని కోరిన ఫలితం లేకపోవడంతో ఎంపీడీవో ను సంప్రదించి మిషన్ భగీరథ త్రాగునీరు సమస్యను పరిష్కరించాలని దృష్టికి తీసుకువెళ్లిన గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు.పక్క బజారుకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డది...త్రాగునీటి అంతర్గత సరఫరాలో ఉన్న సమస్యను పరిష్కరించి ఉన్నతాధికారులు కలెక్టర్ వెంటనే స్పందించి మిషన్ భగీరథ నీళ్లు అందించాలని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.రహదారి పై అక్రమ నిర్మాణాలు:ఆమనగల్లు గ్రామంలోని ఎస్సీ కాలనీలో 10 ఫీట్లు సీసీ రోడ్డు నిర్మిస్తే నాలుగు ఫీట్ల వరకు సీసీ రోడ్డుపై అక్రమంగా ప్రహరి గోడ,మెట్లు నిర్మించి కాలనీ , బజారు వాసుల వెహికల్స్ వెళ్లకుండా ఇబ్బందులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా స్థానికుడు మెరుగు జానీ మాట్లాడుతూ ఏండ్ల తరబడి వినియోగించిన బజారు సిమెంట్ రహదారిని ఆక్రమించి నిర్మాణం చెసి స్థానికంగా నడిచి వెళ్లే వారికి, వాహనదారులకు ఇబ్బందులు లుగుతుందన్నారు.కార్యదర్శి స్పందించకపోవడంతో మండల ఎంపీఓ,ఎంపీడీవో, డి.ఎల్.పి.ఓ అధికారులకు సమాచారం ఇచ్చిన ఎటువంటి ఫలితం లేకపోయింది...సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని తొలగించాలని కోరారు. నెలలు గడుస్తున్నా అధికారులు స్పందించకపోవడంతో సోమవారం నాడు కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ మే 18: వేములపల్లి మండల పరిధిలోని సల్కునూర్ శ్రీ శ్రీ ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ నందు శ్రీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం 1999-2000,2003-2004 బ్యాచ్ ల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంఘనంగా జరిగింది. 30,15 ఏళ్ల విరామం తరువాత మళ్లీ ఒకేచోట కలుసుకున్న విద్యార్థులు, తమ బాల్యానుభూతులను పంచుకుని,నాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకువిద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులతో కలిసి, మిత్రులతో,చిన్ననాటి జ్ఞాపకాలు తీపి గుర్తులు, మరోసారి మధుర జ్ఞాపకాలనుగుర్తు చేసుకొని ఆనాడు విద్యా బోధన నేర్పిన ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు మాట్లాడుతూ నా విద్యార్థులే నా సంపద. నావిద్యార్థుల ఆధ్వర్యంలో వేడుకలు జరగడం మాకు గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. విద్యార్థులు ఎంతో ప్రేమతో, గౌరవంతో సన్మానించడం మాజీవితంలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. మా శిష్యులంతా ఉన్నత స్థానాలను అధిరోహించి సమాజంలో ఆదర్శప్రాయులుగా నిలవాలని ఆశిస్తూభావోద్వేగంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగయ్య వెంకన్న, శ్రీనివాస్ చారి, బాబు రావు,పూర్వవిద్యార్థులు వల్లంపట్ల ప్రవీణ్, సుమన్,సతీష్,శోభన్, ప్రభాకర్, తస్లీమ్, రమణ,స్వాతి,శ్రీలత, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# గుల్జార్ హౌస్ మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్‌హౌజ్ ప్రాంతంలో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం (ఎక్స్‌గ్రేషియా) ప్రకటించారు. ఈ దురదృష్టకర సంఘటనలో 17 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ప్రమాద వార్త తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుటాహుటిన స్పందించారు. అగ్నిమాపక, పోలీసు ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సహాయక చర్యల పురోగతిని ఎప్పటికప్పుడు ఆరా తీశారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలను వేగవంతం చేయాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ప్రమాదానికి గల కారణాలను లోతుగా దర్యాప్తు చేయాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజల్లో భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.